నల్లగొండ వార్త



నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

గురువారం 17, ఆగష్టు 2023 | 16 పేజీలు


## అభివృద్ధి పనులపై ప్రత్యేక దృష్టి సారించాలి: కలెక్టర్ ఆర్.వి. కర్ణన్



16లో...

## నాకు ముఖ్యమంత్రి పదవి వద్దు, మంత్రి పదవి వద్దు
## బతుకు తెలంగాణ కావాలి




కాంట్రాక్టర్లు రియాల్టర్లు పార్టీ నుండి వెళ్లిపోవచ్చు .. పార్టీకి నష్టం ఏమీ లేదు

ముఖ్యకార్యకర్తలు సన్నాహక సమావేశంలో కోమటిరెడ్డి వెంకటరెడ్డి సంచలన వ్యాఖ్యలు

9లో...

# విప్లవాల ఖిల్లా..
# నల్లగొండ జిల్లా..!

- నాడు కమ్యూనిస్టుల ఎర్రకోట
- మధ్యలో కాంగ్రెస్ పార్టీకి కంచుకోట
- నేడు బిఆర్ఎస్ గులాబి కోట...!!



**నల్లగొండటౌన్ ప్రభాతవార్త :** ఆరు దశాబ్దాల ఎన్నికల రాజకీయ చరిత్రలో ఉమ్మడి నల్లగొండ జిల్లా ఆదిలో కమ్యూనిస్టుల ఖిల్లాగా.. అనంతరం కాంగ్రెస్ కంచుకోటగా నిలిచి.. ప్రస్తుతం మొత్తం 12 అసెంబ్లీ స్థానాల్లోను బిఆర్ఎస్ ఎమ్మెల్యేల ప్రాతినిధ్యంతో గులాబి కోటగా మారిన వైనం.. జిల్లా ప్రజల రాజకీయ చైతన్యానికి, కాలానుగుణంగా మారుతూ వస్తున్న ప్రజా తీర్పుకు నిదర్శనంగా నిలిచింది. జిల్లాలో గతంలో జరిగిన నియోజకవర్గాల పునర్వ్యవస్థీకరణ పిదప ప్రస్తుతం సూర్యపేట, భువనగిరి, నల్లగొండ, మునుగోడు, కోదాడ, హుజూర్‌నగర్, నాగార్జునసాగర్, మిర్యాలగూడ, ఆలేరు, తుంగతుర్తి(ఎస్సీ), నకిరెకల్(ఎస్సీ), దేవరకొండ(ఎస్టీ) నియోజకవర్గాలున్నాయి.

2లో..

# సమ్మెకు దిగిన రెండవ ఏఎన్ఎంలు

- సర్వీస్‌ను క్రమబద్ధీకరించాలి
- నోటిఫికేషన్ రద్దు



**ప్రభాతవార్త, సూర్యాపేట :** రెండు దశాబ్దాలుగా గ్రామాల్లో వైద్య సేవలందిస్తున్నారు. జాతీయ ఆరోగ్య కార్యక్రమాల అమలు, లక్ష్యాలను సాధించేందుకు నిరంతరం శ్రమిస్తున్నారు. సర్వీస్ క్రమబద్ధీకరణ జరుగుతుందనే ఆశతో విధులను నిర్వహిస్తూ గ్రామాల్లో వైద్య సేవలందిస్తున్నారు. ప్రభుత్వంపై పెట్టుకున్న ఆశలు నీరుగారడం ఒక్కసారిగా ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్ జారీ చేయడంతో వైద్య ఆరోగ్యశాఖ పరిధిలో పనిచేస్తున్న రెండవ ఏఎన్ఎంలు నిరవధిక సమ్మె బాట పట్టారు. బుధవారం ఆయా జిల్లా కలెక్టర్ల కార్యాలయాల ముందు నిరవధిక సమ్మె చేపట్టి నినాదాలు చేశారు. వేతనాలను పెంచాలని, సర్వీస్‌ను క్రమబద్ధీకరించాలని, నోటిఫికేషన్‌ను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ సమ్మెకు దిగారు.

2లో...

## సాక్ష్యాలను తారుమారు చేసే ప్రయత్నం ..

ఒక అధికారి అండతో కార్యదర్శి ఆగడాలు అంతా ఇంతా కాదు

గ్రామ పంచాయితీలోకి చొరబడి రికార్డుల సవరణ





2లో...


**మునుగోడు, ప్రభాతవార్త :** మునుగోడు మండలపరిధిలోని చీకటిమామిడి గ్రామ పంచాయితీ కార్యాలయంలో గత సంవత్సరం కాలం నుండి గ్రామసభలు నిర్వహించకుండా గ్రామసభ మినిట్ రిజిస్టర్‌లో నిర్వహిస్తున్నట్లుగా అనధికారికంగా రికార్డులు రాసిన పంచాయితీ కార్యదర్శి, గ్రామసర్పంచ్ తీరుపై గ్రామ ఉపసర్పంచ్, పాలకవర్గ సభ్యులు ఉన్నతాధికారులకు ఇటీవల ఫిర్యాదు చేశారు.

## కొనసాగుతున్న గృహలక్ష్మి
## దరఖాస్తుల పరిశీలన

జిల్లాకు 12 వేల ఇళ్లు మంజూరు

తుంగతుర్తి నియోజకవర్గంలో అధిక ధరఖాస్తులు

8లో...



**ప్రభాతవార్త, సూర్యాపేట :** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన గృహలక్ష్మి పథకానికి చేసుకున్న ధరఖాస్తుల పరిశీలన ప్రారంభమైంది. ఈ నెల 20 వరకు ధరఖాస్తుల పరిశీలన కొనసాగనుంది. జిల్లాలోని నాలుగు నియోజకవర్గాల నుండి 58,500 ధరఖాస్తులు వచ్చినట్లు అధికారులు పేర్కొన్నారు.

# విప్లవాల ఖిల్లా.. నల్లగొండ జిల్లా ..!

మొదటి పేజీ తరువాయి

నిజాంపై అద్వితీయ పోరాటం..నిజాం రాజు నిరంకుశ పాలనపై సాగించిన చారిత్రక తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటస్ఫూర్తితో జిల్లాలో పునాదులేసుకున్న కమ్యూనిస్టులు.. 1952, 1957 ఎన్నికల్లో పిడిఎఫ్ పార్టీ పేరుతో జిల్లాలోని అన్ని స్థానాలలో ఘన విజయాలు సాధించారు. తొలి సార్వత్రిక ఎన్నికలలో కమ్యూనిస్టు నేత రావి నారాయణరెడ్డి ఆనాటి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూకంటే అత్యధిక మెజార్టీతో అటు నల్లగొండ పార్లమెంట్ స్థానంలో గెలవడంతోపాటు, భువనగిరి శాసనసభ్యుడిగా ఎన్నికయ్యారు. 1957 ఎన్నికలలో చిన్న కొండూరు(ప్రస్తుతం మునుగోడు) నియోజకవర్గంలో కాంగ్రెస్ నుండి కొండా లక్ష్మణ్ బాపూజీ మాత్రమే విజయం సాధించారు. 1962 ఎన్నికలలో తొమ్మిది స్థానాలలో సిపిఐ, మూడు స్థానాలలో కాంగ్రెస్ విజయం సాధించాయి.

**కాంగ్రెస్ హవా మొదలు..**

1967 ఎన్నికలలో కాంగ్రెస్ బలం ఆపార్టీకి చెందిన స్వతంత్ర అభ్యర్థితో కలిపి తొమ్మిది స్థానాలకు పెరగగా,1964 లో సిపిఐ నుండి వేరుపడిన సిపిఐ(ఎం) మూడు స్థానాల్లో గెలుపొందింది. సిపిఐకి ఈ ఎన్నికలలో తొలిసారిగా జిల్లా నుండి ప్రాతినిధ్యం దక్కలేదు. 1972 ఎన్నికలలో కాంగ్రెస్ తొమ్మిది స్థానాలలో, కాంగ్రెస్ రెబల్స్ రెండు స్థానాలలో సిపిఐకి ఒక స్థానంలో విజయాలు దక్కాయి. 1978 ఎన్నికలలో కాంగ్రెస్ 8, సిపిఎం 3, జనతాపార్టీ ఒక స్థానంలో విజయం సాధించింది.

**టిడిపి ప్రభంజనం ఆరంభం..**

అప్పటిదాకా ఉమ్మడి నల్లగొండ జిల్లాలో కాంగ్రెస్, కమ్యూనిస్టుల మధ్య ప్రతి ఎన్నికలలోను నువ్వా నేనా అన్నట్లు ఎన్నికల పోరు సాగేది.1983 ఎన్నికలలో టిడిపి ఆవిర్భావంతో రాష్ట్ర రాజకీయాలలో వచ్చిన మార్పుల క్రమంలో జిల్లాలో త్రిముఖ పోటీలకు తెరలేచింది. ఆ ఏడాది జరిగిన ఎన్నికలలో కాంగ్రెస్ 5స్థానాలు, టిడిపి 4, సిపిఎం 2, ఇండిపెండెంట్ (కాంగ్రెస్ రెబల్) ఒక స్థానంలో విజయం సాధించాయి. టిడిపి ఆవిర్భావం పిదప ఉమ్మడి నల్ల గొండ జిల్లాలో వామపక్షాలు కాంగ్రెస్, టిడిపిలతో పోటీ పడే స్థాయినుండి తగ్గి, ఆ రెండింటిలో ఏదో ఒక పార్టీతో మిత్రపక్షంగా ఉండటం మొదలైంది. 1985 ఎన్నికలలో మూడు చోట్ల పోటీ చేసిన ఎన్‌టిఆర్ నల్లగొండ అసెంబ్లీ స్థానం నుండి గెలిచారు. ఈ ఎన్నికలలో ఆయన ప్రభంజనంతో కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఒకే స్థానానికి పరిమితమైంది. టిడిపి 6స్థానాలలో, మిత్రపక్షాలు సిపిఐ 3, సిపిఎం 2 స్థానాలు దక్కించుకున్నాయి. 19 89 ఎన్నికలలో కాంగ్రెస్ 3, టిడిపి 4, సిపిఐ 3, సిపిఎం 1, ఇండిపెండెంట్ (టిడిపి రెబల్) ఒకస్థానంలో గెలిచారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ముగ్గురు ముఖ్యమంత్రుల మార్పు, అవినీతి ఆరోపణలతో ప్రజా వ్యతిరేకత మూటగట్టుకుంది.

**పడిలేచిన కాంగ్రెస్..**

1994 ఎన్నికలలో జిల్లాలో కాంగ్రెస్ అనూహ్యంగా ఒక్కస్థానం కూడా గెలవకపోవడం సంచలనం రేపింది. తుంగతుర్తిలో కూడా దామోదర్‌రెడ్డి మాత్రమే ఇండిపెండెంట్‌లా విజయం సాధించగా, 5స్థానాలలో టిడిపి, 3చోట్ల సిపిఐ, మరో 3స్థానాలలో సిపిఎం గెలుపొందాయి. రాష్ట్రంలో తిరిగి ఎన్‌టిఆర్ సారథ్యంలో టిడిపి అధికారంలోకి వచ్చింది. టిడిపిలో చంద్రబాబు తిరుగుబాటు పిదప వచ్చిన 1999 ఎన్నికలలో రాష్ట్రంలో టిడిపి అధికారం నిలబెట్టుకున్నప్పటికీ ఉమ్మడి నల్లగొండ జిల్లాలో కాంగ్రెస్ మళ్లీ బలం పుంజుకొని 9స్థానాలలో గెలిచింది. టిడిపి 2, సిపిఎం ఒకస్థానం గెలుపొందాయి.

**ఖాతా తెరిచిన గులాబి పార్టీ..**

2004 ఎన్నికలలో రాష్ట్రంలో వైయస్సార్ సారథ్యంలో కాంగ్రెస్ అధికారంలోకి రాగా, జిల్లాలో కాంగ్రెస్ 6, మిత్రపక్షం సిపిఐ 2, సిపిఎం 2స్థానాలు గెలవగా, టిడిపి ఒకస్థానం గెలిచాయి. కాంగ్రెస్ మద్దతుతో ఈ ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్ర సమితి (టిఆర్ఎస్) తొలిసారిగా ఆలేరు స్థానంలో విజయం సాధించి జిల్లా నుండి అసెంబ్లీ స్థానాలవిజయాల ఖాతా తెరిచింది. అప్పట్లో రాష్ట్ర సాధన ఉద్యమంలో టిఆర్ఎస్ ఎమ్మెల్యేల రాజీనామాతో జరిగిన ఆలేరు ఉప ఎన్నికలలోను టిఆర్ఎస్ గెలుపొందటం విశేషం. 2009లో ఒంటరిగా పోటీ చేసిన కాంగ్రెస్ 6, మహా కూటమిగా జట్టు కట్టిన టిడిపి 4, సిపిఐ, సిపిఎంలు చెరొకస్థానం గెలవగా, ఈ ఎన్నికలలో టిఆర్ఎస్ తమ ఏకైక ఆలేరు సిట్టింగ్ స్థానం కోల్పోయింది. తెలంగాణ సెంటిమెంట్‌లో కొట్టుకుపోయిన టిడిపి.. టిఆర్ఎస్ ధాటికి

**కాంగ్రెస్, కామ్రేడ్ల సీట్ల గల్లంతు...**

తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు పిదప జరిగిన 2014 ఎన్నికలలో కాంగ్రెస్ 5, టిఆర్ఎస్ 6స్థానాల్లో, కాంగ్రెస్ మిత్రపక్షం సిపిఐ ఒక స్థానంలో గెలుపొందాయి. ఈ ఎన్నికలలో టిడిపి ఒక్క స్థానం కూడా గెలవలేకపోవడంతో ఆ పార్టీ ఆవిర్భావం నుండి మూడు దశాబ్దాల అనంతరం జిల్లా నుండి అసెంబ్లీకి ప్రాతినిధ్యం లేకుండా పోయింది. తెలంగాణ రాష్ట్ర ఉద్యమ ప్రభావం.. రాష్ట్ర విభజనపై టిడిపి పార్టీ రెండు కళ్ల సిద్ధాంతంతో తెలంగాణలో ప్రజాదరణకోల్పోయి జిల్లాలో నామమాత్రమైంది. ఇదే ఎన్నికలలో కాంగ్రెస్ నుండి గెలిచిన మిర్యాలగూడ ఎమ్మెల్యే ఎన్.భాస్కర్‌రావు, దేవరకొండ సిపిఐ ఎమ్మెల్యే ఆర్.రవీంద్రకుమార్‌లు టిఆర్ఎస్‌లో చేరిపోయారు. దీంతో జిల్లాలో సిపిఐ సైతం అసెంబ్లీలో ప్రాతినిధ్యం కోల్పోయింది. అదే సమయంలో తెలంగాణ సాధించిన పార్టీగా బిఆర్ఎస్ పుంజు కోవడంతో జిల్లా రాజకీయాలలో కాంగ్రెస్, బిఆర్ఎస్‌ల మధ్య ముఖాముఖి మొదలైంది. 2018 అసెంబ్లీ ఎన్నికల లో కాంగ్రెస్ 3స్థానాల్లో, టిఆర్ఎస్ 9స్థానాల్లో గెలుపొందాయి. ఎన్నికలలో కాంగ్రెస్ ఉద్దండ నేతలు జానారెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఆర్.దామోదర్‌రెడ్డిలు ఓడిపోయారు. గెలిచిన నకిరెకల్ కాంగ్రెస్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య టిఆర్ఎస్‌లో చేరిపోయారు. నల్లగొండ ఎంపిగా గెలిచిన ఉత్తమ్‌కుమార్‌రెడ్డి హుజూర్‌నగర్ స్థానానికి రాజీనామా చేయడంతో వచ్చిన ఉప ఎన్నికలలో ఆయన సతీమణి పద్మావతి ఓడిపోగా, టిఆర్ఎస్ అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డి విజయం సాధించారు. నాగార్జునసాగర్ ఎమ్మెల్యే నోములు నర్సింహయ్య ఆకస్మిక మృతితో వచ్చిన ఉప ఎన్నికలలో టిఆర్ఎస్ సిట్టింగ్ స్థానం తిరిగి నిలబెట్టుకుంది. మునుగోడు ఉప ఎన్నికలో కాంగ్రెస్ సిట్టింగ్ స్థానం టిఆర్ఎస్ పార్టీ కోల్పోవడంతో జిల్లాలో ప్రస్తుతం మొత్తం 12 స్థానాలలో టిఆర్ఎస్(బిఆర్ఎస్) ఎమ్మెల్యేలే ప్రాతినిధ్యం వహిస్తున్నారు. దీంతో ఉమ్మడి నల్లగొండ జిల్లా మొదట కమ్యూనిస్టుల ఖిల్లాగా, తర్వాత కాంగ్రెస్ కంచుకోటగా కొనసాగి, ఇప్పుడు గులాబికోటగా మారిపోయినట్లయింది. ఆరు దశాబ్దాల కాలంలో జిల్లా రాజకీయాలను శాసించిన కమ్యూనిస్టులకు, కాంగ్రెస్, టిడిపిలకు ప్రస్తుతం జిల్లా నుండి శాసనసభకు ప్రాతినిధ్యం లేకుండా పోవడం గమనార్హం. రానున్న అసెంబ్లీ ఎన్నికలలో తిరిగి బలం పుంజుకోవడానికి కాంగ్రెస్ సీనియర్లు జానారెడ్డి, దామోదర్‌రెడ్డి, వెంకటరెడ్డి, ఉత్తమ్‌కుమార్‌రెడ్డిలు తీవ్రంగానే శ్రమిస్తున్నారు. పొత్తుల ఎత్తులతో మళ్లీ అసెంబ్లీలో అడుగు పెట్టేందుకు వామపక్షాలు కొడవళ్లకు పదునుపెడుతున్నాయి. గులాబి కోటలో ఒక్క సీటు కూడా చేజార్చుకోవద్దన్న లక్ష్యంతో బిఆర్ఎస్ పార్టీ పట్టుదలగా సాగుతుంది.

**హ్యాట్రిక్ విజేతలలో..**

కందూరు జానారెడ్డి 5సార్లు చలకుర్తిలో, రెండుసార్లు నాగార్జునసాగర్‌లో విజయాలు సాధించారు. దేవరకొండలో సిపిఐ నేత బద్దు చౌహాన్, మునుగోడులో ఉజ్జిని నారాయణరావులు హ్యాట్రిక్ విజయాలు సాధించారు. హ్యాట్రిక్ విజేతలైన ఎలిమినేటి మాధవరెడ్డి భువనగిరిలో వరుసగా 4 విజయాలు, ఎలిమినేటి ఉమామాధవరెడ్డి ఉప ఎన్నికతో కలిపి వరసగా మూడు విజయాలు, ఎన్.ఉత్తమ్‌కుమార్‌రెడ్డి హుజూర్‌నగర్‌లో వరుసగా 3సార్లు, కోదాడలో 2సార్లు గెలుపొందారు. తుంగతుర్తిలో ఆర్.దామోదర్‌రెడ్డి తుంగతుర్తి నుండి 4సార్లు, సూర్యాపేట నుండి ఒకసారి గెలుపొందారు. మోత్కుపల్లి నర్సింహులు ఆలేరులో వరుసగా 5 విజయాలు, ఇంకొకసారి తుంగతుర్తిలో మొత్తం 6సార్లు ఎమ్మెల్యేగా గెలిచారు. సిపిఎం నేత నర్రా రాఘవరెడ్డి నకిరెకల్‌లో వరుసగా 5 విజయాలతో మొత్తం 6 సార్లు ఎమ్మెల్యేగా విజయం సాధించారు. ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజి ఒకసారి చిన్న కొండూరు నియోజకవర్గంలో, రెండుసార్లు భువనగిరిలో విజయం సాధించి దామోదరం సంజీవయ్య, కాసు మంత్రివర్గాలలో పని చేశారు. తెలంగాణ సాధన కోసం మంత్రి పదవి త్యాగం చేశారు. పాత హుజూర్‌నగర్‌లో రెండు సార్లు గెలిచిన అక్కిరాజు వాసుదేవరావు సైతం కాసు, పివి మంత్రివర్గాలలో పని చేశారు. ఎలిమినేటి మాధవరెడ్డి ఎన్‌టిఆర్, చంద్రబాబు క్యాబినెట్‌లలో పని చేసి నక్సలైట్ల దాడిలో హతులయ్యారు. మోత్కుపల్లి నర్సింహులు ఎన్‌టిఆర్ మంత్రివర్గంలో పని చేశారు. కోమటిరెడ్డి వెంకటరెడ్డి వైయస్సార్, రోశయ్య, కిరణ్‌కుమార్‌రెడ్డి క్యాబినెట్‌లలో పని చేశారు. రాష్ట్రంలోనే రికార్డుస్థాయిలో అత్యధికంగా 16 సంవత్సరాల 4నెలల 19రోజుల పాటు కె.జానారెడ్డి మంత్రిగా పని చేశారు. ఆయన టిడిపి, కాంగ్రెస్ ప్రభుత్వాలలో మంత్రిగా వ్యవహరించారు. కాంగ్రెస్ నుండి పాల్వాయి గోవర్ధన్‌రెడ్డి కూడా భవనం వెంకట్రామిరెడ్డి కేబినెట్‌లో మంత్రిగా పని చేశారు. రామన్నపేట నియోజకవర్గం నుండి గెలిచిన కొమ్ము పాపయ్య టి.అంజయ్య మంత్రివర్గంలో పనిచేయగా, కాంగ్రెస్ నేత ఉప్పునూతల పురుషోత్తంరెడ్డి సైతం కాసు బ్రహ్మనందరెడ్డి, జలగం వెంగళరావు మంత్రివర్గాలలో పని చేశారు. సిపిఐ, సిపిఎం దిగ్గజ నేతలు బి.ధర్మభిక్షం నకిరెకల్, నల్లగొండ, సూర్యాపేటలలో ఎమ్మెల్యేగా గెలిచారు. ఈయన రెండుసార్లు లోక్‌సభకు కూడా ప్రాతినిధ్యం వహించారు. సిపిఎం నేతలు భీంరెడ్డి నరసింహారెడ్డి, మల్లు స్వరాజ్యంలు కాంగ్రెస్ నేతలు వడ్డేపల్లి కాశీరాం 2 సార్లు అసెంబ్లీకి, ఒకసారి పార్లమెంట్‌కు, చకిలం శ్రీనివాసరావు 3సార్లు అసెంబ్లీకి, ఒకసారి పార్లమెంట్‌కు ఎన్నికయ్యారు. టిఆర్ఎస్ నుండి 2014, 2018 ఎన్నికలలో విజయం సాధించిన సూర్యాపేట ఎమ్మెల్యే జి.జగదీష్ రెడ్డి కెసిఆర్ ప్రభుత్వంలో మంత్రిగా కొనసాగుతున్నారు. పార్లమెంట్ ఎన్నికలలోను, కమ్యూనిస్టుల, కాంగ్రెస్‌ల ముఖాముఖి పార్లమెంట్ ఎన్నికలలో ఉమ్మడి నల్లగొండ జిల్లాలో నల్లగొండ, భువనగిరి(పాత మిర్యాలగూడ) పార్లమెంట్ నియోజకవర్గాలలో 1952నుంచి జరుగుతూ వస్తున్న ఎన్నికలలో కమ్యూనిస్టులకు, కాంగ్రెస్‌కు మధ్య గెలుపు ఓటములు మారుతూ వచ్చాయి. నల్లగొండ లోక్‌సభ స్థానంలో వామపక్షాలు 7పర్యాయాలు, కాంగ్రెస్ 7పర్యాయాలు గెలిచాయి. తెలంగాణ ప్రజాసమితి ఒకసారి, టిడిపి రెండుసార్లు గెలిచింది. నల్లగొండ ఎంపిగా రెండుసార్లు గెలిచిన వారిలో రావి నారాయణరెడ్డి, ధర్మభిక్షం, సురవరం సుధాకర్‌రెడ్డిలు, 3పర్యాయాలు సుఖేందర్‌రెడ్డిలు ఎన్నికయ్యారు. భువనగిరి లోక్‌సభ స్థానంలో 1962నుంచి 15సార్లు ఎన్నికలవ్వగా 10సార్లు కాంగ్రెస్, 4సార్లు కమ్యూనిస్టులు, ఒకసారి టిఆర్ఎస్ గెలుపొందింది. పాత మిర్యాలగూడ(భువనగిరి) స్థానంలో కాంగ్రెస్ నుండి జి.ఎస్.రెడ్డి, బద్దం నర్సింహారెడ్డిలు 3పర్యాయాల చొప్పున, సూదిని జైపాల్‌రెడ్డి 2పర్యాయాలు, భీంరెడ్డి నర్సింహారెడ్డి 2 పర్యాయాలు గెలుపొందారు. ప్రస్తుతం జిల్లాలో రాజకీయంగా బలహీనపడి ఉనికి కోసం పోరాడుతున్న కమ్యూనిస్టులు పార్లమెంట్ స్థానాల్లోను సొంతంగా గెలిచే పరిస్థితి లేకుండా పోయింది. ప్రస్తుతం 2 పార్లమెంట్ స్థానాల్లోను కాంగ్రెస్ ఎంపిలుగా ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డిలు ప్రాతినిధ్యం వహిస్తున్నారు.

# సమ్మెకు దిగిన రెండవ ఎఎన్ఎంలు

మొదటి పేజీ తరువాయి

సూర్యాపేట, నల్లగొండ, యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రాలతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా రెండవ ఎఎన్ఎంలు సమ్మె నిర్వహించారు. ఎఐటియుసి వారి సమ్మెకు సంపూర్ణ మద్దతు ప్రకటించింది. 2007 నుండి రెండవ ఎఎన్ఎంలు పనిచేస్తున్నారు. గ్రామాల్లో పెరిగిన జనాభాకు అనుగుణంగా వారికి వైద్య సౌకర్యాలు కల్పించే నిమిత్తం రెండవ ఎఎన్ఎంలు అవసరం ఉండడంతో కాంట్రాక్టు పద్ధతిపై నియమించారు. నెలకు రూ. 25 వేలు ప్రభుత్వం వేతనం చెల్లిస్తుంది. 16 ఏళ్లుగా సేవలందిస్తున్నందుకు గాను సర్వీస్ క్రమబద్ధీకరణ జరుగుతుందని ఆశించారు. ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేయడంతో నిరాశకు గురై తప్పని పరిస్థితుల్లో ఆందోళనకు దిగారు. పిహెచ్‌సి, యుపిహెచ్‌సి, ఆర్‌బిఎస్‌కె, ఆర్‌సిహెచ్‌లలో పనిచేస్తున్న రెండవ ఎఎన్ఎంలకు ఎలాంటి షరతులు విధించకుండా రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేస్తున్నారు. ఎంహెచ్ఎస్ఆర్‌బి విడుదల చేసిన ఎంపిహెచ్‌డబ్ల్యు ఫిమేల్ నోటిఫికేషన్‌ను వెంటనే రద్దు చేయాలంటున్నారు. కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ప్రాతిపదికపై పనిచేస్తున్న ఎఎన్ఎంలను సైతం రెగ్యులర్ చేయాలని కోరుతున్నారు. సమస్యను పరిష్కరించేంత వరకు ఆందోళన కొనసాగిస్తామని ఎఎన్ఎంలు పేర్కొన్నారు. ప్రసూతి సంరక్షణలో, పిల్లల ఆరోగ్య విషయాల్లో ప్రత్యేక చొరవ చూపుతున్నారు. కుటుంబ నియంత్రణ సేవలు, పర్యావరణ పరిశుభ్రత, అంటు వ్యాధుల నివారణ, రోగ నిరోధక టీకాలు వేయడంలో నిత్యం శ్రమిస్తున్నారు. 32 రకాల రికార్డులను ఆన్‌లైన్, ఆఫ్‌లైన్‌లో నిర్వహిస్తున్నారు. 40 రకాల విధులను ప్రణాళికాబద్ధంగా చేపట్టి అమలులో కార్యరూపం దాల్చేలా కృషి చేస్తున్నారు. విలువైన సేవలందిస్తున్న రెండవ ఎఎన్ఎంల సర్వీస్‌ను క్రమబద్ధీకరించకపోగా నోటిఫికేషన్ జారీ చేయడం ఎంత మేరకు సమంజసమని ఎఐటియుసి నాయకులు ఆరోపిస్తున్నారు. వారి సమ్మెకు పూర్తి సంఘీభావం తెలిపారు. వివిధ శాఖల్లో పనిచేస్తున్న ఉద్యోగుల సర్వీస్‌ను క్రమబద్ధీకరించినందున రెండవ ఎఎన్ఎంల సమస్య పరిష్కారంలో ప్రభుత్వం చొరవ చూపాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఈ నెల 20న సూర్యాపేటకు ముఖ్యమంత్రి కెసిఆర్ వస్తున్నందున వినతిపత్రాలను అందజేయనున్నట్లు ఎఐటియుసి నాయకులు అంటున్నారు. వారి న్యాయమైన డిమాండ్ల పరిష్కారానికి ప్రభుత్వం ముందుకు రావాలని కోరుతున్నారు. లేని పక్షంలో సమ్మె కొనసాగిస్తామంటున్నారు.



# సాక్ష్యాలను తారుమారు చేసే ప్రయత్నం ..

మొదటి పేజీ తరువాయి

పాలకవర్గ సభ్యుల ఫిర్యాదు మేరకు ఉన్నతాధికారులు గురువారం గ్రామ పంచాయితీలో విచారణ చేపట్టనున్నారు. ఓ అధికారి సహాయంతో సాక్ష్యాలను తారుమారు చేసేందుకు ఆ పంచాయితీ కార్యదర్శి బుధవారం ఉదయం ఎవరు లేని సమయంలో గ్రామ పంచాయితీ కార్యాలయంలోకి చొరబడి రికార్డులు సవరణ చేస్తున్న క్రమంలో గ్రామస్థులు, పాలక సభ్యులు సంబంధిత మండల అధికారికి సమాచారం ఇచ్చారు. మండల అధికారి ఆదేశాల మేరకు ఇంఛార్జ్ కార్యదర్శి సంఘటన స్థలానికి చేరుకొని సదరు కార్యదర్శిని బయటకు పంపి కార్యాలయానికి తాళం వేసుకొని వచ్చినట్లు సమాచారం. రికార్డుల అవకతవకలకు పాల్పడుతున్న కార్యదర్శిపై ఫిర్యాదు ఇచ్చిన నాటి నుండి సదరు కార్యదర్శి సెలవులో ఉండగా అట్టి కార్యదర్శిని డిపిఓ కార్యాలయానికి అప్పగించారు. అప్పటి నుండి మునుగోడు కార్యదర్శికి చీకటిమామిడి గ్రామపంచాయితీ ఇంఛార్జ్ కార్యదర్శిగా నియమించారు. అభియోగం మోపబడిన కార్యదర్శి వద్ద రెండవ తాళం ఉండటంతో ఎవరు లేని సమయంలో గ్రామ పంచాయితీ తాళాలు తెరిచి రికార్డుల సవరణకు ప్రయత్నించినట్లు పాలక సభ్యులు ఆరోపిస్తున్నారు. మునుగోడు మండలంలో ఇంత జరుగుతున్నా సంబంధిత అధికారులు తమకేమీ పట్టనట్లు వ్యవహరించడంపై పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మరికొందరు అధికారుల కనుసన్నల్లోనే జరుగుతున్నట్లు ఆరోపిస్తున్నారు. నేడు గ్రామ సర్పంచ్, పంచాయితీ కార్యదర్శిలపై జరగనున్న విచారణ అనంతరం సంబంధిత ఉన్నతాధికారులు ఎంత వరకు చర్యలు తీసుకుంటారో .. లేక కాపాడుతారో అని మండలవ్యాప్తంగా పలువురు ఆసక్తికరంగా ఎదురు చూస్తున్నారు..

## ప్రభుత్వ నిధులను దుర్వినియోగం చేసిన కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోవాలి: సీపీఎం

మోత్కూరు ప్రభాతవార్త:

మోత్కూరు మండలం సదర్శాపురం వద్ద, బికేరు వాగుపై, నాసిరకంగా చెక్ డ్యాం నిర్మించి, ప్రభుత్వ నిధులను దుర్వినియోగం చేసిన కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోవాలని సిపిఎం పార్టీ మోత్కూరు మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు, గుండాల మండల కార్యదర్శి మద్దేపురం రాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం సదర్శాపురం గ్రామం వద్ద బిక్కేరు వాగులో నిర్మించిన చెక్ డ్యాంను మోత్కూరు, గుండాల మండలాల సీపీఎం పార్టీ మండల కమిటీలు సభ్యులు పరిశీలించి, నిరసన వ్యక్తం చేయడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ.. అధికారుల నిర్లక్ష్యంతో ప్రభుత్వ ఆశయాలను నీరుగార్చి , ప్రారంభానికి ముందే శిధిలావస్థకు చేరిందని విమర్శించారు. పర్సంటెజీలకు ఆశపడి అధికారులు కాంట్రాక్టర్‌తో కుమ్మక్కై, నాణ్యత లేకుండా నిర్మించి, చేతులు దులుపుకున్నారని విమర్శించారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి బాధ్యతరహితంగా వ్యవహరించిన అధికారులపై చర్యలు తీసుకొని, కాంట్రాక్టర్‌ను బ్లాకు లిస్టులో పెట్టడంతో పాటు, లైసెన్స్ రద్దు చేసి, దుర్వినియోగమైన ప్రభుత్వ నిధులను రికవరీ చేసి, బాధ్యత కలిగిన కాంట్రాక్టర్‌తో డ్యాంను పునర్నిర్మాణం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం పార్టీ మండల కమిటీ సభ్యులు దడిపల్లి ప్రభాకర్, సత్యనారాయణ, ఎండీ.ఖలీల్, పిట్టల చంద్రయ్య, చింతకిది సోమరాజు, వడ్డేపల్లి లక్ష్మణ్, నిఖిల్, సిద్ధార్థ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా అటల్ బీహర్ వాజ్‌పేయ్ వర్ధంతి

భువనగిరి ప్రభాతవార్త

భారత రత్న, మాజీ ప్రధాన మంత్రి అటల్ బిహారి వాజ్‌పాయ్ వర్ధంతి కార్యక్రమాన్ని అంబేద్కర్ చౌరస్తాలో బిజెపి శ్రేణులు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గూడూరు నారాయణరెడ్డి, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి నర్ల నర్సింగరావు, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ మయ దశరథ, కౌన్సిలర్ రత్నపురం బలరాం,



సుమ వెంకటేష్, బొర్రా రాకేష్, కవిత నర్సింహచారి, నాయకులు ఉడుత భాస్కర్, పట్నం కపిల్, రాత్నపురం శ్రీశైలం, ఎంగలి లక్ష్మణ్, కాలభైరవ రాజు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తికి ఆర్ధిక సహాయం

తుర్కపల్లి ప్రభాతవార్త:

తుర్కపల్లి మండలం కొండాపూర్ గ్రామానికి చెందిన గొలుసుల



శివకుమార్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడడంతో అతని కుటుంబానికి బిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు గోనే జహంగీర్ 25 కిలోల బియ్యం, రూ.1000 ఆర్ధిక సహాయాన్ని అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే జన్మదిన వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు సింగం వెంకటేశం, ధర్మారం యాదయ్య, వార్డు సభ్యులు సింగం సరస్వతి, బిఆర్ఎస్ మండల మహిళా విభాగం అధ్యక్షురాలు గోనె శోభ, నాయకులు గోనె దుర్వాసులు, తూటి స్వామి, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## వాజ్‌పేయ్ వర్ధంతి సందర్భంగా మొక్కలు నాటిన బిజేపీ నాయకులు

ఆత్మకూరు(ఎం) ప్రభాతవార్త:

భారతీయ జనతా పార్టీ మాజీ ప్రధాని అటల్‌బిహారీ వాజ్‌పేయ్ వర్ధంతి పురస్కరించుకొని బీజేపీ మండల శ్రేణులు వారి చిత్రపటానికి పూలమాల



వేసి నివాళులు అర్పించించడం జరిగింది. వారి జ్ఞాపకార్ధం ఆత్మకూరు(ఎం) మెయిన్ రోడ్డుకి ఇరువైపులా మొక్కలు నాటడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి నాతి బిక్షపతి గౌడ్, జిల్లా నాయకులు బొబ్బల ఇంద్రారెడ్డి, గజరాజు కాశీనాథ్, లోడి వెంకటయ్య, పరకాల రాంబాబు, బబ్బురి లింగం, బీజేవైఎం మండల నాయకులు రాగటి మత్స్యగిరి, బీజేవైఎం నాయకులు కోరే లింగస్వామి, బండారి సాయికృష్ణ, కోరే శేష్ కుమార్, బోడ స్వామి, భారతీయ జనతా యువమోర్చా జిల్లా అధికార ప్రతినిధి మజ్జిగ నరేష్, అభిమానులు లోడి నరేష్, కొడిమాలా సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వాజపేయి వర్ధంతి వేడుకలు

ఆలేరు, ఆగస్టు 16, ప్రభాతవార్త:

భారతదేశ ప్రధాన మంత్రిగా దేశానికి విశేష సేవలందించిన భారతరత్న అటల్ బిహారి వాజపేయి వర్ధంతి పురస్కరించుకొని బుధవారం రోజున



స్థానిక బీజేపీ పార్టీ కార్యాలయంలో బీజేపీ పట్టణ అద్యక్షులు బడుగు జహంగీర్ ఆధ్వర్యంలో వారి చిత్రపటానికి పూలమాల వేసి ఘననివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో వీరితో పాటు పట్టణ ప్రధాన కార్యదర్శులు పులిపలుపుల మహేష్, కటకం రాజు, పట్టణ ఉపాధ్యక్షులు జెట్ట సిద్దులు, కళ్లెం రాజు, కార్యదర్శులు అయిలి సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబానికి ఆర్ధిక సహాయం అందజేసిన పడాల శ్రీనివాస్

తుర్కపల్లి ప్రభాతవార్త:

తుర్కపల్లి మండలం వెంకటాపూర్ గ్రామానికి చెందిన పల్లెపాడు జమ్మయ్య చిన్న కుమారుడు మరణించడంతో వారి కుటుంబానికి ఆలేరు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పడాల శ్రీనివాస్ ప్రగాఢ సానుభూతిని తెలిపి రూ.5వేల ఆర్ధిక సహాయాన్ని



అందజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ గ్రామ శాఖ అధ్యక్షుడు కర్రే రాజ్‌కుమార్, గ్రామస్తులు పసుల పాండు, రాజు గౌడ్ పాల్గొన్నారు.

## యాదాద్రీషుని సేవలో కర్ణాటక రాష్ట్ర ఎమ్మెల్యే మానేచామల, కిరణ్

యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :

యాదాద్రి శ్రీలక్ష్మీనరసింహాస్వామి వారిని కాంగ్రెస్ పార్టీ కర్ణాటక రాష్ట్ర హాంగల్ నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీనివాస్ మానే, టీపీసీసీ ఉపాధ్యక్షులు



చామల కిరణ్‌కుమార్‌రెడ్డి దర్శించుకున్నారు. వీరికి టీపీసీసీ ప్రధాన కార్యదర్శి మరియు ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బీర్ల అయిలయ్య ఘనస్వాగతం పలికారు. దేవస్థాన అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీర్వచనం అందజేశారు. అనంతరం బీర్ల అయిలయ్య నివాసంలో మానె శ్రీనివాస్, చామల కిరణ్‌కుమార్‌రెడ్డి సేద తీరారు. ఈ సందర్భంగా బీర్ల అయిలయ్య, అనిత దంప తులు శాలువాలతో సన్మానించి శ్రీలక్ష్మీనరసింహాస్వామి చిత్రపటాన్ని బహూకరించారు. వీరి వెంట మండల ఎంపీపీ, కౌన్సిలర్‌లు, మండల అధ్యక్షులు, నాయకులు, అన్ని విభాగాలు నాయకులు, అధ్యక్షులు ఉన్నారు.



## రాజ్యసభ సభ్యున్ని కలిసిన మాజీ జెడ్‌పీటీసీ

ఆలేరు, ఆగస్టు 16, ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్ర రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర బుధవారం రోజున హైదరాబాద్‌లోని తన నివాసంలో ఆలేరు మాజీ జెడ్‌పీటీసీ బొట్ట వరవేంకటేశ్వర్ నరం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ



రాష్ట్రంలో బీసీల అభ్యున్నతికి కృషి చేస్తున్నటువంటి రాజ్యసభ సబ్యులు అభినందించడం జరిగింది అని చెప్పారు. అంతేకా కుండా బీసీల ఐక్యతను కృషి చేయాలని కోరారు. రానున్న ఎన్నికల్లో బీసీ పద్మశాలీలకు అధికశాతం టికెట్లు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు.

## యంజెయఫ్ మండల అధ్యక్షులుగా లక్ష్మణ్

మోతె, ఆగస్టు 16, ప్రభాతవార్త:

యంజెయఫ్ మండల అధ్యక్షులుగా పల్లెల లక్ష్మణ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. బుధవారం మండల కేంద్రంలో జరిగిన సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. అనంతరం లక్ష్మణ్ మాట్లాడుతూ నాపై నమ్మకంతో యంజెయఫ్ మండల బాధ్యతలు సమర్ధవంతంగా నిర్వహిస్తూ మాదిగ జర్నిస్టుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని నా ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. ఉపాధ్యక్షులుగా ఏర్పుల సాయికృష్ణ, ప్రధాన కార్యదర్శి జిల్లపల్లి శివకృష్ణ, సహాయ కార్యదర్శి గట్టిగుండ్ల రాము, కమిటీ సభ్యులుగా గురిజాల వెంకన్న, మాలోతు కోటి కొండ ఉదయ్, గౌరవ అద్యక్షులు కాంపాటి వెంకన్న పాల్గొన్నారు.

## సాగర్‌లో ఆర్టీసి బస్సు ఆటో ఢీ

నాగార్జునసాగర్, ఆగస్టు 16, ప్రభాతవార్త:

నాగార్జునసాగర్ హిల్ కాలనీ ఇందిరాగాంధీ చౌరస్తా వద్ద ఆర్టీసి బస్, టాటా మ్యాజిక్ ఆటో ఢీకొన్న సంఘటన బుధవారం చోటు చేసు కుంది. పోలీసు లు తెలిపిన వివరాల ప్రకారం మల్లేపల్లి నుండి మాచర్ల వెళుతున్న టాటా మ్యాజిక్ ప్యాసింజర్ ఆటో సాగర్ హిల్ కాలనీ ఇందిర గాంధీ చౌరస్తాలో హిల్ కాలనీ బస్టాండు నుండి నల్లగొండ వెళుతున్న బస్సు ఢీ కొనడం జరిగింది. దాంతో ప్రయాణికుడి గాయాలయ్యాయని వారు తెలిపారు. వారిని వెంటనే ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

**పత్రిక ప్రకటన**

సర్టిఫికెట్లు పోయినవి

నేరేడుచర్ల పట్టణానికి చెందిన నేను పొలిశెట్టి శృతి, తండ్రి పొలిశెట్టి అశోక్ ..29.6.2023న నేరేడుచర్ల నుండి హైద్రాబాద్‌కు బస్సులో వెళుతుండగా ఇంటర్‌మీడియట్ సర్టిఫికెట్లు పోయినవి. కావున ఎవరికైనా దొరికిన ఎడల నా ఫోన్ నెంబర్‌కు ఫోన్ చేయగలరు.

ఇట్లు .. పొలిశెట్టి శృతి, అశోక్, నేరేడుచర్ల,
సెల్: 9100767490, 9949076983




## అసాంఘిక కార్యక్రమాలను అరికట్టాలి

నడిగూడెం, ఆగస్టు 16 (ప్రభాతవార్త)

విద్యాలయాన్ని పవిత్ర దేవాలయంగా భావిస్తారు. ఎంతో మంది విద్యార్థులకు విద్యాబుద్దులను నేర్పించి వారు ఉన్నత స్థాయికి చేరుకునేందుకు అనుకున్న లక్ష్యాలను సాధించేందుకు పాఠశాలలో ఎంతగానో తోడ్పడుతుంది. మండలంలోని చెన్నకేశవాపురం ప్రభుత్వ పాఠశాలలో రాత్రి వేళల్లో అసాంఘిక కార్యక్రమాలు జరుగుతున్నాయని పలువురు యువకులు, ఎస్ఎంసి కమిటీ సభ్యులు ఆరోపిస్తున్నారు. మద్యం సేవించేందుకు అడ్డాగా మారిందని ఆరోపించారు. మద్యం బాటిళ్లను పగులకొట్టడంతో పాఠశాలకు వచ్చిన విద్యార్థులకు సీసా ముక్కలు గుచ్చుకోవడంతో తీవ్రంగా గాయపడుతున్నారు. రాత్రి సమయంలో పాఠశాలలో గుంపులుగా కనబడితే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని పలువురు యువకులు పేరొ ్కంటున్నారు. మద్యం బాటిళ్ల గాజు ముక్కలు గుచ్చుకుని ఒకరిద్దరు విద్యార్థులు గాయపడినట్లు సమాచారం. పాఠశాలలో చోటుచేసుకుంటున్న అసాంఘిక కార్యక్రమాలను అరికట్టాలని అందుకు బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవాలని యువకులు, ఎస్ఎంసి సభ్యులు కోరుతున్నారు. ఈ విషయమై ఎంఈవో సలీం షరీఫ్ వివరణ ఇస్తూ పోలీసులకు సమాచారం అందజేసి ఇలాంటి చర్యలు పునరావృతం కాకుండా చూస్తామన్నారు. ఎవరైనా రాత్రి వేళల్లో పాఠశాలలో అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడుతున్నట్లు గుర్తిస్తే పోలీసులకు సమాచార ం అందించాలన్నారు.



## మానసిక ఆరోగ్యం పట్ల మరింత శ్రద్ధ వహించాలి

కోదాడ రూరల్, ఆగస్టు 16 (ప్రభాతవార్త)

మానసిక సమస్యలు ఉన్న వారు సూచనలు, సలహాల కొరకు 14416 నెంబర్కు ఫోన్ చేసి సలహాలు తీసుకోవాలని జిల్లా అసంక్రమిత వ్యాధుల నివారణ అధికారి డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి సూచించారు. బుధవారం పల్లె దవాఖానాను పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ గ్రామాల పరిధిలో నూతనంగా ఏర్పాటు చేసిన 122 పల్లె దవాఖానాలు అందుబాటులో ఉన్న వైద్య సౌకర్యాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. మానసిక ఆరోగ్యం అత్యంత ముఖ్యమైన అంశమని ప్రజలకు ఇట్టి అంశంపై అవగాహన కల్పించాలని సిబ్బందికి సూచించారు. అనంతరం రికార్డులను పరిశీలించారు. ఇంటింటికి వెళ్లి కుష్టు వ్యాధిగ్రస్తుల సర్వేను నిర్వహించి ఆ వివరాలు ఎప్పటికప్పుడు వైద్యాధికారికి అందజేయాలని ఆదేశించారు. వ్యాధి నిరోధక టీకాల వివరాలు ఎప ్పటి కప్పుడు ఆన్లైన్లో నమోదు చేయాలన్నిరు. బిపి, షుగర్ వ్యాధిగ్రస్తుల కొరకు తెలంగాణ ప్రభుత్వం తీసుకువచ్చిన కాంబినేషన్ డ్రగ్స్ ప్రజలకు అందుబాటులో ఉంచాలని, వారికి క్రమం తప్పకుండా వైద ్య పరీక్షలు నిర్వహించాలని సిబ్బందిని ఆదేశించారు. నెలకు సరిపడా మందులు బిపి, షుగర్ వ్యాధిగ్రస్తులకు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య కార్య కర్త సుధా, ఆశా కార్యకర్తలు కళావతి, వెంకమ్మ, సుజాత ఉన్నారు.



## ఆదర్శ దంపతులకు ఘన సన్మానం

అనంతగిరి, ఆగస్టు 16 (ప్రభాతవార్త)

మండల పరిధిలోని శాంతినగర్ మాజీ సర్పంచ్ బద్దం పుల్లారెడ్డి దంపతుల వివాహ వార్షికోత్సవ వేడుకలు స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. పుల్లారెడ్డి దంపతులు పాఠశాలలోని విద్యార్థినిలకు రూ. 25 వేలు విలువ చేసే డ్రెస్ మెటీరియల్ను, రూ. 200 నగదు కుట్టు కూలీగా అందించారు. ఈ సందర్భంగా ప్రధానో పాధ్యాయురాలు సుజాత మాట్లాడుతూ వారికి వివాహ వార్షికోత్స వ శుభాకాంక్షలు తెలియజేసి పూలమాల, శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

## తెలుగు రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా కొల్లు వెంకటేశ్వరరావు

కోదాడ టౌన్, ఆగస్టు 16 (ప్రభాతవార్త)

తెలుగు రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా కొల్లు వెంకటేశ్వరరావును టిటిడిపి రాష్ట్ర అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ నియమించారు. ఈ సందర్భంగా కొల్లు వెంకటేశ్వరరావు మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన టిడిపి జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబా బునాయుడు, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్, జాతీయ క్రమశిక్షణ కమిటీ సభ్యులు బంటు వెంకటేశ్వర్లు, తెలుగు రైతు విభాగం రాష్ట్ర అధ ్యక్షుడు కాపా కృష్ణమోహన్రావు, టిడిపి పార్లమెంట్ నియోజకవర్గ అధ్యక్షుడు కొనిరెడ్డి శేఖర్రెడ్డి, కోదాడ అసెంబ్లీ ఇంచార్జి ఒరుగంటి ప్రభాకర్లకు కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర రైతాంగం ఎదుర్కొంటున్న పలు సమస్యలపై రైతు ఉద్యమాలు నిర్వహించి వాటి పరిష్కారం కొరకు కృషి చేస్తానన్నారు.

## ఆర్థిక సహాయం అందజేత

నడిగూడెం, ఆగస్టు 16 (ప్రభాతవార్త)

మండలంలోని వల్లాపురం గ్రామానికి చెందిన గ్రామీణ వైద్యుడు శ్రీనివాసచారి కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. వైద ్య ఖర్చుల నిమిత్తం ఆర్ఎంపిలు బుధవారం శ్రీనివాసచారికి ఆర్థిక సహాయం చేశారు. ధైర్యాన్ని చెప్పారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎంపిల సంఘం అధ్యక్షుడు తాళ్లపల్లి భాస్కర్గౌడ్, ఉపాధ్యక్షుడు రమేష్, ప్రధాన కార్యదర్శి ఉపేందర్, నవీన్, సైదులు, విఎల్ఎన్గౌడ్, నాగేశ్వరరావు, మాధవరావు, జానీ, పాషా, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.



## బిజెపి ఆధ్వర్యంలో అనాధాశ్రమంలో అన్నదానం

మునగాల, ఆగస్టు 16 (ప్రభాతవార్త)

దివంగత భారత మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్పేయి వర్ధంతి సందర్భంగా మండల పరిధిలోని ముకుందాపురం శివారులోని ఇందిర అనాథ వృద్ధాశ్రమంలో అన్నదాన కార్యక్రం చేపట్టారు. ఈ సందర్భంగా బిజెపి మండల అధ్యక్షుడు భద్రరాజు కృష్ణప్రసాద్ మాట్లాడుతూ బిజెపి ఆధ ్వర్యంలో వృద్ధులకు అన్నదానం చేపట్టడం జరిగిందన్నారు. అనాధా శ్రమంలో ప్రతి కార్యక్రమంలో అనాధలకు తమ వంతుగా ఆదుకునేందుకు ముందుకు రావాలన్నారు. ఈ కార్యక్రమంలో కోదాడ మండల అధ్యక్షుడు దేవరశెట్టి సత్యనారాయణ, కనగాల నారాయణ, గాదరి పుల్లారావు, కొడుమూరి రామకృష్ణ, ఆ శ్రమ నిర్వాహకురాలు నాగిరెడ్డి విజయమ్మ, వాచేపల్లి జ్యోతి, సరస్వతి తదితరులు పాల్గొన్నారు.



## సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి ఉత్సవాలను జయప్రదం చేయాలి

అనంతగిరి, ఆగస్టు 16 (ప్రభాతవార్త)

ఈ నెల 18న సూర్యాపేట జిల్లా కేంద్రంలో నిర్వహించే సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ 373వ జయంతి వేడుకలను విజయవంతం చేయాలని కల్లు గీత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి మడ్డి అంజిబాబు పేర్కొన్నారు. బుధవారం మండల పరిధిలోని పాలారం గ్రామంలోని కంఠమహేశ్వర స్వామి ఆలయ ఆవరణలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లా డుతూ అమరుల యాదిలో సామాజిక చైతన్య యాత్ర ఈ నెల 2 నుండి 18 వరకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గీత కార్మికుల ఒదరికీ ద్విచ క్రవాహనాలు, సేఫ్టీ మోకులు అందజేయాలని, బిసి కుల వృత్తిదారులకు లక్ష రూపాయలు గీత కార్మికులందరికీ ఇవ్వాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కల్లు గీత కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు జె గ్రిపోతుల కృష్ణ, జిల్లా కమిటీ సభ్యులు అబ్బగాని కాశయ్య, బోడ సైదులు, కప్పల సత్యనారాయణ, మండల నాయకులు మట్టపల్లి నారా యణ, మట్టపల్లి రామకోటయ్య, సొసైటీ అధ్యక్షులు బెల్లంకొండ ఉపేందర్, సంఘం సీనియర్ నాయకులు మట్టపల్లి బాలకోటయ్య, సత్య వెంకటయ్య, గీత కార్మిక సంఘం నాయకులు మట్టపల్లి పెద్ద వెంకన్న పాల్గొన్నారు.

## ఐజేయు నుండి టియుడబ్ల్యుజె హెచ్ 143 యూనియన్లో చేరికలు

కోదాడ రూరల్, ఆగస్టు 16 (ప్రభాతవార్త)

ఐజేయు నుండి టియుడబ్ల్యుహెచ్జె 143 యూనియన్లోకి భారీగా చేరారు. జర్నలిస్టుల సమస్యలపై అలుపెరగని పోరాటం చేస్తున్న ఏకైక యూనియన్ టియుడబ్ల్యుజెహెచ్ 143 మాత్రమేనని జిల్లా ప్రెస్క్లబ్ అధ్యక్షుడు కారింగుల అంజన్గౌడ్, యూనియన్ నియోజకవర్గ అధ్యక్షుడు వంగవీటి శ్రీనివాసరావు అన్నారు. ఇండియన్ జర్నలిస్టు యూనియన్లో సభ్యత్వాన్ని రద్దు చేసుకుని తెలంగాణ యూనియన్ వర్కింగ్ జర్నలిస్టు టియుడబ్ల్యుహెచ్జె 143 యూనియన్లోకి వచ్చిన సీనియర్ జర్నలిస్టు పిడమర్తి గాంధీ, గంధ ం రాము, వేణుగోపాల్, చలిగంటి దామోదర్లు జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కారింగుల అంజన్గౌడ్, నియోజకవర్గ అధ్యక్షుడు వంగవీటి శ్రీనివాసరావుల ఆధ్వర్యంలో సభ్యత్వం తీసుకున్నారు. ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ ప్రభుత్వ వారధిగా ఉంటూ నిత్యం జర్నలిస్టుల సమస్యలపై, ఇండ్ల స్థలాలకై పోరాడుతున్న యూనియన్ టియుడబ్ల్యుజెహెచ్ 143 మాత్రమేనన్నారు. యూనియన్ విధి విధానాలకు ఆకర్షితులై సభ్యత్వం తీసుకుంటున్నట్లు తెలిపారు. అనంతరం నూతనంగా సభ్యత్వం తీసుకున్న గాంధీ, రాము, వేణుగోపాల్, దామోదర్లకు పలువురు యూనియన్ సభ్యులు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎలక్ట్రానిక్ మీడియా నియోజకవర్గ అధ్యక్షుడు పడిశాల రఘు, ఆ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు సంపత్, నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి మాతంగి సురేష్, వెన్నబోయిన పూర్ణచందర్రావు, మరికంటి లక్ష్మణ్, చింతలపాటి సురేష్, కొలిచలం నరేష్, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## చుక్కమ్మ మృతి బాధాకరం

మునగాల, ఆగస్టు 16 (ప్రభాతవార్త)

చుక్కమ్మ మృతి బాధాకరమని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని కలకోవ గ్రామంలో ఎంపిటిసి గన్నా భవాని నర్సింహారావు తల్లి చుక్కమ్మ మృతి చెందడంతో ఆయన మృతదేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సంతాపం తెలిపారు. ఆయన వెంట రైతు సమన్వయ సమితి కన్వీనర్ సుంకరి అజయ్కుమార్, సర్పంచ్ సుజాత వీరబాబు, మండల పార్టీ అధ్యక్షుడు తొగరు రమేష్, పిఎసిఎస్ చైర్మన్ కందిబండ సత్యనారాయణ, బిఆర్ఎస్ నాయకులు ఎలకా నరేందర్రెడ్డి, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## నర్సమ్మ కుటుంబానికి ప్రసన్నరాజ్ ఓదార్పు

<u>*కట్టంగూర్, ఆగస్టు 16 ప్రభాతవార్త*</u>

మండలంలోని పందెనపల్లి గ్రామానికి చెందిన బూర్గుల నర్సమ్మ మృతిచెందడంతో బుధవారం ఆమె కుటుంబాన్ని టిపిసిసి రాష్ట్ర నాయకులు



డాక్టర్ నల్లగాటి ప్రసన్నరాజ్ పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా ప్రసన్నరాజ్ మాట్లాడుతూ నర్సమ్మ కుటుంబాన్ని అన్నివిధాలుగా ఆదుకుంటామని హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో పందెనపల్లి సర్పంచి గద్దపాటి సీతమ్మరాములు, గద్దపాటి వెంకన్న, రమేష్, పులి ఈదయ్య, నాగరాజు, దిలీప్‌రెడ్డి, నీలా వెంకన్న, పెద్ది రాంబాబు, పెద్ది నాగరాజు, నరేష్, చింతల వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

## శివాంజనేయస్వామి ఆలయంలో చోరి

<u>*కట్టంగూర్, ఆగస్టు 16 ప్రభాతవార్త*</u>



మండల కేంద్రంలోని శ్రీకృష్ణనగర్‌లోని శ్రీశివాంజనేయలక్ష్మీనర్సింహస్వామి ఆలయంలో చోరీ జరిగింది. ఇందుకు సంబంధించి ఆలయ పూజారి నర్సింగోజు బిక్షమాచారి అందించిన వివరాల ప్రకారం మంగళవారం రాత్రి ఆలయం మూసి వేసిన తర్వాత చోరీ జరిగిందని, ఉదయం ఆలయానికి వచ్చేసరికి చోరి జరిగిన విషయాన్ని గుర్తించినట్లు తెలిపారు. ఆలయంలోని పెద్దగంట, అయ్యప్పస్వామి విగ్రహం, హారతిపళ్లెం, గంటా, అమ్మవారి పట్టువస్త్రములు, రాగి చెంబులు చోరీకి గురైనట్లు తెలిపారు. ఈమేరకు పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

## అక్రమంగా అరెస్టు చేసిన కృష్ణయ్యను వెంటనే విడుదల చేయాలి

<u>*నార్కట్‌పల్లి, ఆగస్టు 16 ప్రభాతవార్త*</u>

కాంట్రాక్టు ఉద్యోగుల రెగ్యులరైజేషన్ కొరకు డిమాండ్ చేస్తూ 20 వేల మంది అవుట్ సోర్సింగ్ ఉద్యోగులతో శాంతియుతంగా నిరసన కార్యక్రమాన్ని నిర్వహిస్తే బిసి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎంపి ఆర్.కృష్ణయ్యను అరెస్ట చేయడం అక్రమం అని, ఆయనను వెంటనే బేషరతుగా విడేదల చేయాలని బిసి విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పల్లగగొర్ల మోదీరాందేవ్ యాదవ్ డిమాండ్ చేశారు.ఆయనను వెంటనే విడుదల చేయకపోతే ప్రభుత్వాన్ని స్థంబింపచేస్తామని ఆయన హెచ్చరించారు.ఎస్సీ, ఎస్టీ, బిసిల ఆశాజ్యోతి ఆర్.కృష్ణయ్య గత 50 సంవత్సరాలుగా అలుపెరగని పోరాటం చేస్తూ ప్రభుత్వం ఏదైనా



మెడలు వంచిన ఆయనను నియమాలకు విరుద్ధంగా అరెస్టు చేయడం అక్రమమని, దీనిని ఖండిస్తున్నామని అన్నారు

## అమ్మనబోలును మండల కేంద్రంగా ప్రకటించాలి

<u>*నార్కట్‌పల్లి, ఆగస్టు 16 ప్రభాతవార్త*</u>

అమ్మనబోలును మండల కేంద్రంగా ప్రకటించాలని బిసి విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పల్లగొర్ల మోదీరాందేవ్ యాదవ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.బుధవారం అమ్మనబోలు పూలే జగ్జీవ్ అంబేద్కర్ చౌరస్తాలో మండల సాధన సమితి నిర్వహించిన నిరసన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు.ఎంతో కాలంగా మండల సాధనకు పోరాటం చేస్తున్న ప్రజల ఆకాంక్షను తీర్చాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనని ఆయన అన్నారు.ఈ ఆగస్టులోనే మండల కేంద్రంగా ఏర్పాటు చేసి ఇక్కడి ప్రజల కలను సాకారం చేయాలని డిమాండ్ చేశారు.కార్యక్రమంలో ఎలక్క సురేష్, శివ, నడింపల్లి లింగస్వామి, కృష్ణారెడ్డి,వంగూరి నాగేశ్, కొప్పరి శంకర్,నవీన్,మల్లేష్, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

# బిసి బంధు కాదు,బిఆర్ఎస్ బంధు

### ..పేరు బిసిలది ,పంపిణి బిఆర్ఎస్ కార్యకర్తలకు
### ...ప్రభుత్వ పథకం పేరుతో ప్రజాధనం దోపిడి
### ...ఎమ్మెల్యే కనుసన్నల్లో లబ్దిదారుల ఎంపిక
### ...ఎంపిపి భవాని ఫైర్

<u>*చింతపల్లి,16ఆగష్టు,ప్రభాతవార్త:*</u>

వెనుకబడిన తరగతుల ప్రజలకు కులవృత్తులను,ఆర్థికంగా ఆదుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన లక్ష రూపాయల సహాయం బిసిబంధు పథకం మొత్తం బిఆర్ఎస్ కార్యకర్తల బంధుగా మారిందని చింతపల్లి మండల ఎంపిపి కొందూరు భవాని(కాంగ్రెస్ ) ఆరోపించారు. బుధవారం మండల కేంద్రంలో ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ బిసి కులాలకు నిరుపేదలకు పార్టీలకు అతీతంగా లక్ష రూపాయలను అందిస్తామని గొప్పలు చెప్పి బిసి ప్రజలను మోసం చేసి బిసి బంధుకాస్తా బిఆర్ఎస్ కార్యకర్తల బంధుగా మార్చేశారని అన్నారు. లబ్దిదారుల ఎంపిక ప్రక్రియను స్థానిక ఎమ్మెల్యేలకు అప్పగించి పార్టీ



కార్యకర్తలకు లబ్ది చేకూరేలా ప్రభుత్వ పథకాల పేరుతో ప్రజాధనం దుర్వినియోగం చేస్తున్నారని మండిపడ్డారు. చింతపల్లి మండలంలోస్థానిక బిఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు ఎమ్మెల్యే చెప్పినవారికే బిసిబంధు ఇచ్చారని ,ఒక్కరికి కూడా అర్హులైన బిసి ప్రజలకు లబ్ది చేకూరలేదని అన్నారు. మండలంలోని బిసి జనాభా 50శాతం పైబడి ఉన్నా గ్రామానికి ఇద్దరు లేక ముగ్గురిని మాత్రమే ఎంపిక చేయడం, అందులో కూడా బిఆర్ఎస్ కార్యకర్తలు మాత్రమే ఉండటంపై మండలంలోసర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయని అన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన పథకాలన్నీ ప్రజలను మోస చేస్తూ పార్టీ కార్యకర్తల లబ్దికోసమే రూపొందిస్తున్నారని ,ఇలాంటి ప్రభుత్వానికి రాష్ట్ర ప్రజలు వచ్చే ఎన్నికల్లో గుణపాఠం చెబుతారని హెచ్చరించారు.

## గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం పెద్ద పీట

<u>*నార్కట్‌పల్లి, ఆగస్టు 16 ప్రభాతవార్త*</u>

రాష్ట్రంలోని అన్ని గ్రామాలను అభివృద్ధి పథంలో ముందుంచి పట్టణాలకు ధీటుగా అన్ని మౌలిక సదుపాయాలకల్పనకు ముఖ్యమంత్రి కేసీఆర్ నేతృత్వంలో రాష్ట్ర ప్రభుత్వం పెద్ద పీట వేస్తుందని నకిరేకల్ శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్య, నల్లగొండ జిల్లా పరిషత్ చైర్మన్ బండ నరేందర్ రెడ్డిలు అన్నారు.బుధవారం మండలంలోని ఔరవాణి గ్రామంలో గ్రామ సర్పంచ్ మాదగోని అండాలు నర్సింహ్మల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పలు అభివృద్ధి పనులను ప్రారంభించి మాట్లాడారు.రూ.20 లక్షలతో ఏర్పాటు చేసిన సిసి రోడ్డు పనులకు, రూ.5 లక్షల వ్యయంతో బిసి కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులకు, రూ.5 లక్షలతో కల్వర్ట్ నిర్మాణ పనులకు వారు శంకుస్థాపన చేసి అనంతరం నూతనంగా ఏర్పాటు చేసిన వైకుంఠధామాన్ని ప్రారంభించి మాట్లాడారు.అన్ని గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నామని, అన్ని గ్రామాల్లో కూడా సిసి రోడ్లను వేయిస్తున్నామని, అదే విధంగా అవసరమైన అన్ని అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతున్నామని అన్నారు.కార్యక్రమంలో వార్డు సభ్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు.



## ఆపన్నులకు ఎల్లవేళలా అండగా ...

### మరోమారు మానవత్వాన్ని చాటుకున్న ఎంపి కోమటిరెడ్డి

<u>*నార్కట్‌పల్లి, ఆగస్టు 16 ప్రభాతవార్త*</u>

పేదవారికి ఎల్లవేళలా తాను అండగా ఉండి వారి కుటుంబ సభ్యులలో ఒకరిగా తోడుఉండి వారికి ఆసరాగా ఉండానని భువనగిరి పార్లమెంటు సభ్యులు కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి మరో మారు చాటుకున్నారు. మండలంలోని బ్రాహ్మణ వెల్లెంల గ్రామానికి చెందిన విశ్వనాధుల రాము తండ్రి పాండురంగ చారి గత సంవత్సర కాలంగా పోవాతంతో బాధపడుతున్నాడు, రెక్కాడితేగాని డొక్కాడని కడుపేద కుటుంబానికి చెందిన రాము కుటుంబంలో భార్య ఇద్దరు పిల్లల దన ఆర్థిక స్థితిని గురించి నార్కట్‌పల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బత్తుల ఉషయ్య ఎంపి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి దృష్టికి తసుకువెళ్ళగా ఆయన వెంటనే స్పందించి వారి కుటుంబానికి రూ.65,000/- ఆర్థిక సహాయాని న్ పంపించడంతో పాటు రాము వైద్యానికి అయ్యే ఖర్చును కూడా తానే భరిస్తానని హామీ ఇచ్చినట్లు ఆయన తెలిపారు.బుధవారం పార్టీ సీనియర్ నాయకులు రాము కుటుంబానికి నదగును అందజేశారు.కార్యక్రమంలో బొడిగె నరసింహ, మాజి సర్పంచ్ చిరుమర్తి ధర్మయ్య, ఉపసర్పంచ్ వెల్లెంల గోపాల్ రెడ్డి, వార్డు సభ్యులు సోమనబోయిన యాదయ్య, చెరుపల్లి రఘుపతి, సిరసనవాడ వెంకన్న, కాంగ్రెస్ నాయకులు చొల్లేటి వెంకటాచారి, లక్ష్మీపతి, బొడిగె స్వామి, బింగి సాయరాం, చొల్లేటి వేణు పాల్గొన్నారు.



## ఘనంగా నిత్యజాతీయ గీతాలాపన ప్రథమ వార్షికోత్సవ వేడుకలు

<u>*నార్కట్‌పల్లి, ఆగస్టు 16 ప్రభాతవార్త*</u>

పౌరులలో దేశభక్తిని పెంపొందించడానికి నిత్యజాతీయ గీతాలాపన కార్యక్రమాన్ని నార్కట్‌పల్లి మండలంలో ప్రారంభించి 365 రోజులు పూర్తి అయిన సందర్భంగా బుధవారం ప్రథమ వార్షికోత్సవ వేడుకలను మండల కేంద్రంలో అత్యంత ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా 75 అడుగుల జాతీయ పతాకాన్ని స్థానిక బస్టాండ్ నుండి నల్లగొండ రోడ్డు మీదుగా ర్యాలీ నిర్వహించిన అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పలువురు వక్తలు మాట్లాడి కార్యక్రమం యొక్క విశిష్టతను కొనియాడారు.ప్రతీ వ్యక్తి తల్లిదండ్రుల తర్వాత దేశాన్ని ప్రేమించాలని సూచించారు.జాతీయ భావంతో ఐక్యంగా ఉండి విజయం సాధించాలన్నారు.ప్రతి రోజు జాతీయ గీతాన్ని ఆలపించడానికి అందరినీ ప్రేరేపిస్తూ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ఉత్సవ సమితిని అభినందించారు.ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా ఏర్పాటు నిర్వహించిన వివిధ పోటీలలో విజయం సాధించిన చిన్నారులకు బహుమతులను అందజేశారు.కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దూదిమెట్ల స్రవంతి వెంకన్న, ఎంపిటిసి పాశం శ్రీనివాస్ రెడ్డి, ఉత్సవ సమితి అధ్యక్షులు కన్నెబోయిన నరసింహ, సభ్యులు నోముల నాగరాజు, గోదల వెంకట్ రెడ్డి, పాల్వాయి భాస్కర్‌రావు, శ్రీపతి గణేష్, బండారు రమేశ్, పల్లెర్ల నాగరాజు, గూడూరు అంజిరెడ్డి, జాల వెంకన్న, బత్తిని రవి, నల్లగొండ జనగణమన ఉత్సవ సమితి సభ్యులు దోసపాటి శ్రీనివాస్, వివిధ పాఠశాలల హెడ్మాస్టర్లు, ప్రధానోపాధ్యాయులు ,అధ్యాపకులు, పురప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.



# ఎస్‌బిఆర్ గార్డెన్‌లో శ్రీశ్రీకళాభారతి చేనేత హస్తకళా మేళ

రైటప్‌ః (ఎన్‌ఎల్‌జి 31, 32 జెపిజి)

*నల్లగొండటౌన్ ఆగస్ట్ 16 ప్రభాతవార్త*

శ్రీశ్రీకళాభారతి చేనేత హస్తకళా మేళ అఖిల భారత హస్తకళ చేనేత వస్త్ర ప్రదర్శన ఎస్.బి.ఆర్ గార్డెన్‌లో ఈనెల11న ప్రారంభమైన హస్తకళ మేళ 26వరకు అమ మ్రకం ఉంటుందని కళాభారతి ఆర్గనైజర్ దుర్గప్రసాద్ తెలిపారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన పోచంపల్లి, గద్వాల, నారాయణపేట, సిద్దిపేట, వరంగల్, వెంకటగిరి, మంగళగిరి, చీరాల, ఉప్పాడ, కంచి, ధర్మవరం, చేనేత కాటన్ పట్టు వస్త్రాలు, డ్రెస్ మెటీరియల్స్, శారీస్, బెడ్‌షీట్స్, టవల్స్ వంటి ఎన్నో రకాల చేనేత వస్త్రాలు శ్రీకళాభారతి ఆధ్వర్యంలో కళాకారులచే నేరుగా తాము తయారు చేసిన వస్త్రాలను ప్రజల ముందు ఉంచామని తెలిపారు. మనదేశంలోనే పేరెన్నిక గన్న కొండపల్లి బొమ్మలు, ఏటికొప్పాక బొమ్మలు, నిర్మల్ టాయిస్, హైద్రాబాద్ మంచి ముత్యాలు, మైసూర్‌రోజ్ వుడ్, సహారన్పూర్ వుడ్ కారి వ్రంగ్, వరంగల్ లెదర్ బ్యాగులు, బంజార ఎంబ్రాయిడరీ, బెంగాల్ జ్యూట్ బ్యాగ్స్ ఇలాంటి ఎన్నో ప్రపంచ ప్రసిద్ధి



చెందిన సుమారు 200లకు పైగా హస్తకళలు, చేనేత వస్త్రాలు ఈ ప్రదర్శనలో ఏర్పాటు చేశామన్నారు. ప్రజలు మేం చేపట్టిన ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకొని చేనేత కళాకారులు, కళా నైపుణ్యతకు, సృజనాత్మకతను నల్లగొండ ప్రజలు ఆదరించాలని కోరారు.

# ఉన్న ఊరు కన్న తల్లి లాంటిది

## డాక్టార్ కొమ్ము జనార్థన్

*కేతేపల్లి, ఆగస్టు 16, ప్రభాతవార్త:*

మనం జీవితంలో యెంత ఎత్తుకు ఎదిగిన ఎక్కడ ఉన్నా మూలాలు మరవకూడదు. ఉన్న ఊరు కన్న తల్లి లాంటిది అని జయదంత వైద్యశాల చైర్మన్ ప్రముఖ దంత వైద్యుడు డాక్టర్ కొమ్ము జనార్థన్ తెలిపారు. అందులో భాగంగా తన సొంత గ్రామం అయిన ఉప్పలపహాడ్‌లో 77వ స్వాతంత్ర దినోత్సవ సంబరాలలో పాల్గొని స్వాతంత్ర సమరయోధుల త్యాగాలను స్మరించుకొని బహుమతుల ప్రధానోత్సవం చేశారు. తన తల్లి తండ్రుల జ్ఞాపకార్థం అక్కడి ప్రభుత్వ పాఠశాలకు తన సోదరుడు ప్రముఖ న్యాయ వాది కొమ్ము సంజీవతో కలిసి సైన్స్‌బోర్డు విద్యార్థులకు వాటర్ ఫిల్టర్ ఇచ్చి తన ఉదారతను చాటుకున్నారు. ఉన్న ఊరికి సేవ చేయడం కన్న వాళ్ళకి సేవ చేయడంతో సమానమని చెప్పి తన గ్రామ బాగుకోసం ముఖ్యంగా అక్కడ ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల కోసం విధిగా తన వంతు బాధ్యతగా



ప్రతి సంవత్సరం తన తల్లి తండ్రుల జ్ఞాపకార్థం ఇతోధికంగా సహాయ పడుతానని మాట ఇచ్చారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ శశికళ వెంకట్‌రెడ్డి, ప్రధానోపాధ్యాయులు విమల, కుక్కముడి వెంకన్న, మణికంఠ ఎల్లయ్య, వీం స్వామి, రవి, సైదులు, శ్రీను, ముత్తయ్య, లక్ష్మినర్స య్య, కృష్ణ, వెంకటేష్, రవి, గ్రామ యువత, పెద్దలు, ప్రజాప్రతినిధులు, ప్రముఖులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# గడపగడపకు కాంగ్రెస్ పార్టీ హామీల కరపత్రం

*కేతేపల్లి, ఆగస్టు 16, ప్రభాతవార్త:*

కేతేపల్లి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ హామీలు ప్రగతికి సోపానాలు అనే కరపత్రంతో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే గ్యారెంటీగా అమలు చేయబోయే పథకాలను కరపత్రం ఇంటింటికి చేరవేసే కార్యక్రమంలో భాగంగా గడపగడపకు తిరుగుతూ స్థానిక సమస్యలు తెలుసుకుంటూ కాంగ్రెస్ అధికారంలోకి రాగానే పరిష్కరిస్తామని హామీ ఇస్తూ కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ నకిరేకల్ నియోజకవర్గ ఇంచార్జి దైద రవీందర్ కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సింగిల్ విండో చైర్మన్ గార్లపాటి రవీందర్‌రెడ్డి, మైనార్టీ సెల్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ యండి యూసుఫ్ జానీ, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు బయ్య ముత్తయ్య యాదవ్, మాజీ వార్డు మెంబర్ బయ్య ముత్తమ్మ, మహిళా కాంగ్రెస్ మండల



అధ్యక్షురాలు నకిరేకంటి మంగమ్మ, మట్ట ఆనంద్, చిన్నప్ప, బొజప్ప, మట్టే భూదెమ్మ, కె. రామతెర, జట్టంగి సోమలింగమ్మ, ఇందిర, నాగమ్మ, ఎన్‌ఎస్‌యుఐ నకిరేకల్ నియోజకవర్గ ఇంచార్జి అల్లిఅంజన్ కుమార్ యాదవ్, మహిళా కాంగ్రెస్ నకిరేకల్ నియోజకవర్గ ఇంచార్జి దేవిక, మహిళా కాంగ్రెస్ నకిరేకల్ టౌన్ ఉపాధ్యక్షురాలు దీకొండ ధనమ్మ, వంటెపాక ప్రసాద్, యండి యూసుఫ్ తదితరులు పాల్గొన్నారు.

# బండ ప్రకాశ్ చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందకుంటున్న మేకల వెంకన్న

*గుర్రంపోడ్, ఆగస్టు 16, ప్రభాతవార్త:*



మండల పరిధిలో గల పాల్వాయి గ్రామంలో మత్స్య సహకార సంఘం చైర్మన్‌గా మేకల వెంకన్న ముదిరాజ్ ఎన్నికైనట్లు ధృవీకరణ పత్రాన్ని బుధవారం శాసనమండలి డిప్యూటి చైర్మన్ బండా ప్రకాశ్ ముదిరాజ్ చేతుల మీదుగా నియామక పత్రాన్ని తీసుకున్నారు. ఈ సందర్భంగా చైర్మన్ మేకల వెంకన్న ముదిరాజ్ మాట్లాడుతూ గ్రామంలోని సొసైటీ సభ్యులందరినీ కలుప కొని ప్రభుత్వం నుండి మత్స్యకారులకు రావలసిన సంక్షేమ పథ కాలను అందిండంతోపాటు సొసైటీ అభివృద్ధి పథంలోకి తీసుకెళ్తానన్నారు. తమ ఎన్నికకు సహకరించిన మత్స్య సొసైటి సభ్యులందరికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

# మృతుని కుటుంబానికి ఎమ్మెల్సీ పరామర్శ

*త్రిపురారం,16ఆగష్టు,ప్రభాతవార్త:*

మండలంలోని మర్రిగూడ గ్రామానికి చెందిన బిఆర్‌ఎస్ మండల నాయకులు బాల్తి శ్రీనివాస్ మేనమామ గందే సత్యనారాయణ బుధవారం అనా రోగ్యంతో మృతి చెందారు. ఆయన మృతదేహంపై ఎమ్మెల్సీ ఎంసి కోటిరెడ్డి పూలమాలవేసి నివాళులర్పించి,కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఆయన వెంట నాయకులు అనుముల అనంతరెడ్డి,బిట్టు శేఖర్, పెద్ద భిక్ష మయ్య, జానకిరాములు, ఎల్లయ్య, సత్యమయ్య, సైదయ్య, తదితరులు ఉన్నారు. అంతకుముందు నిడమనూరు ఏఎంసి చైర్మన్ మర్ల చంద్రారెడ్డి మృతుని కుటుంబాన్ని పరామర్శించి,కుటుంబ సభ్యులను ఓదార్చారు.






# ఏఐసిసి ప్రధాన కార్యదర్శి ముకుల్ వాస్నిక్‌ను కలిసిన పాశం నర్సిరెడ్డి

*నల్లగొండటౌన్ ఆగస్ట్ 16 ప్రభాతవార్త*




ఢిల్లీలో ఏఐసిసి కార్యాలయంలో జరిగిన స్వాతంత్ర దినోత్స వ వేడుకలలో పాల్గొన్న అనంతరం ఏఐసిసి ప్రధాన కార్యదర్శి, మాజీ కేంద్ర మంత్రి ముకుల్ వాస్నిక్‌ను కలిసినట్లు నల్లగొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధిపాశం నరేష్‌రెడ్డి బుధవారం విలేకరుల సమావేశంలో తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాహుల్ గాంధీ భారత్ జోడో పాదయాత్రతో క్షేత్రస్థాయిలో కాంగ్రెస్ పార్టీకి, రాహుల్ గాంధీకి ప్రజలలో ఆదరణ పెరిగిందనిగుర్తు చేయడం జరిగిందన్నారు. తెలంగాణలో జరగనున్న ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ప్రత్యేక దృష్టితో వ్యవహరించినట్లయితే బిఆర్ఎస్ పార్టీ అసమర్ధ, అవినీతి పాలనకు చరమగీతం పాడటం ఖాయమని అన్నారు. యువకులు, నిరుద్యోగులు, మేదావులు, కార్మికులు, ఉద్యోగ సంఘాల మద్దతు కూడగట్టి కాంగ్రెస్ పార్టీ విజయానికి పునాదులు వేయాలని ముకుల్ వాస్నిక్‌ను కోరడం జరిగిందని తెలిపారు. వివిధ వర్గాలవారికి కాంగ్రెస్ పార్టీలో సముచిత స్థానం కల్పించి వారి మద్దతుతో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి పథకాలు వేయాలని సూచించారు.

# బిఆర్‌ఎస్‌లోకి జోరుగా వలసలు

## . మూడోసారి బిఆర్‌ఎస్ గెలుపుఖాయం

## ...ఎమ్మెల్యే రవీంద్రకుమార్

*దేవరకొండ,16ఆగష్టు,ప్రభాతవార్త:*



అసెంబ్లీ ఎన్నికల్లో మూడోసారి బిఆర్ఎస్ గెలుపు ఖాయం అని దేవరకొండ శాసన సభ్యులు, నల్లగొండ జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షుడు రమావత్ రవీంద్రకుమార్ అన్నారు.బుధవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో చింతపల్లి మండలం హరిజనపురంకు చెందిన 100మంది ఎమ్మెల్యే రవీంద్రకుమార్ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరినవారికి ఆయన గులాబి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ చేస్తున్న అభివృద్ధిని చూసి పార్టీలో చేరుతున్నారని అన్నారు. కార్యకర్తలకు పార్టీ అండగా ఉంటుందని తెలిపారు. తెలంగాణలో ఎక్కడా లేనివిదంగా అభివృద్ధి పథకాలు అమలు అవుతు న్నాయని , ఆఘనత ముఖ్యమంత్రి కెసిఆర్‌కే దక్కిందని కొనియాడారు. దేశ ప్రజలు కెసిఆర్ నాయకత్వాన్ని కోరుకుటున్నారని అన్నారు. బిఆర్ఎస్ ప్రభు త్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను క్షేత్రస్థాయిలో ప్రజల్లోకి తీసుకెళ్ళేందుకు కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిచ్చారు.

# సెల్ టవర్‌ను నిలిపివేయాలి

*కొండమల్లేపల్లి, ఆగస్టు 16 ప్రభాతవార్త*

కొండమల్లేపల్లి మండల కేంద్రంలో గుమ్మడవెల్లి గ్రామపంచాయితీలో నూతనంగా ఏర్పాటు చేస్తున్న సెల్ టవర్‌ను నిలిపివేయాలని స్థానిక గ్రామ యువ కులు ఆందోళన చేపట్టారు. ఈసందర్భంగా సెల్ టవర్ల వల్ల వచ్చే రేడియేషన్ తోటి గర్భిణీ స్త్రీలకు చిన్న పిల్లలకు, ముసలి వాళ్లకు ఆరోగ్య సమస్యలు తలెత్తుతున్నాయి. ఈసెల్ టవర్ నివాసాల మధ్యన ఏర్పాటుకు అనుమతి ఇవ్వొద్దని గ్రామ సెక్రటరీ శ్రావణ్ కుమార్‌కు స్థానిక యువకులు వినతిపత్రాన్ని అందజేయడం జరిగింది. వినతిపత్రాన్ని అందజేసిన వారిలో బొడ్డుపల్లి అనిల్ కుమార్, పి.యాదయ్య, నరసింహ, లక్ష్మణ్ తదితర యువకులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ఓబిసి సెల్ నియోజకవర్గ ఉపాధ్యక్షునిగా నాగవెల్లి కృష్ణ

**వేములపల్లి, ఆగస్టు 16 ప్రభాతవార్త**

కాంగ్రెస్ పార్టీ మిర్యాలగూడ నియోజకవర్గ ఓబిసి సెల్ నియోజకవర్గ ఉపాధ్యక్షుడిగా వేములపల్లి మండల కేంద్రానికి చెందిన నాగవెల్లి కృష్ణ నియమితులయ్యారు. ఈమేరకు బుధవారం మిర్యాలగూడ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ మున్సిపాలిటీ ఫ్లోర్ లీడర్



బత్తుల లక్ష్మారెడ్డి కాంగ్రెస్ ఓబిసి సెల్ జిల్లా అధ్యక్షులు జిల్లేపల్లి పరమేష్ నియామకపత్రం అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ఓబిసి సెల్ రాష్ట్ర ఛైర్మన్ నూతి శ్రీకాంత్ గౌడ్ ఆదేశాల మేరకు మిర్యాలగూడ నియోజకవర్గ ఉపాధ్యక్షునిగా నాగవెల్లి కృష్ణను నియమించడం జరిగిందన్నారు. కాంగ్రెస్ ఓబిసి సెల్ కమిటీ శ్రేణులంతా పార్టీ పటిష్టత కోసం పనిచేయాలని సూచించారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావడంలో క్రియాశీలకంగా పనిచేయాలన్నారు. ఈకార్యక్రమంలో మిర్యాలగూడ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పొదిల శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు నూకల వేణుగోపాల్‌రెడ్డి, బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పోలగాని వెంకటేశ్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు రావు ఎల్లారెడ్డి, వేములపల్లి గ్రామపంచాయితీ మాజీ సర్పంచ్‌లు నాగవెల్లి మధు, రేగట్టె రవీందర్ రెడ్డి, మాజీ ఎంపిటిసి గంజి శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పుట్టల కృపయ్య, కాంగ్ గ్రామ శాఖ అధ్యక్షులు పుట్టల వెంకన్న, పల్లా వెంకన్న, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు దైదగిరి, నాయకులు మాతంగా చంటి, పల్లా అశోక్, పగడాల వెంకన్న, మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు షేక్ హాజీ, బ్లాక్ కాంగ్రెస్ కార్యదర్శి పేరెల్లి నాగేష్, పాండు, నాగు నాయక్ పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో గుర్తు తెలియని మహిళ దుర్మరణం

**వేములపల్లి, ఆగస్టు 16 ప్రభాతవార్త**

వేములపల్లి మండలం శెట్టిపాలెం క్రాస్ రోడ్డు వద్ద బుధవారం తెల్లవారుజామున జరిగిన రోడ్డు ప్రమాదంలో గుర్తు తెలియని మహిళ



దుర్మరణం పాలయ్యింది. వేములపల్లి ఎస్ఐ దాచేపల్లి విజయ్‌కుమార్ తెలిపిన ప్రకారం సంఘటన వివరాలు ఇలా ఉన్నాయి. బుధవారం ఉదయం 4గం.ల నుంచి 5గం.ల మధ్యలో మండల పరిధిలోని శెట్టిపాలెం గ్రామ శివారులో అద్దంకి నార్కెట్‌పల్లి జాతీయ రహదారిపై మిర్యాలగూడ నుంచి నల్లగొండ వైపు వెళ్తున్న రహదారి దాటుతుండగా జరిగిన ప్రమాదంలో గుర్తు తెలియని మహిళ దుర్మరణం చెందింది. మృతురాలి ముఖం గుర్తుపట్టలేని విధంగా ఉందని పోలీసులు తెలిపారు. మృతిచెందిన మహిళ వయస్సు సుమారు 30నుంచి 35 సంవత్సరాల లోపు ఉంటుందని, ఒంటిపై వంకాయ, ఎరుపు రంగు చీర, తెలుపు ఎరుపురంగు జాకెట్, నలుపు రంగు ముఖానికి కట్టుకొనే చున్ని ధరించి ఉందన్నారు. కుడిచేతి మీద శ్రీ, త్రిశూలం అని, పచ్చ బొమ్మ బొట్టు ఉందని, కుడిచేతికి ఉంగరంతోపాటు వేలికి వినాయకుని బొమ్మఉన్న ఉంగరం ఉందన్నారు. కాళ్లకు మెట్టెలు, పట్టీలు ఉన్నాయని మృతిచెందిన మహిళను ఎవరైనా గుర్తుపట్టినట్లయితే ఎస్ఐ: 8712670190, సిఐ: 8712670151లకు సమాచారం అందించాలన్నారు.

## ఎంజెఎఫ్ మండల అధ్యక్షునిగా శ్రావణ్‌కుమార్

**చౌటుప్పల్, ఆగస్టు 16 ప్రభాతవార్త**

చౌటుప్పల్ మండల ఎంజెఎఫ్ మండల అధ్యక్షునిగా కొండమడుగు శ్రావణ్‌కుమార్ నియమితులయ్యారు. ఈ మేరకు బుధవారం స్థానిక



అంబేద్కర్ భవన్‌లో జరిగిన సమావేశంలో ఆ సంఘం జిల్లా ఇంచార్జీ ఊదరి శ్యామ్‌సుందర్ పాల్గొని నియామక పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ ఉపాధ్యక్షులుగా కె.వి, ప్రధాన కార్యదర్శిగా ఆరుట్ల లింగస్వామి, కార్యదర్శిగా రాజ్‌కుమార్, సభ్యులుగా బొమ్మ మల్లేశం, ఊదరి మహేష్, ఊదరి స్వామినాథం, ఊదరి శ్రీనివాస్, ఊదరి శంకర్, ఊదరి రాజ్ తదితరులు ఎన్నికయ్యారు.

## నేతాజీ యువజన సంఘం అధ్యక్షునిగా శ్యామ్‌సుందర్

**చౌటుప్పల్, ఆగస్టు 16 ప్రభాతవార్త**

చౌటుప్పల్ మండలం దండుమల్కాపురం గ్రామంలోని నేతాజీ యువజన సంఘం సమావేశం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షునిగా దేశ శ్యామ్‌సుందర్, ఉపాధ్యక్షులుగా రాచర్ల ఈశ్వర్, ప్రధాన కార్యదర్శిగా ముదిగొండ మహేష్, కార్యవర్గ సభ్యులుగా ఎండబెట్ల మహేష్, కంచర్ల మధుసూదన్‌రెడ్డి, డి.రాజేష్, దిలీప్, వెంకటేశం, నరేష్, శివకృష్ణలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సమావేశంలో మాజీ సర్పంచు పబ్బు రాజుగౌడ్, మాజీ అధ్యక్షులు మునకుంట్ల నర్సింహాగౌడ్, బుర్ర ముత్యాలు, బొంతల రఘుపతి, మెగిలి మహేందర్, ఈదుల ఐలయ్య, మస్తాన్‌బాబు, పిల్లి ఎర్రయ్య, శ్రీకాంత్‌రెడ్డి, మురళి, యాదగిరి, శ్రీకాంత్, గిరివర్ధన్, ఇంద్రసేన, యువరాజు తదితరులున్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

**బీబీనగర్, ఆగస్టు 16 ప్రభాతవార్త**

బీబీనగర్ మండలం కొండమడుగు గ్రామానికి చెందిన కనకబోయిన నరసింహా అనారోగ్యంతో మృతి చెందాడు. మృతుడి కుటుంబాన్ని ఆదుకోవాలన్న లక్ష్యంతో వైస్ ఎంపిపి వాకిటి గణేష్‌రెడ్డి బుధవారం ఆ కుటుంబాన్ని పరామర్శించి సొంత నిధులతో సమకూర్చిన నడగును అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు బత్తుల శ్రీనివాస్‌గౌడ్, సీనియర్ నాయకులు వాకిటి చంద్రశేఖర్‌రెడ్డి, మాజీ అధ్యక్షులు కడెం జంగయ్య, ఆరుముళ్ల రమేష్, ఎస్ఎంసి చైర్మన్ కనకబోయిన రాజమల్లేశం, బిసి సెల్ మండల ప్రధాన కార్యదర్శి దూసరి మహేష్, శ్యామల లక్ష్మారెడ్డి, వగల్లను శ్రీనివాస్, దేశం అశోక్, గండ్ల బాలరాజు, కడెం కిరణ్, యర్కల వేణుగౌడ్, ఉప్పల రాజు, కుతాడి బాలు తదితరులున్నారు.



## ఘనంగా పల్లె జంగారెడ్డి 3వ వర్ధంతి వేడుకలు

**సంస్థాన్‌నారాయణపురం, ఆగస్టు 16 ప్రభాతవార్త**

స్వాతంత్ర్య సమరయోధులు పల్లె జంగారెడ్డి ఆశయ సాధన కోసం పాటుపడాలని సిపిఐ నియోజవకర్గ ఇంచార్జీ నెల్లికంటి సత్యం పిలుపునిచ్చారు. లింగవారిగూడెంలో పల్లె జంగారెడ్డి 3వ వర్ధంతి వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఆయన స్మారక స్థూపం వద్ద పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్నతనం నుంచే జంగారెడ్డి తెలంగాణ సాయుధ పోరాటంలో క్రియాశీలకంగా పాల్గొనడంతో పాటు చనిపోయేంత వరకు ఈ ప్రాంత ప్రజల సమస్యలపై ఉద్యమాలను నిర్వహించాడన్నారు. సర్వేల్ గ్రామ ఇంచార్జీ సర్పంచుగా, రైతు సంఘం నాయుడికి ఈ ప్రాంతానికి చేసిన సేవలను ప్రస్తుతించారు. ఆయన ఆశయ సాధన కోసం పాటుపడాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బచ్చనగోని గాలయ్య, కురుమిద్దె శ్రీనివాస్, ముత్యాల యాదిరెడ్డి, దుబ్బాక భాస్కర్, పల్లె శేఖర్‌రెడ్డి, దేశిడి నరేందర్‌రెడ్డి, చిలువేరు అంజయ్య, కలకొండ సంజీవ, సుర్వి నర్సింహా, మంచాల జంగయ్య, కొండూరు వెంకటేశం, ముత్యాల అంజయ్య, తోకల రామిరెడ్డి, మంచాల సైదులు, పల్లె సరళ, బద్దుల పెంటయ్య యాదవ్, కుటుంబ సభ్యులు పల్లె దయా






## పారిశుధ్య సమస్యలు పరిష్కరించాలి

**నకిరేకల్,ఆగస్టు 16 ప్రభాతవార్త :**

పాలెం గ్రామంలో పారిశుధ్య సమస్యలను త్వరగా పరిష్కరించాలని నకిరేకల్ ఎంపిపి బచ్చుపల్లి శ్రీదేవిగంగాధర్‌రావు అన్నారు. నకిరేకల్





మండలం పాలెం గ్రామంలోని అంగన్‌వాడి కేంద్రం, ప్రాథమిక పాఠశాలలు, పల్లె ప్రకృతి వనంను బుధవారం ఆమె తనిఖీ చేశారు. ఈ సందర్భంగా గ్రామంలో పర్యటించి ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా గ్రామంలో సమస్యలు పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మల్లారెడ్డి, పంచాయతి కార్యదర్శి శ్వేత, ఫీల్డ్ అసిస్టెంట్ శ్రీనివాస్, శివ, గీతారాణి, రామకృష్ణ, సునిత, మంగమ్మ, అశోక్‌రెడ్డి, లింగారెడ్డి, నాగయ్య, గోవర్ధన్, సంతోష్, లెనిన్, నరేష్ ఉదయ్ తదితరులు ఉన్నారు.

## ఉచిత వైద్య శిభిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**నకిరేకల్,ఆగస్టు 16 ప్రభాతవార్త :**

లేబర్ కార్డు ఉన్నవారికి ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిభిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని చందుపట్ల ఎంపిటిసి ఇమడపాక లక్ష్మి వెంకన్న



అన్నారు. నకిరేకల్ మండలం చందుపట్ల గ్రామంలో జిల్లా లేబర్ డిపార్ట్‌మెంట్ ఆదేశాల ప్రకారం సిఎస్‌సి హెల్త్ సెంటర్ ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా హెల్త్ స్కానింగ్ క్యాంప్‌లో పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వం లేబర్ కార్డు ఉన్న వారికి 18 రకాల వైద్య పరీక్షలను ఉచితంగా నిర్వహిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మహేష్, జిల్లా కోఆర్డినేటర్ చిరుమర్తి శ్రీనయ్య, బందరు శంకరయ్య, పసునూరి లక్ష్మి సైదులు, కొల్లు నర్సయ్య, ఆలకుంట్ల యాదగిరి, అంబటి ఎల్లేష్, మట్టయ్య, పుట్ట రాములు తదితరులు ఉన్నారు.

# కోమటిరెడ్డి సొంత ఖర్చుతో చెర్వుపల్లి-తిప్పర్తి రోడ్డు మరమ్మత్తు పనులు

మాడ్గులపల్లి, ఆగస్టు 16 ప్రభాతవార్త : మాడ్గులపల్లి మండలం చెర్వుపల్లి గ్రామం నుంచి తిప్పర్తికి వెళ్లే రోడ్డు అధ్వాన్నంగా ఉండటంతో రోడ్డు మరమ్మత్తు చేయించాలని స్థానిక జడ్పిటిసి పుల్లెంల సైదులు, వడ్డే సైదిరెడ్డి, నాగిరెడ్డిలు మాజీ మంత్రి భువనగిరి పార్లమెంటు సభ్యుడు కోమటిరెడ్డి వెంకటరెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన కోమటిరెడ్డి వెంకటరెడ్డి వెంటనే రోడ్డు మరమ్మత్తు పనులు ప్రారంభించి సకాలంలో పూర్తి చేయాలని జడ్పిటిసి పుల్లెంల సైదులును కోరారు. కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఆదేశాల మేరకు వడ్డే సైదిరెడ్డి నాగిరెడ్డిలతో కలిసి బుధవారం చెర్వుపల్లి గ్రామం నుంచి తిప్పర్తికి వెళ్లే రోడ్డుకు ఇరువైపులా కంప చెట్లు తొలగించి గుంతలు పూడ్చే పనులను ప్రారంభించారు. ఈసందర్భంగా జడ్పిటిసి సైదులు మాట్లాడుతూ చెర్వుపల్లి గ్రామానికి చెందిన రైతులు, గ్రామస్తులతో పాటు ఈరోడ్డు నుంచి రాకపోకలు సాగించే ప్రయాణికుల ఇబ్బందులు పడుతున్న విషయం తెలుసుకున్న భువనగిరి పార్లమెంటు సభ్యులు కోమటిరెడ్డి



వెంకటరెడ్డి తక్షణమే స్పందించి తన సొంత డబ్బులతో రోడ్డు మరమ్మత్తులు చేయించడం అభినందనీయమన్నారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎరుకల వెంకన్న, సాయిలు, సతీష్ రెడ్డి, లింగారెడ్డి, కంకణాల నాగిరెడ్డి, మోహన్, రైతులు పాల్గొన్నారు.

# తెలంగాణలో ఆధునిక దోభిఘాట్లు దేశానికే ఆదర్శం

- ఉమ్మడి జిల్లాలో 19చోట్ల దోభిఘాట్లు టెండర్లు పూర్తి
- ప్రభుత్వ సంస్థలలో బట్టలుతికే పని విధానాలు త్వరలోనే
- ఎంబిసి జాతీయ కన్వీనర్ కొండూరు సత్యనారాయణ వెల్లడి

నల్లగొండటౌన్ ఆగస్ట్ 16 ప్రభాతవార్త : తెలంగాణ స్వరాష్ట్రంలో దేశంలో ఎక్కడ లేని విధంగా 100శాతం సబ్సిడితో ఒక్కొ ఆధునిక దోపిఘాట్ రూ.2 క్లోట్లతో ప్రభుత్వం మున్సిపల్ శాఖ ద్వారా నిర్మించడం దేశానికే ఆదర్శమని ఎంబిసి జాతీయ కన్వీనర్, సమితి రాష్ట్ర ఛీఫ్ అడ్వయిజర్ కొండూరు సత్యనారాయణ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలో జరిగిన ఆధునిక దోపిఘాట్ల నిర్మాణ సమావేశంలో ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. తెలంగాణలోని ప్రతి మున్సిపల్, పట్టణాలు, కార్పో రేషన్లలో 141 చోట్ల రూ.2కోట్ల చొప్పున రాష్ట్ర మున్సిపల్‌శాఖ తరపున నిధులు రాష్ట్ర మంత్రి కెటిఆర్ మంజూరు చేశారని అందులో ఉమ్మడి నల్లగొండ జిల్లాలోనే 19 పట్టణ ప్రాంతాలకు రూ.38 కోట్లు జగదీష్‌రెడ్డి సహకారంతో మంజూరై టెండర్లు పూర్తయ్యాయని పేర్కొన్నారు. అందులో మూడుచోట్ల పనులు ప్రారంభించామని అన్నారు. ఇట్టి అవకాశాన్ని రజకులు సది్వినియోగం



చేసుకోవాలని కోరారు. 8 ప్రభుత్వ సంస్థలలో బట్టలుతికే పనిని రజక సొసైటిలకు ఇవ్వాలని సిఎం కెసిఆర్ నిర్ణయంతో 103 జివో ద్వారా రాష్ట్ర బిసి సంక్షేమశాఖ ఉత్తర్వులు జారీ జరిగాయని అన్నారు. రజక సంఘాల జిల్లా అధ్యక్షులు చిలకరాజు చెన్నయ్య అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో రజక సంఘాల జిల్లా కన్వీనర్ గిల్ల సైదులు, అంజయ్య, చిలకరాజు సతీష్, లకటాపురం వెంకటేశ్వర్లు, భూపతిరాజు యాదమ్మ, భీమనపల్లి నగేష్, చింతల వెంకన్న, గోలి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు దుర్వ్యసనాల బారిన పడొద్దు : ఎస్ఐ పరమేష్



నేరేడుచర్లటౌన్ ఆగస్ట్ 16 ప్రభాతవార్త : విద్యార్థినీ విద్యార్థులు దుర్వ్యసనాల బారిన పడి ఉజ్వల భవిష్యత్‌ను కోల్పోవద్దని నేరేడుచర్ల ఎస్ఐ పరమేష్ పిలు పునిచ్చారు. ఆయన బుధవారం స్థానిక శ్రీవాణి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ప్రభుత్వ జూనియర్ కళాశాల, స్పందన జూనియర్ కళాశాల విద్యార్థినీ విద్యార్థులకు నిర్వహించిన షీ టీమ్స్, సైబర్ నేరాలపై అవగాహన సదస్సులో మాట్లాడుతూ సెల్‌ఫోన్ అతిగా ఉపయోగించడం వలన కలిగే నష్టాలను వివరించారు. మహిళలు, పిల్లల భద్రత గురించి అవగాహన కల్పించారు. అనంతరం పోలీస్ కళాబృందం చేత షీ టీమ్స్, మహిళల భద్రత, రక్షణ, 100 డయల్ గురించి, సోషల్ మీడియా, ఓటిపి ఫ్రాడ్స్, సైబర్ నేరాల గురించి భరోసా సెంటర్ గురించి, టోల్ ఫ్రీ నెంబర్ 1930 గురించి, సెల్‌ఫోన్‌ల వలన కలిగే అనర్థాల గురించి, విద్యార్థులు చెడు వ్యసనాల బారినపడకుండా తీసుకోవలసిన జాగ్రత్తల గురించి



ఆటపాటల ద్వారా పాఠశాల విద్యార్థినీ విద్యార్థులకు ఆకట్టుకునే విధంగా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట షీ టీం హెడ్ కానిస్టేబుల్ జాఫర్, భరోసా సెంటర్ మౌనిక కిరణ్మయి, పోలీస్ సిబ్బంది, కానిస్టేబుల్ రవీందర్, శ్రీవాణి హైస్కూల్ ప్రిన్సిపల్ సీతారాంరెడ్డి, ప్రభుత్వ జూనియర్ కాలేజీ ప్రిన్సిపల్ రుద్రంగి రవి, స్పందన జూనియర్ కాలేజీ ప్రిన్సిపల్ ప్రవీణ్‌రెడ్డి, పోలీస్ కళాబృందం ఇంఛార్జ్ యల్లయ్య, గోపయ్య, కృష్ణ, నాగార్జున, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న గృహలక్ష్మి ధరఖాస్తుల పరిశీలన

మొదటి పేజీ తరువాయి

అధికంగా తుంగతుర్తి నియోజకవర్గం నుండి 15,072 ధరఖాస్తులు వచ్చాయి. ఆయా మండల తహసీల్దార్ కార్యాలయాల్లో ధరఖాస్తులు చేసుకోగా అధికారులు విచారణ చేపట్టారు. జిల్లాలో కోదాడ, హుజూర్‌నగర్, సూర్యాపేట, తుంగతుర్తి నియోజకవర్గాలు ఉన్నాయి. ఒక్కొక్క నియోజకవర్గానికి 3 వేల ఇళ్ల చొప్పున 12 వేల ఇళ్లు మంజూరయ్యాయి. వచ్చిన ధరఖాస్తులను అధికారులు క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు. ఈ నెల 20 వరకు ధరఖాస్తులను పరిశీలించి అర్హులను గుర్తిస్తారు. నియోజకవర్గానికి ఒక నోడల్ అధికారిని, ఒక్కొక్క మండలానికి వెరిఫికేషన్ అధికారిని నియమించారు. పరిశీలన పూర్తి అవగానే కేటాయించిన ఇళ్ల ప్రకారం ఇళ్లు మంజూరు చేయనున్నారు. ప్రభుత్వం ముందుగానే ఇళ్ల మంజూరులో రిజర్వేషన్లు పాటి ంచిన సంగతి తెలిసిందే. బిసిలకు 50 శాతం, ఎస్సీలకు 20 శాతం, ఎస్టీలకు 10 శాతం, దివ్యాంగులకు 5 శాతం ఇళ్లను కేటాయించేలా నిర్ణయించారు. మూడు విడతలుగా లబ్ధిదారులకు ఆర్థిక సహాయం అందనుంది. విడతకు లక్ష రూపాయల చొప్పున మూడు విడతల్లో లబ్ధిదారులు ఇళ్ల నిర్మాణం పూర్తి గావించి ఆర్థిక సహాయం పొ ందవచ్చు. ప్రభుత్వం గృహలక్ష్మి పథకం నిరంతరం కొనసాగే ప్రక్రియగా పేర్కొన్న సంగతి తెలిసిందే. సూర్యాపేట జిల్లాలో ఈ నెల 12 వరకు ధరఖాస్తులను స్వీకరించారు. ఈ నెల 25 నుండి తొలి విడత ఆర్థిక సహాయం అందించేందుకు అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. ధరఖాస్తుల గడువును మాత్రం ప్రభుత్వ ం పొడిగించలేదు. వివిధ రాజకీయ పక్షాల నాయకులు ధరఖాస్తుల గడువును పొడిగించాలని డిమాండ్ చేసినప్పటికీ నిరంతరం కొనసాగే పథకమని ప్రభుత్వం పేర్కొందే తప్ప ధరఖాస్తుల గడువును మాత్రం పెంచలేదు. కొందరు మాత్రం తహసీల్దార్ కార్యాలయాల నుండి ధరఖాస్తులను తీసుకోవడంలో జాప్యం జరగడంతో గృహలక్ష్మి పథకానికి దూరమయ్యారు. ధరఖాస్తులు చేసి ఉంటే కనీసం రెండవ విడతలోనైనా ఇళ్లు మంజూరయ్యే అవకాశం కలిగేది. ప్రస్తుతం సదరు అవకాశాన్ని కోల్పోయారు. అర్హత ఉండి కూడా ధరఖాస్తులు చేసుకోలేకపో యామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి గడువును పెంచితే అర్హులైన మరి కొందరు ధరఖాస్తులు చేసుకుని గృహలక్ష్మి పథకం కింద ఇళ్లను నిర్మించుకునే అవకాశం కలుగుతుంది. లేని పక్షంలో ప్రభుత్వం పేర్కొన్న ప్రకారం స్వంత ఇంటి కల నెరవేరని పరిస్థితి ఏర్పడుతుంది. ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో ప్రభుత్వం గడువు పెంపు విషయంలో పునరాలోచన చేయాల్సిన విషయం ఎంతైనా ఉందని పలు రాజకీయ పక్షాల నాయకులు అంటున్నారు. ఈ నెల 20న ముఖ్యమంత్రి కెసిఆర్ సూర్యాపేటకు వస్తున్నందున గడువు పెంపుకు విన్నవించేందుకు పలు రాజకీయ పార్టీల నాయకులు సమాయాత్తమవుతున్నారు.

# హుజూర్‌నగర్‌లో కార్డన్ సెర్చ్ ..

- 46 ద్విచక్ర వాహనాలు, ఒక ఆటో సీజ్



హుజూర్‌నగర్‌టౌన్ ఆగస్ట్ 16 ప్రభాతవార్త : హుజూర్‌నగర్‌లోని అంబేద్కర్ కాలనీలో బుధవారం కార్డన్ సెర్చ్ సిఐ రామలింగారెడ్డి ఆధ్వర్యంలో తనిఖీలు నిర్వహించారు. ఈ కార్డన్ సెర్చ్‌లో సరైన పత్రాలు లేని 46 ద్విచక్ర వాహనాలు, ఒక ఆటోను పట్టుబడి చేసినట్లు సిఐ తెలిపారు. అనంతరం ఆయన ప్రజలకు సైబర్ క్రైమ్ గురించి, గంజాయి, మాదక ద్రవ్యాల వలన జరిగే అనర్థాల గురించి వివరించారు. యువత చెడు వ్యసనాలకు గురికాకుండా ఉండాలని, ఎవరైనా అనుమానితులు అనిపిస్తే వారి వివరాలను పోలీసులకు తెలపాలని ప్రజలను కోరారు. ఈ కార్డన్ సెర్చ్‌లో 7 మండలాల నుంచి 7గురు ఎస్ఐలు, 55 మంది సిబ్బంది పాల్గొన్నారు.

# ఓటు ప్రాముఖ్యతపై ప్రణాళికాబద్ధంగా ప్రచారం నిర్వహించాలి

- అసెంబ్లీ నియోజకవర్గాల్లో 5కె రన్ చేపట్టాలి
- అర్హులందరికీ ఓటు హక్కు కల్పించాలి
- రాష్ట్ర జాయింట్ ప్రధాన ఎన్నికల అధికారి సర్ఫరాజ్ అహ్మద్



ప్రభాతవార్త, సూర్యాపేట : ఓటు ప్రాముఖ్యతపై ప్రణాళికాబద్ధంగా ప్రచారం నిర్వహించాలని, ఈ నెల 19న అసెంబ్లీ నియోజకవర్గాలలో 5కె రన్ నిర్వహించాలని, ఈ నెల 15 నాటికి మంజూరు చేసిన ఓటర్ కార్డులు వెంటనే ముద్రించి పంపిణీ చేయాలని, అర్హులైన వారందరికీ ఓటు హక్కు కల్పించాలని రాష్ట్ర జాయింట్ ఎన్నికల ప్రధాన అధికారి సర్ఫరాజ్ అహ్మద్ అన్నారు. బుధవారం హైద్రాబాద్ నుండి రాష్ట్ర స్థాయి అధికారులతో శాసనసభకు జరిగే సాధారణ ఎన్నికల్లో భాగంగా జిల్లా ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడారు. అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో ఓటర్ టర్నవుట్ పెరిగే దిశగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, ఎన్నికల కమీషన్ సందేశాన్ని ప్రజల్లో విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు. పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో పరిస్థితులకు అనుగుణంగా ప్రచారం నిర్వహించాలన్నారు. జిల్లాల్లోని విద్యా సంస్థల్లో ప్రత్యేక ఎలక్ట్రోరల్ క్లబ్స్ ఏర్పాటు చేయాలని, 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించాలని సూచించారు. నూతన మహిళా ఓటర్ల నమోదు విస్తృతంగా జరిగేలా చూడాలన్నారు. బూత్‌ల వారీగా ఓటర్ల జాబితాలో లింగ నిష్పత్తిని గమనించి తక్కువగా ఉన్న ప్రాంతాలపై దృష్టిసారించాలన్నారు. జిల్లాలో మూడవ జెండర్ ఓటర్ నమోదుపై ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. రెండవ విడత ఓటర్ జాబితా సవరణలో భాగంగా డ్రాఫ్ట్ ఓటర్ జాబితా విడుదల చేసే ముందు పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించి రెండవ ఓటర్ సవరణ షెడ్యూల్‌పై సమాచారం అందజేసి ఆగస్టు 21న విడుదల చేస్తామని తెలియజేయాలన్నారు. సెప్టెంబర్ 19లోపు అభ్యంతరాలు, నూతన ఓటర్ నమోదు ధరఖాస్తులు స్వీకరించనున్నట్లు తెలిపారు. కలెక్టర్ ఎస్. వెంకట్రావ్ మాట్లాడుతూ జిల్లాలో స్వీప్ యాక్టివిటీస్ నిర్వహిస్తున్నామని తెలిపారు. 5కె రన్, బైక్ ర్యాలీ, ఆశా వర్కర్లు, అంగన్‌వాడీలు ఇంటింటి ప్రచారం చేస్తూ ఓటు విలువ ప్రాధాన్యతను వివరిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ నెల 21 నుండి 30వ తేదీ వరకు ఎన్నికల పాఠశాల కార్యక్రమం నిర్వహిస్తున్నామని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్వీప్ నోడల్ అధికారి రామారావునాయక్, ఎన్నికల నోడల్ అధికారులు వెంకటేశ్వర్లు, రాంపతి, శ్రీధర్, రమేష్‌కుమార్, వెంకటరెడ్డి, జ్యోతి పద్మ, శంకర్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుండి శ్రావణ మాసం ప్రారంభం



**చండూరు,16ఆగష్టు, ప్రభాతవార్త :** దక్షిణాయనంలో విశిష్టమైన మాసాల్లో శ్రావణమాసం ఒకటి. ఈ మాసంలో ప్రతి ఇల్లు ఆలయాన్ని తలపిస్తుంది.శ్రావణ మాసంలో ఎలాంటి కార్యానికైనా ఎంతో పవిత్రత ఉంటుంది. అంతే కాకుండా ఈ నెలలో ఎన్నో మంచిరోజులు, విశిష్టపండుగలు రానున్నాయి. సనాతన ధర్మంలో(హిందూ) చంద్రమానం ప్రకారం చంద్రమానం ప్రకారం మనకున్న 12మాసాల్లో ఐదవది ఎంతో పవిత్రత కలిగినటువంటిది శ్రావణమాసం. ఈ నెలలో పౌర్ణమినాడు చంద్రుడు శ్రావణనక్షత్రంలో సంచరించడం వల్ల ఈ మాసానికి శ్రావనమాసంగా పేరు వచ్చింది. వర్షఋతువు ప్రారంభం అవుతుంది. త్రిమూర్తుల్లో స్థితి కారుడు దుష్ట శిక్షకుడు,శిష్ట రక్షకుడు అయిన మహావిష్ణువుకు ఆయన దేవేరి మహాలక్ష్మికి అత్యంత ప్రీతికరమైన మాసం శ్రావణమాసం చెప్పుకుంటారు. వివిద రకాల పూజలు, వ్రతాలు ఆచరించడం వల్ల విశేష ఫలితాలు ప్రసాదించే దివ్యమాసంగా పెద్దలు చెబుతారు. అటువంటి శ్రావణమాసం మహావిష్ణువు పూజకు ఎంతో ఉత్కృష్టమైనది.అంతేకాకుండా ఈ మాసంలో చేసే దైవకార్యాలకు ఎంతోశక్తి ఉంటుందని వేద పురాణాలు చెబుతున్నాయి. ఈమాసంలో మహిళలు వరలక్ష్మి వత్రం, మంగళగౌరీవ్రతాలను ఎంతో భకినత శ్రద్ధలతో ఆచరిస్తారు. అంతేకాకుండా శుక్లపక్షపౌర్ణమి రాఖీ పౌర్ణమిగా జరుపుకునే పండుగ సోదరసోదరీ బంధానికి ప్రతీకగా రక్షాబంధనం జరుపు కుంటాం. ఇవే కాకుండా కృష్ణ పాఢ్యమి, హయగ్రీవ జయంతి, కృష్ణపక్ష విదియ, రాఘువేంద్రస్వామి ఆరాధనవంటి ముఖ్య రోజులు వచ్చేవి శ్రావణ మాసంలోనే. కృష్ణాష్టమి, పోలాలమవాస్య, గోవులను పూజించడం వంటివి సైతంఈ నెలలో రావడం ప్రత్యేకత.ఎన్నో విశిష్టతలను సొంతం చేసుకున్న ఈ నెలలో చేయాల్సిన విధులు, పూజలు, వ్రతాలు, నియమాలు ఆచరిస్తే సకల సౌభాగ్యాలు కలుగతాయిని వేదపండితులు చెబుతున్నారు.

**శివారాధనకు ఎంతో విశిష్టత:**

ఈ మాసం శివ పూజకు ఎంతో విశిష్టమైనది ముఖ్యంగా భగవదారాధనలో శివ కేశవ బేధం లేకుండా పూజించడానికి విశేషమైనది. ఈనెలలో చేసే ఏ చిన్న దైవకార్యమైనా కొన్నివేల రెట్లు శుభ ఫలితాన్ని ఇస్తుందని ప్రతీతి.

# ఓటు ప్రాముఖ్యతపై ప్రణాళిక బద్ధంగా ప్రచారం నిర్వహించాలి

రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి సర్ఫరాజ్ అహ్మద్




**భువనగిరి ప్రభాతవార్త :** ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కు వినియోగించుకునేలా ఓటు ప్రాముఖ్యతపై ప్రణాళికాబద్ధంగా ప్రచారం నిర్వహించాలని రాష్ట్ర జాయింట్ ఎన్నికల ప్రధాన అధికారి సర్ఫరాజ్ అహ్మద్ జిల్లా కలెక్టర్లకు సూచించారు. బుధవారం రాష్ట్ర జాయింట్ ప్రధాన ఎన్నికల అధికారి సర్ఫరాజ్ అహ్మద్ రాష్ట్ర స్థాయి అధికారులతో కలిసి రాష్ట్ర శాసనసభకు జరగబోయే సాధారణ ఎన్నికలపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల నిర్వహణ సమీపిస్తున్న నేపధ్యంలో అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో ఓటరు టర్న్ అవుట్ పెరిగే దిశగా అవగాహన కార్యక్రమాల నిర్వహణకు ప్రణాళికాబద్దంగా చర్యలు తీసుకోవాలని, ప్రజల్లోకి ఎన్నికల కమిషన్ సందేశం విస్తృతంగా వెళ్లే విధంగా వినూత్న రీతిలో ప్రచారం చేయాలని అన్నారు. ప్రపతి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో ఓటరు టర్న్ అవుట్ పెంచేందుకు అనుసరించే వ్యూహం, చేపట్టే కార్యక్రమాలపై నివేదిక సమర్పించాలని అన్నారు. పట్టణ ప్రాంతాల్లో సామాజిక మాధ్యమాల్లో విస్తృతప్రచారం కల్పించాలని, గ్రామీణ ప్రాంతాల్లో స్థానిక పరిస్థితులకు అనుగుణంగా ప్రచారం చేపట్టాలని అన్నారు. జిల్లాలో ఉన్న విద్యా సంస్థలలో ప్రత్యేక ఎలక్టోరల్ క్లబ్ ఏర్పాటు చేయాలని, ఓటరు ప్రాముఖ్యతపై విస్తృత ప్రచారం కల్పించాలని 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు వినియోగించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. నూతన ఓటరు నమోదు అంశంలో లింగ నిష్పత్తిపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, నూతన మహిళా ఓటర్ల నమోదు విస్తృతంగా జరిగేలా చూడాలని, ప్రనతి పోలింగ్ బూత్ వారిగా ఓటరు జాబితాలో లింగ నిష్పత్తి గమనించి తక్కువ ఉన్న ప్రాంతాలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని అన్నారు. జిల్లాలో నూతనంగా మంజూరు చేసిన ఓటర్లకు ఓటర్ గుర్తింపు కార్డులు ముద్రించి అందించాలని అన్నారు. జిల్లాలో నూతనంగా మంజూరు చేసిన ఓటర్లు, ముద్రించిన ఓటర్ గుర్తింపు కార్డులు, పంపిణీపై జిల్లా ఎన్నికల అధికారులు దృష్టి సారించాలని, ఆగస్టు 15 నాటికి మంజూరు చేసిన ఓటరు గుర్తింపు కార్డులు త్వరగా ముద్రణ అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని, ఎన్నికల కమిషన్ నిర్దేశించిన ప్రింటర్‌లతో సమన్వయం చేసుకొని త్వరగా పంపిణీ చేసేలా చూడాలని అన్నారు. జిల్లాలో మూడవ జెండర్ ఓటరు నమోదుపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. రెండవ విడత ఓటర్ జాబితా సవరణలో భాగంగా డ్రాఫ్ట్ ఓటరు జాబితా విడుదల కంటే ముందు రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించాలని, రెండవ ఓటరు సవరణ షెడ్యూలుపై సమాచారం అందించాలని తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి, జిల్లా రెవెన్యూ అడిషనల్ కలెక్టర్ భాస్కరరావు, భువనగిరి రెవెన్యూ డివిజనల్ అధికారి అమరేందర్, భువనగిరి మున్సిపల్ కమిషనర్ నాగిరెడ్డి, జిల్లా కలెక్టరేట్ ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ నాగేశ్వరాచారి, డిప్యూటీ తహసిల్దార్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# నాకు ముఖ్యమంత్రి పదవి వద్దు, మంత్రి పదవి వద్దు బతుకు తెలంగాణ కావాలి

– కాంట్రాక్టర్లు రియాల్టర్లు పార్టీ నుండి వెళ్లిపోవచ్చు ..

పార్టీకి నష్టం ఏమీ లేదు

– ముఖ్యకార్యకర్తలు సన్నాహక సమావేశంలో

కోమటిరెడ్డి వెంకటరెడ్డి సంచలన వ్యాఖ్యలు



**భువనగిరి ప్రభాతవార్త :** తన 30 ఏళ్ల రాజకీయ జీవితంలో కాంగ్రెస్ పార్టీలో అన్ని పదవులు అనుభవించానని, తెలంగాణ కోసం మంత్రి పదవిని వదులుకున్న అని, రాష్ట్రం కోసం యువకులు బలిదానాలు చేసుకుంటున్నారని తెలంగాణ ఇవ్వాల్సిందేనని అధిష్టానాన్ని ఒప్పించి సాధించామని, ఇక నాకు కావాల్సింది బతుకు తెలంగాణనే .. ముఖ్యమంత్రి, మంత్రి, ఎమ్మెల్యే పదవులు కాదని భువనగిరి ఎంపీ రాష్ట్ర కాంగ్రెస్ స్టార్ క్యాంపెనర్ కోమటిరెడ్డి వెంకటరెడ్డి స్పష్టం చేశారు. బుధవారం భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గంలోని పార్టీ ముఖ్య నాయకుల సన్నాహక సమావేశం యాదాద్రి భువనగిరి జిల్లా డిసిసి అధ్యక్షులు సంజీవరేఎడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి పార్లమెంట్ ఎన్నికల అబ్జర్వర్ కర్ణాటక ఎమ్మెల్యే మాలే శ్రీనివాస్ ముఖ్యఅతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ.. కన్యాకుమారి నుంచి కాశ్మీర్ వరకు జోడోయాత్ర నిర్వహించి ప్రజల కష్ట సుఖాలను తెలుసుకున్న నాయకుడు రాహుల్ గాంధీని ప్రధానమంత్రి చేయడం తెలంగాణ ఇచ్చిన సోనియా గాంధీకి రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకువచ్చి బహుమతిగా ఇవ్వడమే మన అందరి లక్ష్యమని అన్నారు. ప్రతి పార్లమెంటు పరిధిలో రెండు సీట్లు ఖచ్చితంగా బీసీలకు ఇవ్వాలని సోనియా, రాహుల్ గాంధీలకు స్పష్టం చేయడం జరిగిందన్నారు. బీసలకు న్యాయం చేసే పార్టీ ఈ దేశంలో ఒక కాంగ్రెస్‌నే అని అన్నారు. కొంత మంది బీసీలు టికెట్ అడిగితే భరించలేక పార్టీని వదిలి రియల్ ఎస్టేట్ దందాలు, వ్యాపారాలు చేసుకోవడానికి అధికార పార్టీలోకి వెళ్లిపోయారని అన్నారు. పార్టీ నుండి వెళ్లిపోయేవారు వెళ్లిపోక పోతూ పోతూ కోమటిరెడ్డి వెంకటరెడ్డి బీసీలను రెచ్చగొడుతున్నారు అని సాకు చెప్పి బీసీలను అవమానపరిచి వెళ్లిపోయారని, ఖబర్దార్ నోరు అదుపులో పెట్టుకో బలహీన వర్గాల ప్రజలనను అవమానపరిస్తే తగిన గుణపాఠం చెప్తామని హెచ్చరించారు. కాంగ్రెస్ పార్టీని ఇటీవల వీడిన కుంభం అనిల్‌కుమార్‌రెడ్డిని దృష్టిలో పెట్టుకొని ఎంపీ పైవిధంగా స్పందించారు. పార్టీలో ఉండి వెన్నుపోటు పొడిచే వారు వ్యాపారాల కోసం పార్టీని వాడుకునేవారు, ఎవరైనా కాంట్రాక్టర్లు, రియల్టార్లు ఉంటే వెళ్లిపోవచ్చని కోమటిరెడ్డి స్పష్టం చేశారు. నాకు వ్యాపారాలు లేవు, రియల్ దందాలు చేయను, గుట్టలు కొండలు నమ్ముకొని 24 గంటలు ప్రజల్లో ఉండి సేవ చేస్తాను అని అన్నారు. ఎవరు పార్టీ నుండి వెళ్లిపోయిన జరిగే నష్టమేమీ లేదు అని, సర్వేలన్ని కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగా ఉన్నాయని, అధికారంలో రావడం ఖాయం అన్నారు. భువనగిరి పార్లమెంటు నియోజకవర్గంలోని ఏడు అసెంబ్లీ స్థానాలను కాంగ్రెస్ కైవసం చేసుకుంటుందని ఎంపీ ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ హామీలను చూసి భయబ్రాంతులకు గురైన కేసీఆర్ రుణమాఫీ పేరిట వడ్డీ మాఫీ చేశారన్నారు. ఇటీవల కురిసిన వర్షాలకు నష్టపోయిన రైతులకు ఇస్తామన్న పదివేల నష్టపరిహారం ఏమైందని ప్రశ్నించారు. కేసీఆర్ క్యాబినెట్‌లో ఎక్కువ మంది ఓసిలే అని, ఎస్సీ, ఎస్టీ, బీసీలకు ప్రాధ్యానత లేకుండా రాజకీయ అనూష వేతలకు గురి చేస్తున్నారని ఆరోపించారు. తాను మొదటిసారి ఎమ్మెల్యేగా గెలిచినప్పుడు ముఖ్యమంత్రి కుమారుడు మంత్రి కేటీఆర్ అమెరికాలో బాత్రూంలు కడుగుతున్నాడని, ఆయన ఈరోజు మమ్మల్ని విమర్శిస్తున్నాడని ఎద్దేవా చేశారు. ఔటర్ రింగ్ రోడ్డును 30 ఏళ్ల పాటు కాంట్రాక్టర్‌కు అప్పగించి పార్టీ డబ్బుతో వడ్డీ మాఫీ కేసీఆర్ చేశాడని విమర్శించారు. శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి వియ్యంకుడికి గంధమల్ల రిజర్వాయర్ కాంట్రాక్టు పనులకు అప్పగించి దోచుకుంటున్నారని ఆరోపించారు. దేశంలోనే అత్యంత అవినీతి ముఖ్యమంత్రి కోట్ల రూపాయలను దోచుకున్న కెసిఆర్ తోటి యుద్ధం చేయడానికి మరో వంద రోజులు మాత్రమే ఉన్నాయని ంఅందుకు కార్యకర్తలు సిద్ధంగా ఉండి కాంగ్రెస్ పార్టీ గెలిపించాలని ఎంపీ విజ్ఞప్తి చేశారు. పార్లమెంట్ అబ్జర్వర్ కర్ణాటక ఎమ్మెల్యే మాల శ్రీనవాస్ మాట్లాడుతూ.. తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీని తెలంగాణలో అధికారంలోకి తీసుకురావాలని, అందుకు కార్యకర్తలు కలిసికట్టుగా పనిచేసే ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు తీసుకెళ్లాలని కోరారు. కోట్ల రూపాయల అవినీతికి పాల్పడుతూ రాష్ట్రాన్ని అధోగతి పాలు చేసిన కేసీఆర్‌ను గద్ద ధించి కాంగ్రెస్‌ను అధికారం తీసుకురావాలని కోరారు. పార్టీ అన్ని వర్గాల ప్రజలకు సముచితమైన స్థానాలను కల్పిస్తుందన్నారు. భువనగిరి పార్లమెంటు నియోజకవర్గం వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ బలంగా ఉందని, కార్యకర్తలు కొద్దిగా కష్టపడితే రాష్ట్రంలో పార్టీ అధికారంలోకి రావడం ఖాయం అన్నారు. ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి, మాజీ ఎంపీ రాజయ్య, టిపిసిసి ఉపాధ్యక్షులు సామల కిరణ్‌కుమార్‌రెడ్డి, పార్టీ నాయకులు బీర్ల ఐలయ్య, జయప్రకాష్, పాల్వాయి స్రవంతి, బండ్రు శోభా రాణి, పంజాల జైహింద్ గౌడ్, పోత్నక్ ప్రమోద్‌కుమార్, తంగళ్ళపల్లి రవి కుమార్, పోతంశెట్టి వెంకటేశ్వర్లు, కొండ మల్లయ్య, శ్రీధర్ పాల్గొన్నారు.



# గంజాయి అసిన్ లిక్విడ్ విక్రయిస్తున్న వ్యక్తుల అరెస్టు

**యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :** పోలీసు ఉన్నతాధికారుల ఆదేశానుసారం విశ్వసనీయమైన సమాచారం మేరకు యాదగిరిగుట్ట పట్టణం సమీపంలోని సన్నిధి హోటల్‌లో ఎస్సై ఎన్.నాగరాజు పోలీసు సిబ్బందితో వాహనాలు తనిఖీలు నిర్వహిస్తున్న క్రమంలో రాయగిరి నుండి యాదగిరిగుట్ట ప్రాంతానికి వెళ్ళే దారిలో 3 ద్విచక్రవాహనాలపై వస్తున్న ఆరుగురు వ్యక్తులు పోలీసులు చూసి ద్విచక్రవాహనాలను యూటర్న్ చేసుకుని పారిపోయే ప్రయత్నం చేయగా వారిని గమనించిన పోలీసులు వెంబడించి పట్టుకుని తనిఖీ చేశారు. వారి వద్ద గంజాయి అసిన్ లిక్విడ్ పేస్ట్‌ను లభ్యమవ్వడంతో వారిని విచారణ చేయగా అసిన్ లిక్విడ్ పేస్ట్‌ను కొనుగోలు చేసి వాటిని విక్రయిస్తున్నట్లుగా ఒప్పుకున్నారు. వారిని అదుపులోకి తీసుకుని స్థానిక పోలీసు స్టేషన్‌కు తరలించారు. ఈ మేరకు సీ.ఐ ఎన్.రమేష్ తెలిపిన వివరాల ప్రకారం ... హైద్రాబాద్‌కు చెందిన ఏ1 నిందితుడు దాకురి యాదగిరి, ఏ2 నిందితుడు పైళ్ళ శివకిరణ్‌రెడ్డి, ఏ3 నిందితుడు గొపగాని



విశాల్, ఏ4 నిందితుడు కర్నె పవన్, ఏ5 నిందితుడు కర్నె తరుణ్, ఏ6 నిందితులుగా కర్నె చిట్టిలుగా గుర్తించడం జరిగిందని తెలిపారు. వీరి వద్ద అసిన్ లిక్విడ్ పేస్టును 8 పెట్టెలలో 52.340 గ్రాముల బరువు ఉందని దీనిని స్వాధీనం చేసుకోవడం జరిగిందని, అదేవిధంగా నాలుగు మొబైల్ ఫోన్‌లు, మూడు ద్విచక్ర వాహనాలు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

# పారిశుధ్య పనులపై ప్రత్యేక దృష్టి సారించాలి

**నిర్ధేశిత లక్ష్యాలను పూర్తి చేయాలి**

**-మిర్యాలగూడ ఎంపిడిఓ**

**గార్లపాటి జ్యోతిలక్ష్మి**

*మిర్యాలగూడ రూరల్, అగస్టు 16 ప్రభాతవార్త*



గ్రామాల సత్వర సమగ్రాభివృద్ధి కొరకు ప్రభుత్వం కేటాయించిన నిధులు ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం వినియోగించుకొని నిర్ణీత సమయంలోగా నిర్ధేశిత లక్ష్యాలను పూర్తి చేయాలని మిర్యాలగూడ ఎంపిడిఓ గార్లపాటి జ్యోతిలక్ష్మి అన్నారు. బుధవారం పంచాయతీ కార్యదర్శులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో అమె మాట్లాడుతూ గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సాహించేందుకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన తెలంగాణ క్రీడా ప్రాంగణాలను అన్ని హంగులతో పూర్తి చేయాలన్నారు. ప్రతి శుక్రవారం డ్రై డేగా పాటించి డ్రైనేజీలను ఎప్పటికప్పుడు శుభ్రం చేసి వ్యర్థాలను తొలగించాలన్నారు. 2023 24వ వార్షిక ప్రణాళిక అనుగుణంగా హరితహారం లక్ష్యాలను పూర్తి చేయాలన్నారు. ప్రస్తుత సీజన్లో అంటువ్యాధులు ప్రభలే ప్రమాదం ఉన్నందున పారిశుద్ధ్య పనులపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. తెలంగాణ హరితహారంలో నాటిన ప్రతి మొక్కను బ్రతికించేలా టిఎలు, ఎఫ్ఎలు బాధ్యత తీసుకోవాలన్నారు. గ్రామపంచాయతీల్లో ఉన్నటువంటి అనాధ పిల్లల వివరాలను త్వరితగతిన సేకరించి నిన్ను తన మూలాలు వారి సమాచారాన్ని అందించాలన్నారు. ఎంపిఓ వీరారెడ్డి, కార్యాలయ పర్యవేక్షకులు పి.కరుణాకర్‌రావు, ఎపిఓ కళావతి, టిఎలు రాజేశ్వరి, పురుషోత్తం, రేణుక, సౌజన్య, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## కోమటిరెడ్డి సొంత ఖర్చుతో చెర్వుపల్లి-తిప్పరి రోడ్డు మరమ్మతు పనులు

*మాడ్గులపల్లి, అగస్టు 16 ప్రభాతవార్త*



మాడ్గులపల్లి మండలం చెర్వుపల్లి గ్రామం నుండి తిప్పర్తికి వెళ్లే రోడ్డు అధ్వాన్నంగా ఉండడంతో రోడ్డు మరమ్మతులు చేయించాలని స్థానిక జడ్పిటిసి పుల్లెంల సైదులు, వడ్డె సైదిరెడ్డి, నాగిరెడ్డిలు మాజీ మంత్రి, భువనగిరి పార్లమెంట్ సభ్యుడు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి వెంటనే రోడ్డు మరమ్మతులు పనులు ప్రారంభించి సకాలంలో పూర్తి చేయాలని జడ్పిటిసిని కోరారు. కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ఆదేశాల మేరకు సైదిరెడ్డి, నాగిరెడ్డిలతో కలిసి బుధవారం చెర్వుపల్లి గ్రామం నుండి తిప్పర్తికి వెళ్లే రోడ్డుకు ఇరువైపుల కంపచెట్ల తొలగించి గుంతలు పూడ్చే పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు వెంకన్న, సాయిలు, సతీష్‌రెడ్డి,సతీష్‌రెడ్డి, లింగారెడ్డి, కంకణాల నాగిరెడ్డి, మోహన్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో గుర్తు తెలియని మహిళ దుర్మరణం

*వేములపల్లి, అగస్టు 16 ప్రభాతవార్త*

వేములపల్లి మండలం శెట్టిపాలెం క్రాస్ రోడ్డు వద్ద బుధవారం తెల్లవారుజామున జరిగిన రోడ్డు ప్రమాదంలో గుర్తు తెలియని మహిళ దుర్మరణం పాలైంది. వేములపల్లి ఎస్ఐ విజయ్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం సంఘటన వివరాలు ఇలా ఉన్నాయి. బుధవారం ఉదయం 4 నుండి 5గంటల మధ్యలో మండల పరిధిలోని శెట్టిపాలెం గ్రామ శివారులో అద్దంకి-నార్కట్‌పల్లి జాతీయ రహదారిపై మిర్యాలగూడ నుండి నల్లగొండ వైపు వెళ్తున్న రహదారి చాటుతుండగా జరిగిన ప్రమాదంలో గుర్తు తెలియని మహిళ మృతి చెందింది. మృతురాలి మొఖం గుర్తు పట్టలేని విధంగా ఉందని పోలీసులు తెలిపారు. మృతి చెందిన మహిళ వయస్సు సుమారు 30 నుండి 35 ఏళ్ల లోపు ఉంటుందని, వంటిపై వంకాయ కలరు రంగు, చీర, తెలుపు, ఎరుపురంగు జాకెట్, ఎరుపు, నల్లపు రంగు మొఖానికి కట్టుకొనే చున్నీ ధరించి ఉందన్నారు. కుడి చేతి మీద శ్రీ త్రిశూలం అని పచ్చబొమ్మ బొట్టు ఉందని, కుడి చేతికి ఉంగరంతో పాటు వేలికి వినాయకుని బొమ్మ ఉన్న ఉంగరం ఉందన్నారు. కాళ్లకు మెట్టెలు, పట్టీలు ఉన్నాయని మృతి చెందిన మహిళను ఎవరైనా గుర్తు పట్టినట్లయితే సెల్: 8712670190కు సమాచారం అందించాలన్నారు.

# జోరుగా టీచర్ల అక్రమ డిప్యూటేషన్లు..

**ఎంఇఓ, డిఇఓల కనుసన్నల్లో**

**చేతులు మారుతున్న రూపాయలు**

**-ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి**

**ఖమ్మంపాటి శంకర్**

*మిర్యాలగూడ క్రైం, అగస్టు 16 ప్రభాతవార్త*




జిల్లాలో టీచర్ల అక్రమ డిప్యూటేషన్లు జోరుగా సాగుతున్నాయని,డిఇఓ, ఎంఇఓల కనుసన్నల్లో జరిగే ఈ దందాల్లో లక్షల రూపాయలు చేతులు మారుతున్నాయని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఖమ్మంపాటి శంకర్ ఆరోపించారు. బుధవారం మిర్యాలగూడ డివిజన్ సమావేశంలో అయన మాట్లాడుతూ మిర్యాలగూడ డివిజన్ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు ఉండి పాఠశాల సబ్జెక్టు సంబంధించిన టీచర్ అవసరం ఉన్నప్పటికీ కొంత మంది వ్యక్తి గత స్వార్థ ప్రయోజనాల కోసం డబ్బులు ముట్టజెప్పి అక్రమంగా తమకు నచ్చిన చోట డిప్యూటేషన్ చేయించుకుంటున్నారని ఆరోపించారు. విద్యార్థుల చదువులను పట్టించుకోకుండా ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ అక్రమ సంపాదన కోసం ఎంఇఓ, డిఇఓలు ఈ విధంగా టీచర్లతో కుమ్మక్కయ్యారన్నారు. సబ్జెక్టు ఉపాధ్యాయుల కొరతను దృష్టిలో ఉంచుకొని ఉపాధ్యాయుల సర్దుబాటుకు ప్రభుత్వం వీలు కల్పించిందన్నారు. మిర్యాలగూడ మండలంలోని ఐలాపురం యుపిఎస్ స్కూల్‌లో పనిచేస్తున్న నాగవాణిని మౌలిక ఆదేశాల పేరుతో తిరుమలగిరి సాగర్‌కు డిప్యూటేషన్ చేశారని, కాని ఐలాపురంలో ఉపాధ్యాయుల కొరత ఉందన్నారు. అడవిదేవులపల్లి మండలంలోని ముదిమాణిక్యంలో పనిచేస్తున్న కేదారేశ్వరిని దేవరకొండ నియోజకవర్గంలోని డిండి మండలానికి సర్ధుబాటు చేశారని, త్రిపురారం మండలంలోని రూప్లాతండాలో పనిచేస్తున్న టీచర్‌ను చెన్నాయిపాలెం పాఠశాలకు డిప్యూటేషన్ ఇచ్చారని తెలిపారు. సైదా అనే ఉపాధ్యాయుడు దొండవారిగూడెం పాఠశాల నుండి ఉట్లపల్లి హైస్కూల్‌కు నిబంధనలకు విరుద్ధంగా డిప్యూటేషన్‌పై వచ్చారన్నారు. వీరు గతంలో పనిచేసిన పాఠశాలల్లో ఈ ఉపాధ్యాయుల అవసరం అక్కడ ఉన్నప్పటికీ నిబంధనలు గాలికి వదిలేశారన్నారు. ఈ విధంగా ప్రభుత్వ పాఠశాలల మూసివేతలకు కారణమవుతున్న వారిపై సమగ్ర విచారణ జరిపి తక్షణమే సస్పెండ్ చేసి పేద మధ్యతరగతి విద్యార్థుల చదువులు ముందుకు సాగేందుకు కలెక్టర్ చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో మిర్యాలగూడ డివిజన్ కార్యదర్శి కుర్రా సైదానాయక్, జగన్‌నాయక్, తరుణ్, రవి, కృష్ణ, రమేష్, రవీందర్, జగదీష్,సాయి తదితరులు పాల్గొన్నారు.




## ఉత్తమ సర్పంచ్‌గా వెంకటరమణచౌదరి

*శ్రీనివాస్‌నగర్(మిర్యాలగూడరూరల్) ఆగస్టు 16 ప్రభాతవార్త*



ఉత్తమ సర్పంచ్‌గా మిర్యాలగూడ మండలం శ్రీనివాస్‌నగర్ గ్రామ సర్పంచ్ బోగవెల్లి వెంకటరమణచౌదరి(బాబి)తో పాటు గ్రామపంచాయతీ కార్యదర్శి గజ్జెల అనితలు ఎంపికయ్యారు. ఈ మేరకు నల్లగొండలో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ అర్‌వి కర్ణన్‌ల చేతులమీదుగా ఉత్తమ సర్పంచ్‌గా వెంకటరమణచౌదరి, పంచాయతీ కార్యదర్శిగా అనితలు అవార్డు అందుకున్నారు. గ్రామంతో తాగునీరు, పచ్చదనం, పరిశుభ్రత, డంపింగ్‌యార్డు, వైకుంఠదామంల నిర్వహణలో ప్రత్యేక శ్రద్ధ తీసుకున్న వెంకటరమణచౌదరిని మండల ప్రజలు, నాయకులు అభినందనలు తెలిపారు.

## జిల్లా ఉత్తమ అవార్డుకు ప్రభువరం ఎంపిక

*మిర్యాలగూడ క్రైం, అగస్టు 16 ప్రభాతవార్త*



మిర్యాలగూడ ఎక్సైజ్ స్టేషన్‌లో కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న సిహెచ్ ప్రభువరం జిల్లా ఉత్తమ కానిస్టేబుల్‌గా అవార్డు అందుకున్నారు. నల్లగొండలో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ అర్‌వి కర్ణల్ చేతులమీదుగా ప్రభువరం అవార్డు అందుకున్నాడు. ఉత్తమ అవార్డు పొందిన ప్రభువరంను మిర్యాలగూడ ఎక్సైజ్ సిఐ మహేశ్వర్‌రెడ్డి, ఎస్ఐలు రామకృష్ణ, ఎల్.లావణ్య, ఫర్వీన్‌తో పాటు సిబ్బంది అభినందించారు.

## శతమన్యుకి అంతర్జాతీయ అవార్డు..పలువురు అభినందనలు

*మిర్యాలగూడ క్రైం, ఆగస్టు 16 ప్రభాతవార్త*




అజాదికా అమృత్ మహోత్సవంలో భాగంగా హైద్రాబాద్‌కు చెందిన యంగ్ ఎన్వాయిస్ ఇంటర్నేషనల్ అర్గనైజేషన్ నిర్వహించిన చిత్రలేఖన పోటీల్లో మిర్యాలగూడ పట్టణానికి చెందిన బట్టు శతమన్యు గీసిన చిత్రపటానికి డిప్లామా అఫ్ డిస్టింక్షన్ సర్టిఫికెట్‌తో పాటు మెమోంటో అందుకున్నారు. 3వ తరగతిలోనే చిత్ర లేఖనంలో ఇంటర్నేషనల్ అవార్డు దక్కడం పట్ల డ్రాయింగ్ టీచర్ ఇనుగుర్తి విజయ్, తల్లిదండ్రులు డాక్టర్ రమాదేవి, న్యాయవాది బట్టు వెంకటేశ్వర్లు(వెంకట్)తో పాటు పలువురు హర్షం వ్యక్తం చేశారు.

## ఇంటికొక గడియారం పంచిన జగదీష్‌రెడ్డిని

# ఇంటికి పంపించడం ఖాయం

సూర్యాపేట రూరల్, ఆగస్టు 16 ప్రభాతవార్త

గడప గడపకు కాంగ్రెస్ పార్టీ యూత్ డిక్లరేషన్ కార్యక్రమాన్ని స్థానిక 19వ వార్డులో బుధవారం టిపిసిసి ప్రధాన కార్యదర్శి పటేల్ రమేష్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీలో బానిసలుగా ఉండడం కన్నా ప్రజాస్వామ్యంతో ఉన్న కాంగ్రెస్ పార్టీలోకి రావాలని పిలుపునిచ్చారు. సామాన్య కార్యకర్తను ప్రధాన మంత్రిని చేసిన ఘనత ఒక్క కాంగ్రెస్ పార్టీకి మాత్రమే సాధ్యమని, ప్రజా సేవ చేయాలంటే కాంగ్రెస్ పార్టీ ఒక మంచి వేదిక అని అన్నారు. సీఎం కెసిఆర్ తెలంగాణ ద్రోహులకు పదవులు కట్టబెడుతూ ఉద్యమకారులను దూరం పెట్టారని ఆయన మండిపడ్డారు. మనం కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలో కేవలం కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు కుటుంబానికే లాభం జరిగిందని, పేదవాడు పేదవాడిగానే మిగిలాడన్నారు. ఇంటింటికి గోడ గడియారాలు పంపిణీ చేసిన మంత్రి జగదీష్‌రెడ్డిని సూర్యాపేట ప్రజలు ఇంటికి పరిమిత ం చేయడానికి సిద్దంగా ఉన్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పాటు చేసిన వెంటనే ఏకకాలలో రూ. 2 లక్షల రుణమాఫీ, అర్హులందరికీ రేషన్ కార్డులు, పెన్షన్లు, ఇళ్లు లేని పేదలకు ఇంటి నిర్మాణానికి రూ. 5 లక్షలు, మొదటి సంవత్సరంలోనే రెండు లక్షల ఉద్యోగాల భర్తీ, నిరుద్యోగ భృతి, రూ. 500ల గ్యాస్ సిలిండర్, చదువుకుంటున్న 18 సంవత్సరాలు నిండిన విద్యార్థినిలకు ఉచిత ఎలక్ట్రిక్ స్కూటీ కాంగ్రెస్ పార్టీ అందజేస్తుందన్నారు.



# రేషన్ కార్డు లేనివారికీ గృహలక్ష్మి పథకం వర్తింపజేయాలి

సూర్యాపేట రూరల్, ఆగస్టు 16 ప్రభాతవార్త

రేషన్ కార్డు లేని అర్హులైన పేదలందరికీ గృహ లక్ష్మి పథకం వర్తింజేయాలని డిమాండ్ చేస్తూ సిపిఐఎంఎల్ ప్రజాపంథా ఆధ్వర్యంలో బుధ వారం కలెక్టరేట్ ముందు ధర్నా నిర్వహించి ఏవోకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆ పార్టీ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి శివకు మార్ మాట్లాడుతూ రాష్ట్రంలో గృహలక్ష్మి పథకం పేదల కోసం ఏర్పాటు చేసి రూ. 3 లక్షలు కేటాయించడం అభినందనీయమన్నారు. రేషన్ కార్డు ఉన్న వారికి ఈ పథకం వర్తిస్తుందని ఆంక్ష లు పెట్టడం సరికాదన్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వం వచ్చిన తరువాత నేటి వరకు రేషన్ కార్డు కోసం లక్షల మంది ధరఖాస్తులు చేసుకున్నా ఏ ఒక్కరికీ కొత్త రేషన్ కార్డు ఇవ్వలేదన్నారు. దీని వలన చాలా మంది పేదలు నేటి వరకు రేషన్ కార్డు లేక అవస్థలు పడుతున్నారన్నారు. అర్హులైన పేదలకు వారి ఇతర ఆధారాలను పరిగణనలోకి తీసుకుని రేషన్ కార్డు లేకున్నా గృహలక్ష్మి పథకం వర్తించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కొత్తపల్లి రేణుక, అఖిల్, రామోజీ, చంద్రకళ, సూరం రేణుక, జయమ్మ, నాగన్న, వీరబాబు, శ్రీదేవి, అనూష, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



## మాజీ ప్రధాని పేజ్‌పేయి వర్ధంతి వేడుకలు



సూర్యాపేట కల్చరల్, ఆగస్టు 16 ప్రభాతవార్త

దివంగత భారత మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి వర్ధంతిని బుధవారం బిజెపి ఆధ్వర్యంలో స్థానిక పార్టీ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెవైఎం రాష్ట్ర నాయకులు సంకినేని వరుణ్‌రావు పార్టీ నాయకులతో కలిసి ఆయన చిత్రపటానికి పూలమలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సంకినేని అరుణ్‌రావు, కర్నాటి కిషన్, ఎండి అబీద్, సలిగంటి వీరేంద్ర, తుక్కని మన మ్ధరెడ్డి, చల్లమల్ల నరసింహ, ఆరూరి శివ, దాసరి వెంకన్న యాదవ్, బిట్టు నాగరాజు, కొప్పుల క్రాంతిరెడ్డి, బూర లక్ష్మణ్, జోగం సాయి, మేకపోతుల సురేందర్, హరికృష్ణ, సుభాష్ తదితరులు పాల్గొన్నారు.

## పనులు వేగవంతం చేయాలి

ప్రభాతవార్త, సూర్యాపేట



ఈ నెల 20న ముఖ్యమంత్రి కెసిఆర్ సూర్యాపేట పట్టణంలో పలు అభివృద్ది పనులకు ప్రారంభోత్సవాలు చేయనున్నం దున పనులు వేగవంత ం చేసి ప్రారంభోత్సవానికి సిద్దం చేయాలని కలెక్టర్ ఎస్. వెంకట్రావ్ అన్నారు. నూతన సమీకృత కలెక్టరేట్ కార్యాలయం, జిల్లా పోలీస్ కార్యాలయం, సమీకృత మార్కెట్‌లో జరుగుతున్న పనులను బుధవారం పరిశీలించి మాట్లాడారు. పట్టణాన్ని సుందరీకరించాలని, పరిశు భ్రంగా ఉంచాలని సూచించారు. ఎస్వీ డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ పనులను పరిశీలించి పలు సూచనలిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ రాజేంద్రప్రసాద్, అదనపు కలెక్టర్ ప్రియాంక, మున్సిపల్ కమీషనర్ రామాంజులరెడ్డి, డిఎం మార్కెటింగ్ శర్మ, అధికారులు పాల్గొన్నారు.

# వృద్ధురాలికి వన్ ఛాలెంజ్ అండ

పెన్‌పహాడ్, ఆగస్టు 16 ప్రభాతవార్త

అందరినీ కోల్పోయి ఆసరా కోసం వెతుకుతున్న వృద్దురాలికి వన్ ఛాలెంజ్ అండగా నిలిచింది. వృద్ధాప్యంలో అండగా నిలవాల్సిన ఇద్దరు కుమారులు మృతి చెందడం, మనవడు కూడా మృతి చెందాడు. తోడుగా ఉండాల్సిన కోడలు తన కుమార్తెనే వదిలేసి వెళ్లడంతో మనవరాలి పోషణ భారం కూడా వృద్దురాలిపై పడింది. రెక్కాడితే గానీ డొక్కాడని ఆ కుటుంబానికి కూలీ చేస్తేనే కుటుంబం గడిచే పరిస్థితి. విషయం తెలుసుకున్న వన్ ఛాలెంజ్ స్ఫూర్తిప్రధాత డిఎస్పీ నూకల వేణుగోపాల్‌రెడ్డి సదరు కుటుంబానికి అండగా నిలిచారు. వివరాల్లోకి వెళితే నిడమనూరుకు చెందిన సింగి రాజమౌళి భాగ్యమ్మలకు ఇద్దరు కుమారులు, ఐదేళ్ల క్రితం భర్త అనారోగ్యంతో మృతి చెందగా నాలుగేళ్ల క్రితం చిన్న కుమారుడు శివ రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. మూడేళ్ల క్రితం పెద్ద కుమారుడు ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఇలా వరుసగా ఏడాదికొక మరణాలు వృద్దురాలిని మానసికంగా కుంగేలా చేశాయి. మనవడిని చూసుకుని కూలీ పనులు చేస్తూ వృద్దురాలు జీవనం సాగిస్తుండగా గతేడాది మనవడు కూడా మరణించాడు. అండగా ఉండాల్సిన కోడలు వదిలి వెళ్లడంతో ఆ వృద్దురాలికి మరింత మరిన్ని కష్టాలు పెరిగాయి. మనవరాలి జీవనం కోసం వృద్దురాలు కూలీ చేస్తూ కుటుంబాన్ని పోషిస్తుంది. అసలే వృద్ధాప్యం కూలీ చేస్తేనే పూట గడిచే పరిస్థితి. కుటుంబ దయనీయ పరిస్థితి తెలుసుకున్న వన్ ఛాలెంజ్ స్ఫూర్తిప్రధాత డిఎస్పీ నూకల వేణుగోపాల్‌రెడ్డి ఆ కుటుంబానికి అండగా నిలిచారు. బుధవారం భాదిత కుటుంబ సభ్యులతో మాట్లాడుతూ తక్షణ సహాయం కింద రూ. 25 వేలు ఆర్థిక సహాయంగా అందజేస్తున్నట్లు తెలిపారు. వన్ ఛాలెంజ్ ఆ కుటుంబానికి అండగా ఉంటుందని, దాతలు కూడా ముందుకు వచ్చి ఆర్థిక సహాయం చేసి అండగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల కోఆప్షన్ సభ్యులు సలీం, గజ్జి శ్రీనివాస్‌యాదవ్, జంపుల రవి, ఉన్నం ఈశ్వర్, పగిళ్ల శివ, మహేందర్, గోవర్ధనాచారి, శేఖర్, ధనుష్, చాంద్‌పాషా తదితరులు పాల్గొన్నారు.

## అన్నదాన కార్యక్రమం



సూర్యాపేట కల్చరల్, ఆగస్టు 16 ప్రభాతవార్త

అన్ని దానాల్లో కన్నా అన్నదానం మహోన్నతమైనదని శ్రీ హరిహరపుత్ర అయ్యప్ప సేవా సమితి నిర్వాహకురాలు వాడకట్టు ఆంజనేయులు తెలిపారు. బుధవారం జిల్లా కేంద్రంలోని బొడ్రాయి బజారులో అమావాస్యను పురస్కరించుకుని పేద ప్రజలకు అన్నదానం నిర్వహించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ అన్ని దానాల కన్నా అన్నదానం ఎంతో మహోన్నతమైనదని తెలిపారు. ప్రతి అమావాస్యకు పేద ప్రజలకు ట్రస్టు ఆధ వ్యర్యంలో అన్నదానం చేస్తున్నట్లు తెలిపారు. అంతే కాకుండా కార్తీక మాసంలో అయ్యప్ప మాలధారులకు వంద రోజుల పాటు అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. శ్రీ హరిహర పుత్ర అయ్యప్ప స్వామి సేవా సమితి ఆధ్వర్యంలో ఆధా య్మిక సేవా కార్యక్రమాలతో పాటు సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. చదువులో సరస్వతీపుత్రులుగా ఉంటూ ఆర్థికంగా ఇబ్బందులు ఉన్న వారికి చదువుల నిమిత్తం సహాయం చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సేవా సమితి సభ్యులు బ్రాహ్మండ్లపల్లి దేవిదత్తు, వాడకట్టు రూప, సాయిమణి, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## పల్లెపల్లెకు బిఎస్పీ గోడ పత్రిక ఆవిష్కరణ



చింతపల్లి, 16ఆగష్టు, ప్రభాతవార్త:

చింతపల్లి మండల కేంద్రంలో బిఎస్పీ మండల అధ్యక్షుడు ముదిగొండ మొగులయ్య ఆధ్వర్యంలో బుధవారం పల్లెపల్లెకు బిఎస్పీ, ప్రగతి భవన్‌కు ఆర్ఎస్‌పి గోడ పత్రికను ఆవిష్కరించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నియోజకవర్గ ఇన్చార్జ్ ఎర్ర కృష్ణ జాంబవ్ నియోజకవర్గ అధ్యక్షులు రమావత్ రమేష్ నాయక్‌లుముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ నెల 26నుండి దేవరకొండ నియోజకవర్గ వ్యాప్తంగా ప్రజలకు భరోసా కల్పించడానికి మహనీయుల ఆశయాలు సాధించడానికి వచ్చే ఎన్నికల్లో బిఎస్పీ గెలుపే లక్ష్యంగా యాత్ర కొనసాగుతుందని అన్నారు. ఆర్ఎస్పీ త్యాగాన్ని ప్రజలకు వివరించి, ఆయనను తెలంగాణకు ముఖ్యమంత్రిగా చేయడమే కర్తవ్యంగా కొనసాగుతుందని తెలిపారు. ఈ యాత్ర దాదాపు నియోజకవర్గ వ్యాప్తంగా 90రోజులు కొనసాగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఉపాధ్యక్షులు వరాల ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శి ప్రకాష్ స్వేరో, చింతపల్లి మండల అధ్యక్షులు ముదిగొండ మొగులయ్య, సీనియర్ స్వేరో నాయకులు నల్ల ప్రసాద్, నరసర్లపల్లి గ్రామశాఖ అధ్యక్షుడు నల్ల శ్రీకాంత్, బిఎస్పీ పార్టీ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు అండగా కేసీఆర్ ప్రభుత్వం

**-ప్రతి దళిత కుటుంబానికి రూ.10లక్షల ఆర్థిక సాయం**

**-వర్ధూరు గ్రామాన్ని దత్తత**

**-ఉమ్మడి నల్లగొండ డిసిసిబి చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి**

మోటకొండూరు (ప్రభాతవార్త):

తెలంగాణ ప్రభుత్వం రైతులకు ఎల్లప్పుడూ అండగా నిలుస్తుందని ఉమ్మడి నల్లగొండ జిల్లా డిసిసిబి చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి అన్నారు. బిఆర్ఎస్ సీనియర్ నాయకులు బైరోజు వెంకటాచారి, బిఆర్ఎస్ యువజన విభాగం ప్రధాన కార్యదర్శి సునీల్‌రెడ్డి, ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి జన్మదిన వేడుకల సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా మహేందర్‌రెడ్డి మాట్లాడుతూ.. రైతులకు రైతు బంధు పథకం, రైతుల రుణమాఫీ, రైతు బీమా, ఉచిత విద్యుత్, వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా రైతులకు మద్దతు ధర, మరెన్నో పథకాల ద్వారా రైతులను ఆదుకుంటున్న ఏకైక ప్రభుత్వం కేసీఆర్ ప్రభుత్వమే అని అన్నారు. అలాగే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దేశంలో ఎక్కడా లేని విధంగా దళిత బంధు పథకాన్ని ప్రవేశపెట్టి అమలు చేస్తుందని, అందులో భాగంగా వర్ధూరు గ్రామాన్ని దత్తత తీసుకొని ప్రతి దళిత కుటుంబానికి 10 లక్షల చొప్పున దళిత బందు ద్వారా ఆర్థిక సాయం అందజేస్తామని ముఖ్యమంత్రి కేసీఆర్ మాటగా తెలిపారు. గతంలో ముఖ్యమంత్రి కేసీఆర్ వర్ధూరు గ్రామంలోని దళితవాడలో పల్లె నిద్ర చేసినట్లు గుర్తు చేశారు. అనంతరం బైరోజు వెంకటాచారి, సునీల్‌రెడ్డి



ఆధ్వర్యంలో దుప్పట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ పల్లా వెంకట్‌రెడ్డి, ఎంపీపీ పైళ్ల ఇందిర, మదర్ డైరీ చైర్మన్ లింగాల శ్రీకర్‌రెడ్డి, మండల అధ్యక్షులు బొట్ల యాదయ్య, వైస్ ఎంపీపీ ఇల్లందుల మల్లేష్, ఆలేరు మార్కెట్ మాజీ చైర్మన్ గడ్డమీది రవీందర్ గౌడ్, మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు మంత్రి రాజు, సర్పంచులు సుదగాని సత్తెమ్మ, చామకూర అమరేందర్‌రెడ్డి, వేముల పాండు, పైళ్ల వినోద సుధాకర్‌రెడ్డి, కొప్పుల మమత శ్రీనివాస్‌రెడ్డి, స్వప్న స్మైలాబ్ రెడ్డి, మండల సెక్రటరి జనరల్ ఎర్ర మల్లేష్, సూదగాని రాందాసు, మండల యూత్ అధ్యక్షులు బీస కృష్ణం రాజు, సోషల్ మీడియా కన్వీనర్ గంధమల్ల, జివిలికపల్లి వెంకటేష్ వివిధ గ్రామాల సర్పంచులు, బిఆర్ఎస్ మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు చదువుపై ఎక్కువ శ్రద్ధ వహించాలి ..పీ.మాదవులు

**-10వ తరగతిలో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు నగదు అందజేత**

యాదగిరిగుట్ట, (ప్రభాతవార్త :

77వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మల్లాపురం జడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాలలో జరిగిన వేడుకల్లో గ్రామ ఉపసర్పంచ్ పల్లెపాటి మాధవులు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. విద్యార్థులు చదువుపై ఎక్కువ శ్రద్ధ వహించాలని, అదేవిధంగా క్రీడా రంగంలో కూడా రాణించాలని, పాఠశాల విద్యార్థిని, విద్యార్థులకు ఎటువంటి అవసరం ఉన్న తన వంతు సహాయం చేస్తానని అన్నారు. విద్యార్థిని, విద్యార్థులందరూ బడిని ఒక గుడిలా భావించాలన్నారు. పాఠశాల ఉపాధ్యాయునీ, ఉపాధ్యాయులు కూడా మంచి బోధన చేస్తున్నారని అభినందించారు. అనంతరం 2022 -2023వ సంవత్సరంలో 10వ తరగతిలో మొదటి ఉత్తీర్ణత సాధించిన చల్లూరి నందినికి రూ.4వేలు, రెండవ ఉత్తీర్ణత సాధించి గుజ్జ గంగోత్రికి రూ.3వేలు, మూడవ ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులు గుజ్జ అనూష, చల్లూరి అక్షిత, నిమ్మల, మానసలకు ఒక్కొక్కరికి రూ.1000 చొప్పున రూ.3వేలు అందజేశారు. రానున్న 10వ తరగతి పరీక్షల్లో మొదటి ర్యాంకు వచ్చిన విద్యార్థికి రూ.25వేలు ఇస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కర్రె వెంకటయ్య, ఎంపీటీసీ విజయ వీరయ్య, ప్రధానో పాధ్యాయులు, వార్డు సభ్యులు, ఎస్ఎంసీ చైర్మన్ గోపి, ఆంజనేయులు, నేను సైతం టీం సభ్యులు, గ్రామపెద్దలు, యువతీ, యువకులు తదితరులు పాల్గొన్నారు.



# మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో అన్నదానం

రాజాపేట (ప్రభాతవార్త):

రాజాపేటలోని శ్రీ రామకృష్ణ సాయి మందిరం వద్ద బుధవారం అమావాస్య అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. 500 మందికిపైగా అన్నదానంలో పాల్గొని అభినందించారు. మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మొదటగా ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ అర్చక స్వాములు చలివేదల వెంకట రామకృష్ణప్రసాద్ శర్మ ప్రతిష్ట మూర్తులకు ప్రత్యేక పూజలు చేయగా తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో బెజుగం శ్రీనివాసులు, యువజన సంఘం మండల వాఖ అధ్యక్షులు నంగునూరు రాజు, పట్టణ ప్రధాన కార్యదర్శి పెద్ది సంతోష్‌కుమార్, బెజుగం సత్యనారాయణ, పారుపల్లి సత్యనారాయణ, నంగునూరి కృష్ణమూర్తి, పుల్లూరు శ్రీనివాసులు, మార్త జగదీష్, ఉప్పల శ్రీనివాసులు, బెజుగం శ్రీనివాసులు, మండల శాఖ కోశాధికారి గంగిశెట్టి రాజు, సింగారం పెంటయ్య, నంగునూరి సోమయ్య, బెజుగం చంద్రశేఖర్, రాజాపేట మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు ఉప్పల రమేష్ తదితరులు పాల్గొన్నారు. ప్రతి నెల అమావాస్య అన్నదాన కార్యక్రమం చేపట్టడం సంతోషంగా ఉందని పాల్గొన్న పలువురు అభినందించారు. పెద్దల జ్ఞాపకార్థం అన్నదానం చేయడం ఎంతో పుణ్యకార్యమని అన్నారు. అన్నదాన కార్యక్రమంలో పుల్లూరు అనంతలక్ష్మి ఫౌండేషన్, పుల్లూరు నాగభూషణంల జ్ఞాపకార్థం వారి చిన్న కుమారుడు పుల్లూరు ఉపేందర్ సూర్య కళ దంపతులు అవసరమైన బియ్యం అందించడం పట్ల పలువురు అభినందించారు.



# ఐక్య పోరాటాలతోనే సమస్యలు పరిష్కారం

గుండాల (ప్రభాతవార్త):

ఐక్య పోరాటాలు నిర్వహిస్తేనే కార్మికుల సమస్యలు పరిష్కారం అవుతాయని సిపిఐ జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు అన్నారు. బుధవారం ఆయన మండలంలోని సుద్దాల గ్రామంలో ఏఐటియూసీ మండల కౌన్సిల్ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై, మాట్లాడుతూ.. ఏఐటీయూసి సభ్యత్వ కార్డు ఉన్న కార్మికుడు పాక్షిక అంగవైకల్యం, జరిగిన ప్రదేశంలో ప్రమాదం జరిగి మరణిస్తే రూ.5 లక్షల నుండి రూ.10 లక్షల భీమా కార్మికుల యొక్క బిడ్డ పెళ్లికి కళ్యాణ లక్ష్మి బిడ్డ ప్రసవిస్తే హాస్పటల్ ఖర్చులు ప్రభుత్వమే భరిస్తుందని, దీనికి తోడుగా లేబర్ ఇన్సూరెన్స్ ఉందాలని కార్యకర్తలకు సూచించారు. జనగామ జిల్లాలో జరిగే ఏఐటీయూసీ 20వేల మందితో బహిరంగ సభ జరుగుతుందన్నారు. మండలం నుంచి వెయ్యి మంది కార్మికులు సమావేశానికి హాజరుకావాలని కార్యకర్తలకు సూచించారు. ఈ కార్యక్రమంలో జనగామ జిల్లా సిపిఐ జిల్ల కార్యదర్శి రాజిరెడ్డి, యాదాద్రిభువనగిరి జిల్లా కార్యవర్గ సభ్యులు హరిచంద్ర, కే.రాజయ్య, సిహెచ్.వెంకటేష్, సమావేశ అధ్యక్షులు గూడ నరసయ్య, మండల అధ్యక్షులు సీమోను తదితరులు పాల్గొన్నారు.



# వ్యాధి నివారణ టీకాలు పంపిణీ

గుండాల (ప్రభాతవార్త):

మండలంలోని వస్తాకొండూరు గ్రామంలో పశు వైద్య, పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో సుమారు 250 పశువులకు ఉచితంగా గాలికుంటు, ముద్దచర్మ వ్యాధి టీకాలతో పాటు నట్టల నివారణ మందులు పంపిణీ చేశారు. ఈ



కార్యక్రమంలో వైస్ ఎంపీపీ మహేశ్వరం మహేందర్‌రెడ్డి మాట్లాడుతూ.. పశువులకు వచ్చే సీజనల్ వ్యాధుల పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలని, రైతులు సకాలంలో పశువులకు వ్యాధి నివారణ టీకాలు ఇప్పించుకోవాలన్నారు. పశువులు కలిగి ఉన్న ప్రతీ ఒక్క రైతు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పిట్టల హేమలత పూర్ణచందర్, పీఏసీఎస్ చైర్మన్ లింగాల బిక్షం, మార్కెట్ వైస్ చైర్మన్ ముగాల శ్రీనివాస్, ఉపసర్పంచ్ పాలబిందెల లక్ష్మయ్య, మండల పశు వైద్యాధికారి డాక్టర్ ప్రత్యూష, ప్రవీణ్, మదర్ డైరీ సూపర్‌వైజర్ జక్కుల శ్రీను, గోపాలమిత్రలు గోవింద్, నరేష్, కృష్ణయ్య, సోమశేఖర్, రైతులు పాల్గొన్నారు.

# జిల్లాలో 8 సినిమా థియేటర్లలో గాంధీ చలనచిత్ర ప్రదర్శన

భువనగిరి (ప్రభాతవార్త

జిల్లాలోని 8 సినిమా థియేటర్లలో గాంధీ చలనచిత్రాన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల విద్యార్థిని, విద్యార్థుల కోసం ప్రదర్శించడం జరుగుతున్నదని జిల్లా విద్యాశాఖ అధికారి నారాయణ రెడ్డి తెలిపారు. భువనగిరిలోని భద్రాద్రి, వసుంధర, వలిగొండలోని వెంకటేశ్వర, చౌటుప్పల్‌లో అంజిరెడ్డి, శ్రీనివాస, మోత్కూరులోని శ్రీ వెంకటేశ్వర, రాజాపేటలోని వంశీ చక్ర, యాదగిరిగుట్టలోని లక్ష్మీ థియేటర్‌లో ఈ నెల 14 నుండి 24వ తేదీ వరకు గాంధీ చలన చిత్రాన్ని రోజు ఉదయం 10గంటల నుండి విద్యార్థినీ, విద్యార్థుల కోసం ప్రదర్శిస్తున్నట్లు ఆయన తెలిపారు. బుధవారం జరిగిన ప్రదర్శనలో 8 సినిమా థియేటర్లలో 349 8 మంది విద్యార్థిని, విద్యార్థులు గాంధీ చలనచిత్రాన్ని వీక్షించినట్లు తెలిపారు. గాంధీ చిత్రం వీక్షించే విద్యార్థుల కోసం మండల విద్యాశాఖ అధికారులకు, ప్రధానోపాధ్యాయులకు పలు ఆదేశాలు జారీ చేసినట్లు ఆయన తెలిపారు. ఆరవ తరగతి నుండి పదవ తరగతి విద్యార్థిని, విద్యార్థులకు చిత్ర ప్రదర్శన ఉండాలని, 15 మందికి ఒక టీచర్ చొప్పున ఉండి వారికోసం ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూడాలని, విద్యార్థినుల కోసం మహిళ టీచర్ తప్పనిసరిగా ఉండాలని, అలాగే ట్రాఫిక్ పోలీసు వారికి సమాచారం అందించి వారి సహకారంతో ట్రాఫిక్ మేనేజ్మెంట్ ఉండేలా చూసుకోవాలని, తల్లిదండ్రుల ఫోన్ నెంబర్లు ఉపాధ్యాయుల దగ్గర తప్పనిసరిగా ఉండాలని, విద్యార్థులు ఎండలో ఉండకుండా చూడాలని మున్సిపల్ కమిషనర్ల సహకారంతో థియేటర్ల వద్ద మంచినీరు ఏర్పాటు చేయించాలని, అలాగే ప్రతి థియేటర్ వద్ద ఇద్దరు హెడ్మాస్టర్లు, ఒక పిఈటి చొప్పున ఉండాలని ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు.

# వచ్చే ఎన్నికల్లో ఎమ్మెల్యే రుణం తీర్చుకుంటాం

గుండాల (ప్రభాతవార్త):

దశాబ్దాల తరబడి నలిగిపోతున్న మా సమస్యను తీర్చి బ్రిడ్జి నిర్మాణానికి రూ.3.5 కోట్లు మంజూరు చేసిన ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్‌రెడ్డిని వచ్చే ఎన్నికల్లో పార్టీల తారతమ్యం లేకుండా అత్యధికంగా ఓట్లు వేసి ఆమె రుణం తీర్చుకుంటామని మండలంలోని తుర్కలశాపురం గ్రామ ప్రజానీకం పార్టీల తారతమ్యం లేకుండా జై కొట్టారు. ఎమ్మెల్యే సునీత మహేందర్‌రెడ్డి చిత్రపటానికి గ్రామప్రజానీకం గ్రామపంచాయతీ ఆవరణలో పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ జక్కుల బిక్షమయ్య, పిఏసిఎస్ వైస్ చైర్మన్ పురుగుల యాదలక్ష్మి, ఆల్దా డైరెక్టర్ ఇమ్మడి దశరథ, ఉపసర్పంచ్ కునగల్ల గణేష్, రైతు కోఆర్డినేటర్ పురుగుల మచ్చగిరి, మార్కెట్ డైరెక్టర్ వంగరి మల్లేశం, నాయకులు వాడపల్లి వెంకన్న, జక్కుల రాములు, జక్కుల లింగస్వామి, జక్కుల మంగమ్మ, జక్కుల హనుమంతు, జక్కుల కోటి నారాయణ, జక్కుల రామలింగం, జక్కుల లింగయ్య, జ్యోతి గంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

# చదువులో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు గుర్తింపు లభిస్తుంది

నాగారం 16 (ప్రభాతవార్త)



చదువులో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు తప్పక గుర్తింపు లభిస్తుందని స్టేట్ రిసోర్స్ సెంటర్ డైరెక్టర్ బండి సాయన్న అన్నారు. బుధవారం నాగారం మండల పరిధిలోని ఈటూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో దాతలు అందజేసిన నగదు ప్రోత్సాహక బహుమతులు 9, 10 తరగతిలో ప్రథమ ద్వితీయ స్థానాలు వచ్చిన విద్యార్థులకు అందజేశారు. రామచంద్రయ్య రిటైర్డ్ టీచర్, డాక్టర్ గిరిగౌడ్ 9,10వ తరగతులలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు 2016 నగదు ప్రథమ బహుమతి 1016 నగదు, ద్వితీయ బహుమతులుగా వారి తల్లిదండ్రులు అత్తమామల జ్ఞాపకార్థంగా అందజేశారని అన్నారు. రామరాజు యుగంధర్ రావు రిటైర్డ్ ఏఈ గుండు కిష్టయ్య రిటైర్డ్ టీచర్ పాఠశాల విద్యార్థులకు టైలు, బెల్టులు ఉచితంగా అందజేశారు. అనంతరం డాట్ నెట్ సాఫ్ట్‌వేర్ కంపెనీ నిర్వాహకులు వంగూరు దామోదర్ పాఠశాల వెబ్ కెమెరాల కోసం రూ.20,000 విరాళం అందజేశారు. విద్యార్థులకు బహుమతులు అందజేసి ప్రోత్సహించడం గర్వించదగ్గ విషయమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పేరాల సరిత యాదగిరి, ఉప సర్పంచ్ సోమన్న, విద్యా కమిటీ చైర్మెన్ కొరివి యాదగిరి, మాజీ ఎంపిటిసి యాదగిరి, లయన్స్ క్లబ్ అధ్యక్షులు మంద పద్మారెడ్డి, ట్రెజరర్ సురేష్, వెంకటేశ్వర్లు, సత్యనారాయణ, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.




## లెప్రసీపై అవగాహన

తిరుమలగిరి 16 (ప్రభాతవార్త)



ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తిరుమలగిరి మండల పరిధిలో ఈ నెల 16 నుండి 31 వరకు నిర్వహించే లెప్రసీ కేసులు డిటెక్షన్ క్యాంపెనింగ్ ఎల్‌సిడి కార్యక్రమాన్ని జిల్లా ప్రోగ్రాం అధికారి డాక్టర్ చంద్రశేఖర్ పరిశీలించారు. బుధవారం మండల కేంద్రంలోని పిహెచ్‌సిలో ఆయన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ఆశా కార్యకర్తలచే ఇంటింటికి వెళ్లి ప్రతి కుటుంబ సభ్యుల శరీరంపై ఏలాంటి స్పర్శ లేని మచ్చలను గుర్తించి వారికి డిఎంటి ద్వారా వైద్యం అందించే కార్యక్రమం నిర్వహించడం జరుగుతందని వారు తెలిపారు. మండలంలోని గ్రామాల ప్రజలు సహకరించాలని ఆయన కోరారు. కుష్టు వ్యాధిని సకాలంలో గుర్తిస్తే అంగవైకల్యం ఏర్పడకుండా ఉంటుందని ఆయన తెలిపారు. ఆయన వెంట డాక్టర్ మల్లెల వందన, సిహెచ్ఓ బిచ్చునాయక్, డిప్యూటీ డిపిఎంఓ థామస్, సురేష్, ప్రసాద్, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్‌ను కలిసిన నాయకులు

జాజిరెడ్డిగూడెం 16 (ప్రభాతవార్త)



మండల పరిధిలోని తిమ్మాపురం నుండి సంగెం వరకు 20 కోట్ల రూపాయలతో రోడ్డు నిర్మాణానికి మంజూరు చేయడం పట్ల బుధవారం ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్‌ను కలిసి గజమాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు గుండగాని సోమేష్‌గౌడ్, ఎంపిపి మన్నె రేణుక లక్ష్మీనర్సయ్య యాదవ్, జడ్పిటిసి దావుల వీరప్రసాద్ యాదవ్, కబడ్డీ అసోషియేషన్ చైర్మెన్ శ్రీనివాస్‌గౌడ్, నాయకులు ఉపేందర్, రామలింగయ్య, గంగయ్య, యుగేందర్, శేఖర్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నాట్లు వేస్తున్న మున్సిపల్ చైర్మెన్

తిరుమలగిరి 16 (ప్రభాతవార్త)



వ్యవసాయ క్షేత్రంలో వరి నాట్లు వేస్తున్న మహిళలను చూసి మున్సిపల్ చైర్మెన్ పోతరాజు రజిని రాజశేఖర్ కూలీలతో కలిసి ఆమె కూడా నాట్లు వేశారు. వారి వ్యవసాయ క్షేత్రానికి వెళ్లి కూలీలతో కలిసి నాట్లు వేసి పలువురిని ఆశ్చర్యపరిచింది. బిటెక్, ఎల్ఎల్‌బి చదివి కూడా కూలీల శ్రమను గుర్తించి ఆమె కూలీగా నాట్లు వేసారు.

## తల్లిపాలు బిడ్డకు మేలు

శాలిగౌరారం 16 (ప్రభాతవార్త)

తల్లిపాలు అమృత తుల్యం తల్లి బిడ్డల ఆరోగ్య సంరక్షణకు కీలకమని మండల వైద్యాధికారి డాక్టర్ వెంకన్న అన్నారు. తల్లిపాల వారోత్సవాలలో భాగంగా బుధవారం మండలంలోని చిత్తలూరు, వంగమర్తి, మాదారం, ఇటుకలపహాడ్ గ్రామంలోని గర్భిణీ స్త్రీలకు హెల్త్ చెకప్ ఆరోగ్య లక్ష్మి భోజనాలు చేయించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శిల్ప, రాములమ్మ, మరియా, విజయలక్ష్మి, వెంకటేశం, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ జ్యోతి, భవాని, అంగనివాడీ టీచర్లు శోభరాణి, లలిత, అమృత, పద్మావతి, రేణుక తదితరులు పాల్గొన్నారు.

## బిటీ రోడ్ల నిర్మాణానికి రూ.4 కోట్లు మంజూరు పట్ల హర్షం

నూతనకల్ 16 (ప్రభాతవార్త)



మండల కేంద్రం నుండి మిర్యాల వరకు బిటీ రోడ్ల నిర్మాణానికి నాలుగు కోట్ల రూపాయలను మంజూరు చేయడం పట్ల మండల నాయకులు హర్షం వ్యక్తం చేసి బుధవారం తుంగతుర్తి శాసన సభ్యులు గాదరి కిషోర్‌కుమార్‌ను తిరుమలగిరిలోని తన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి వారిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి భూరెడ్డి కళావతి సంజీవరెడ్డి, జడ్పిటిసి కందాల దామోదర్‌రెడ్డి, పిఏసిఎస్ చైర్మెన్ కనకటి వెంకన్న, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు మున్న మల్లయ్య యాదవ్, చైర్మెన్ సురేందర్‌నాయక్, వైస్ ఎంపిపి జక్కి పరమేష్, తుంగతుర్తి మార్కెట్ కమిటీ డైరెక్టర్ గాజుల తిరుమల్‌రావు, ఆలయ కమిటీ చైర్మెన్ పళ్ల వెంకన్న, ఉప సర్పంచ్ మన్యం రమేష్ పాల్గొన్నారు.

## విద్యార్థులకు బహుమతులు, మెరిట్ స్కాలర్‌షిప్‌లు అందజేత

జాజిరెడ్డిగూడెం 16 (ప్రభాతవార్త)

జాజిరెడ్డిగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాలలో విశ్రాంత ఉపాధ్యాయుడు ఎల్లంల కొమురెల్లి కుమారుడు అబ్దుల్లాపూర్‌మెట్ సిఐగా విధులు నిర్వహిస్తున్న ఎల్లంల మన్మోహన్ విద్యార్థులకు బహుమతులు, మెరిట్ స్కాలర్‌షిప్‌లు అందజేశారు. 2022-23 విద్యా సంవత్సరం జాజిరెడ్డిగూడెం జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల పదవ తరగతి ర్యాంకు సాధించిన ఆలకుంట్ల అనాషకి రూ.3016, రెండో ర్యాంకు సాధించిన పాక మాధవికి రూ.2116, మూడో ర్యాంకు సాధించిన కాగితాల అక్షరజ్వాల, పెంటగాని యశస్వినికి ఇరువురికి రూ.1116 బహుమతులు మెరిట్ స్కాలర్‌షిప్‌లు అందజేశారు. అలాగే ప్రాథమిక పాఠశాలలో ఐదవ తరగతి ద్వితీయ ర్యాంకు సాధించిన ఇరుగు సిద్ధుకి రూ.1116 నగదును అందజేశారు. అనంతరం జడ్పిహెచ్ఎస్, ప్రాథమిక పాఠశాలల ప్రదానోపాధ్యాయులను మెమెంటో, శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రదానోపాధ్యాయులు తబిత, సుధాకర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## సిఎం కెసిఆర్ సభను జయప్రదం చేయాలి

జాజిరెడ్డిగూడెం 16 (ప్రభాతవార్త)



సూర్యాపేట జిల్లా కేంద్రంలో ఈ నెల 20న సిఎం కెసిఆర్ సభను జయప్రదం చేయాలని బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు గుండగాని సోమేష్‌గౌడ్ కోరారు. బుధవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల నుండి అధిక సంఖ్యలో బిఆర్ఎస్ శ్రేణులు తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి మన్నె రేణుక లక్ష్మీనర్సయ్య యాదవ్, జడ్పిటిసి దావుల వీరప్రసాద్ యాదవ్, బిఆర్ఎస్ నాయకులు ఉపేందర్, గంగయ్య, రామలింగయ్య, సైదులు, బైరబోయిన రామలింగయ్య, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, గ్రామ శాఖ అధ్యక్షులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కెసిఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం

జాజిరెడ్డిగూడెం 16 (ప్రభాతవార్త)

మండల పరిధిలోని తిమ్మాపురం నుండి సంగెం వరకు రోడ్డు నిర్మాణానికి 20 కోట్లు మంజూరు చేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అర్వపల్లిలో రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్, మంత్రులు కెటిఆర్, గుంటకండ్ల జగదీష్‌రెడ్డి, తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్ చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు గుండగాని సోమేష్‌గౌడ్, ఎంపిపి మన్నె రేణుక లక్ష్మీనర్సయ్య యాదవ్, జడ్పిటిసి దావుల వీరప్రసాద్ యాదవ్, కబడ్డీ అసోషియేషన్ చైర్మెన్ శ్రీనివాస్‌గౌడ్, బిఆర్ఎస్ జిల్లా నాయకులు ఉపేందర్, రామలింగయ్య, గంగయ్య, ఎర్ర నర్సయ్య, బైరబోయిన రామలింగయ్య, సైదులు, నరేష్, మల్లయ్య, శ్రీనివాస్, శ్రీకాంత్, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, బిఆర్ఎస్ మండల నాయకులు, గ్రామ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయ విలువలకు ప్రతిరూపం వాజ్‌పేయి : బీజేపీ





చిట్యాల రూరల్, ఆగస్టు 16 (ప్రభాతవార్త):

రాజకీయాల్లో మాజీ ప్రధాని అటల్ బిహారి వాజ్‌పేయి విలువలకు ప్రతిరూపంగా నిలిచారని బీజేపీ నకిరేకల్ నియోజకవర్గ కన్వీనర్ మైళ్ల నరసింహ కొనియాడారు. చిట్యాల మండలంలోని గుండ్రాంపల్లి గ్రామంలో గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో దివంగత మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి ఐదవ వర్ధంతి వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వాజ్‌పేయి చిత్రపటానికి ఆయన పూలమాలలు వేసి నివాళులర్పించి మాట్లాడారు. వాజ్‌పేయి అందరికీ ఆదర్శమన్నారు. రాజకీయాల్లో ఎంతో విలువలు పెంచారో, దేశంలో అభివృద్ధికి కూడా అంతే బాటలు వేశారన్నారు. వాజ్‌పేయి ఆశయాలను సాధించేందుకు ప్రధాని మోదీ అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తున్నారని తెలిపారు. రాష్ట్రంలో బీజేపీని అధికారంలోకి తీసుకొచ్చేందుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బూత్ అధ్యక్షులు రాచకొండ నరేష్, గరిషె లింగస్వామి, మాజీ వార్డు సభ్యుడు నీల నరసింహ, బీజేవైఎం మండల అధ్యక్షుడు గరిషె నరేష్, సీనియర్ నాయకులు పాపని వాసుదేవ్, సోమగాని నర్సింహ, మైళ్ల పరమేష్, గంజి నరసింహ, రెడపాక రాజశేఖర్, రాచకొండ అశోక్, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

**పెద్ద కాపర్తిలో**

మండలంలోని పెద్ద కాపర్తి గ్రామంలో బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో దివంగత మాజీ ప్రధాని అటల్ బిహారి వాజ్‌పేయి వర్ధంతి వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వాజ్‌పేయి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి వాజ్‌పేయి చేసిన సేవలను ఈ సందర్భంగా పలువురు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు వడ్డేపల్లి మురళి, మైల సత్తయ్య, మోర రాములు, తెల్జూరి నర్సింహ, మోర నగేష్, మర్రి హరీష్‌రెడ్డి, కాటం సందీపుకో, ఈరటి సురేష్, గ్రామస్తులు మధుసూదన్ గుప్తా, పొట్టపల్లి సత్తయ్య, గుంటోజు నగేషన, దులం కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఐకమత్యంగా ఉంటేనే రాజకీయంగా ఎదుగుతాం

-- మన హక్కులు సాధించుకోవాలంటే చట్టసభలోకి వెళ్లాలి

-- కొలిపాక శ్రీనివాస్

ఓదెల, ప్రభాత వార్త:



ఐకమత్యంగా ఉంటేనే రాజకీయంగా ఎదుగుతామని పెద్దపల్లి 18వ కౌన్సిలర్ కొలిపాక శ్రీనివాస్ తెలిపారు. ఓదెల మండల కేంద్రంలోని మారుతి ఫంక్షన్ హాల్ లో ముదిరాజ్ మండల సంఘం ఆధ్వర్యంలో ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా చైర్మన్‌గా నూతనంగా ఎన్నికైన కొలిపాక నర్సయ్య వారి కుమారులు పెద్దపల్లి 18 వ వార్డు కౌన్సిలర్ కొలిపాక శ్రీనివాస్, సంపత్, చిరంజీవి, జిల్లా డైరెక్టర్లు పాల్గొన్నారు. వారి ఆధ్వర్యంలో పోత్కపల్లి నుండి భారీ మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహించి ఓదెల అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి అనంతరం మారుతి ఫంక్షన్ హాల్ లో ఆత్మీయ సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ముదిరాజ్ సంఘం నాయకులు వారికి స్వాగతం పలికి గజమాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం ముదిరాజ్ సంఘ జిల్లా చైర్మన్ మాట్లాడుతూ... ముదిరాజ్ సంఘాలను సమాయత్తం చేయడం కోసం సాయ శక్తులకు కృషి చేస్తానని, ముదిరాజుల అభివృద్ధి కోసం తోడ్పడతామని తప్పకుండా ఎవరికి ఎలాంటి ఇబ్బంది ఎదురైనా మా దృష్టికి తీసుకురావాలని, వారికి వెన్నంటి ఉండి ముదిరాజ్ సంఘం అభివృద్ధి కోసం కృషి చేస్తామన్నారు. తెలంగాణ ఉస్మానియా విశ్వవిద్యాలయం ఉద్యమకారుడు యువ నాయకుడు పెద్దపల్లి 18వ కౌన్సిలర్ కొలిపాక శ్రీనివాస్ మాట్లాడుతూ.... రాష్ట్రంలో అత్యధిక జనాభా ఉంటుందని, దీని ప్రకారం అసెంబ్లీలో కనీసం 40 సీట్లు అన్న మనవాళ్ళు ఉండాలని అందుకోసమే ముదిరాజులంతా ఏకతాటిపై వచ్చి మన ముదిరాజ్ కుల అభివృద్ధి తోడ్పడుతూ రాజకీయంగా ఎదగాలని అన్నారు. అదే విధంగా మొట్టమొదటిసారిగా పెద్దపల్లి నియోజకవర్గంలో ముదిరాజులం అందరం ఏకతాటిపై వస్తే ఎమ్మెల్యే సీటు మనదేనని అన్నారు. అదే విధంగా ముదిరాజు సోదరులకు ప్రతి గ్రామంలో మెజార్టీ కుటుంబాలు మనవేనని, వార్డు మెంబర్ కానుంచి మొదలుకొని జడ్పిటిసి వరకు మన అభ్యర్థులనే గెలిపించుకునే ప్రయత్నం చేయాలని అదే విధంగా రాజకీయంగా మనల్ని అణగదొక్కాలని కొన్ని శక్తులు చూస్తున్నాయని మనం వార్డు మెంబర్ కు పోటీ చేస్తే దానికి అపోజిషన్ గా మన ముదిరాజ్ ని తయారు చేసి మన మీద పోటీ చేపిస్తారని, ముదిరాజులు దాన్ని ఎప్పుడూ నమ్మకూడదని, ఎందుకంటే దాని వెనుక అంతర్యం ఏమిటంటే మనకు మనకే ఫోటో పెట్టి వాళ్ళు నిలబెట్టిన అభ్యర్థిని గెలిపించుకోవడం కోసం మనకు ఆలాంటి పరిస్థితులు తీసుకొస్తున్నారు. ముదిరాజ్ సోదరులు దీనిని గమనించి మన సోదరులు పోటీ చేసిన కాడ మనవాళ్ళే ఓటుకి దిగేలా చేసి మనవేలు తోటే మన కన్నును పొడుస్తున్నారు. ఇది గమనించి అందరూ సంఘటితంగా ఉంటే అన్ని పదవులు మనకే దక్కుతాయని అన్నారు. దీన్ని గమనించాలన్న మనం చట్టసభల్లో ఉంటేనే మన హక్కులను సాధించుకోవచ్చని అదే విధంగా మనంపోటి చేసిన కాడ వేరే కులాల మద్దతు తీసుకుని మన వారిని గెలిపించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా డైరెక్టర్లు రాయిళ్ళ రాజేశంతో పాటు ఇతర జిల్లా డైరెక్టర్, మండల సంఘం నాయకులు సేనవేని మొండయ్య, చొప్పరి రాజయ్య, కొలనూర్ తిరుపతి, ఓదెల గ్రామశాఖ అధ్యక్షుడు తుడి రాజయ్య, మంద కుమారస్వామి, నాంసానిపల్లి ఉప సర్పంచ్ ఇరవేని రమేష్, ఇరవేషి శంకర్, ఇరవేని సదానందం, కొమురయ్య, తుడి సమ్మయ్య, పెండం రాములు, మంద కొమురయ్య, పిట్టల రవి, పెండెం లక్ష్మణ్, మంద కృష్ణమూర్తి, వివిధ గ్రామాల సంఘం అధ్యక్షులు, ప్రజా ప్రతినిధులు, సంఘం నాయకులు పాల్గొన్నారు.

## పాఠశాలకు క్రీడా సామాగ్రి వితరణ

చిట్యాల రూరల్, ఆగస్టు 16, (ప్రభాతవార్త):



చిట్యాల మండలం చిన్న కాపర్తి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు అదే గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శిరస్సు ముత్యాలు తన సొంత డబ్బులతో కొనుగోలు చేసిన క్యారంబోర్డు, చెస్ బోర్డులు, టెన్నికాయిట్ రింగులు, స్కిప్పింగ్ తాళ్ళు, వాలీబాల్ నెట్, హ్యాండ్‌బాల్ తదితర క్రీడా సామాగ్రిని బుధవారం ఆ పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు బోయిన పల్లి వెంకన్నగౌడ్, కంచర్ల ఫౌండేషన్ వ్యవస్థాపకులు మామిడి ప్రశాంత్ గౌడ్‌లు పార్టీ శ్రేణులు, ఫౌండేషన్ సభ్యులతో కలిసి విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చదువుతో పాటు ఆటలాడితేనే పిల్లలు ఆరోగ్యంగా ఉంటారన్నారు. విద్యార్థులు క్రీడల్లో రాష్ట్ర, జాతీయ స్థాయిలో పతకాలు సాధించాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు నందిపాటి మహేష్, వార్డు సభ్యుడు మామిడి నగేష్‌గౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రుద్రారపు లక్ష్మణ్, కొత్త నాగరాజు, రుద్రారపు శ్రీను, ఉమర్, చందు, జున్ను, సాయి, కిరణ్, కార్తీక్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# దైద రవీందర్‌కు కాంగ్రెస్ టిక్కెట్ ఇవ్వాలి

చిట్యాల రూరల్, ఆగస్ట్ 16 (ప్రభాతవార్త):



నకిరేకల్ నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తున్న టిపిసిసి కార్యదర్శి దైద రవీందర్‌ను నకిరేకల్ నియోజకవర్గ ఇంచార్జ్‌గా నియమించి, రానున్న సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నకిరేకల్ ఎమ్మెల్యే అభ్యర్థిగా టిక్కెట్ ఇవ్వాలని చిట్యాల మండలంలోని వెలిమినేడు బొంగోనిచెర్వు, పిట్టంపల్లి, పేరేపల్లి గ్రామశాఖల అధ్యక్షులు సుర్కంటి సత్తిరెడ్డి, సామిడి మోహన్‌రెడ్డి, మేడి కిష్టయ్య, జినుగుంట్ల నాగరాజులు పార్టీ అధిష్టానాన్ని కోరారు. మండలంలోని వెలిమినేడు, బొంగోనిచెర్వు, పిట్టంపల్లి, పేరేపల్లి గ్రామల ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని వెలిమినేడు గ్రామంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో బుధవారం నిర్వహించారు. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ రానున్న సార్వత్రిక ఎన్నికల్లో కార్యకర్తల సమిష్టి నిర్ణయం మేరకు కాంగ్రెస్ పార్టీ నకిరేకల్ నియోజకవర్గం అభ్యర్థిగా అధిష్టానం ప్రకటించాలని విజ్ఞప్తి చేశారు. గత నాలుగైదేళ్లుగా నియోజకవర్గంలోని ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ, నిత్యం ప్రజలతో మమేకమైన వ్యక్తి దైద రవీందర్‌కు పార్టీ టిక్కెట్ ఇవ్వాలని సమావేశంలో తీర్మానించారు. పార్టీ అధిష్టానం టిక్కెట్ ఇస్తే తప్పకుండా రవీందర్ గెలుపొందుతారని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ కష్టకాలంలో ఉన్న సమయంలో కూడా కార్యకర్తలకు భరోసా కల్పిస్తూ స్థానిక ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తూ ప్రజలలో ఉత్తేజం కల్పించిన దైద రవీందర్‌కు టిక్కెట్ ఇవ్వాలని టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి, భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డిలకు తీర్మాన ప్రతులను అందజేసి కోరనున్నట్లు వారు తెలిపారు. ఈ సమావేశంలో వెలిమినేడు సింగిల్ విండో వైస్ చైర్మన్ బొంతల అంజిరెడ్డి, డిసిసి నాయకులు కొంపల్లి వెంకట్‌రెడ్డి, చీమల వీరేశం, అందె రాములు తదితరులు పాల్గొన్నారు.

## నేటి జిల్లా సర్వసభ్య సమావేశం వాయిదా

ఆసిఫాబాద్ రూరల్, (ప్రభాతవార్త :

కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా సర్వసభ్య సమావేశంను వాయిదా వేస్తున్నట్లు జడ్పి సీఈఓ రత్నమాల బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 17న జిల్లా కేంద్రంలోని వడ్డేపల్లి గార్డెన్స్‌లో ఉదయం 11 గంటలకు నిర్వహించాల్సిన జడ్పి సమావేశంను అనివార్య కారణాలతో వాయిదా వేస్తున్నట్లు పేర్కొన్నారు. తదుపరి తేదిని త్వరలోనే ప్రకటిస్తామని, ఈ విషయాన్ని జిల్లా గౌరవ సభ్యులు, జిల్లా అధికారులు, గమనించాన్నారు.

## ముధోల్ తహసిల్దార్‌కు సన్మానం

ముధోల్, (ప్రభాతవార్త :

ముధోల్ మండల నూతన తహసిల్దార్‌గా బాధ్యతలు స్వీకరించిన తహసిల్దార్ మొహమ్మద్ అతిక్ ఉద్దీన్‌ను ముధోల్ ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా సంఘం సభ్యులు బుధవారం తహసిల్దార్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తహసిల్దార్‌ను శాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ముధోల్ ప్రింట్ అండ్ మీడియా సంఘం అధ్యక్షుడు చాత రాజు దుర్గాప్రసాద్, గౌరవ అధ్యక్షులు మురళీగౌడ్, సభ్యులు సుభాష్ జారికోటే తిరుపతి గౌడ్, బషీర్ విజయ్, పవన్, నగేష్, రాహుల్, నాగేష్, నాగేష్ పాంచాల్ తదితరులు పాల్గొన్నారు.



# చేనేత ఆత్మీయ సమ్మేళనం

**చండూరు,16ఆగస్టు,ప్రభాతవార్త:**

చేనేత కార్మికుల సమస్యల పరిష్కారం,సంక్షేమంకోసం చేనేత పరిరక్షణ సేవాసమితి ఆధ్వర్యంలో చేపట్టిన ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం బుధవారం చండూరు మున్సిపాలిటీలోని భారతి చంద్ర గార్డెన్‌లోనిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ పద్మశాలీలకు ప్రభుత్వం చట్టసభల్లో అవకాశం,చేనేత కార్మికులకు ఉపాధి అవకాశాలు కల్పించాలని అన్నారు. చేనేత పద్మశాలీలు ఐక్యంగా ముందుకు సాగాలని, పరిరక్షణ సమితి ద్వారా చేనేత కార్మికుల శ్రేయస్సు కోసం సేవ కార్యక్రమాలతో పాటు వారికి నిరంతరం తోడుండి ,వారి అభ్యున్నతికి పాటు పడతామని సమితి కన్వీనర్ రాపోలు ప్రభాకర్ అన్నారు.నేటి సమాజంలో చేనేత కార్మికులు పడుతున్న కష్టాలకు ప్రభుత్వం సాయం అందిస్తున్నప్పటికి ప్రింటింగ్ చీరలవల్ల కుదేలవుతుందని, దానిని అరికట్టేందుకు ప్రభుత్వాలు ముందుకురావాలని కోరారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు కర్నాటి విద్యాసాగర్; బొల్లం శివశంకర్,పునసన కైలాష్‌నేత, జెడ్పిటిసి కర్నాటి వెంకటేశం, చండూరు మున్సిపల్ కౌన్సిలర్‌లు కోడి వెంకన్న,చిలుకూరు రాధిక శ్రీనివాసులు, గుంటి వెంకటేశం, మాజి సర్పంచులు కల్మికొండ పారిజాత జనార్ధన్, కోడి



గిరిబాబు, జూలూరు అంజనేయులు, రాపోలు నారాయణ, తిరందాసు శ్రీను,రావిరాల చందన శ్రీనివాస్, శ్రీను, కర్నాటి శ్రీనివాసులు, చిలుకూరి శ్రీనివాస్,గంజి యాదగిరి, గంజి వెంకటేశం, ఏల శేఖర్, చిట్టిపోల్ మహేష్, ఎలే మహేష్, పద్మశాలీలు, చేనేత కార్మికుల కుటుంబాల మహిళలు , తదితరులు పాల్గొన్నారు.

# విద్యయే ప్రగతికి సోపానం

## - బుసిరెడ్డి పౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి

**హాలియా, అగస్టు 16, ప్రభాతవార్త:**

విద్యతోనే సమసమాజ నిర్మాణం సాధ్యమవుతుందని బుసిరెడ్డి పౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని హాలియా జిల్లా పరిషత్ ప్రాథమిక పాఠశాలలో 475 మంది విద్యార్థులకు అయన స్కూల్ బ్యాగులను పంపిణీ చేశారు. అనంతరం అయన మాట్లాడుతూ విద్యతోనే ఉజ్వల భవిష్యత్ సాధ్యమన్నారు. మనకు ఉన్న దాంట్లోనే కొంత ఇతరులకు సహాయం చేయడంలోనే నిజమైన సంతృప్తి లభిస్తుందని పేర్కొన్నారు. నిరుపేదలకు సహాయం చేయడంలో బుసిరెడ్డి పౌండేషన్ ఎల్లప్పుడు ముందు వరుసలోనే ఉంటుందన్నారు. కార్యక్రమంలో హాలియా మున్సిపల్ చైర్మన్ వెంపటి పార్వతమ్మ శంకరయ్య, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ వర్రా వెంకట్‌రెడ్డి, తిరుమలగిరి సాగర్ మండల వైస్ ఎంపీపీ యడవెల్లి



దిలీప్‌రెడ్డి, జిల్లా పరిషత్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు గుండా కృష్ణమూర్తి, సర్పంచ్ శ్రావణ్‌కుమార్‌రెడ్డి, ప్రభావతి, సంజీవరెడ్డి, జనార్ధన్‌రెడ్డి, కేతావత్ జ్యోతి, రామకృష్ణ, బుర్రి రాంరెడ్డి, వినియస్ ప్రసాద్, కోటయ్య, రమేష్‌చారి, భాస్కర్‌రెడ్డి, లింగస్వామి, శివానందరెడ్డి, శ్రీను, మల్లి ఖార్జునచారి, సుదర్శన్‌రెడ్డి, రామకృష్ణ, గంగయ్య, నరేందర్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డి, నితిన్, పౌండేషన్ సభ్యులు, టీచర్స్ తదితరులు ఉన్నారు.

# గోడపత్రిక ఆవిష్కరణ


**కొండమల్లేపల్లి, ఆగస్టు 16 ప్రభాతవార్త**

కొండమల్లేపల్లి పట్టణంలో బిఎస్‌పి మండల కమిటీ ఆధ్వర్యంలో స్థానిక డా.బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహం దగ్గర పల్లెపల్లెకు బిఎస్‌పి, ప్రగతి భవన్‌కు ఆర్ఎస్‌పి యాత్రకు సంబంధించి గోడపత్రికను నియోజకవర్గ ఇంచార్జి ఎర్ర కృష్ణ జాంభవ్, నియోజకవర్గ అధ్యక్షులు రమావత్ రమేష్ నాయక్ ఆవిష్కరించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 26 నుంచి దేవరకొండ నియోజకవర్గ వ్యాప్తంగా ప్రజలకు భరోసా కల్పించడానికి, మహనీయుల ఆశయాలు సాధించడానికి, వచ్చే ఎన్నికల్లో బిఎస్‌పి గెలుపే లక్ష్యంగా యాత్ర కొనసాగుతుందని తెలిపారు. బిఎస్‌పి రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎస్‌పి త్యాగాన్ని ప్రజలకు వివరించి, ఆర్ఎస్‌పి తెలంగాణ రాష్ట్రానికి ముఖ్యమంత్రి చెయ్యడమే కర్తవ్యంగా కొనసాగుతుందని తెలిపారు. ఈయాత్ర దాదాపు నియోజకవర్గవ్యాప్తంగా 90రోజులు కొనసాగుతుందని తెలిపారు. ఈకార్యక్రమంలో నియోజకవర్గ కార్యదర్శి బాలు నాయక్, మండల అధ్యక్షులు గ్యారా యాదగిరి, కూర శ్రీకాంత్, సామెలు, అనిల్, కిరణ్, రవినాయక్, ప్రభు, వినోద్ నాయక్, శంకర్ నాయక్, నరేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్‌ఫండ్ నిరుపేదలకు వరం

## - ఎమ్మెల్యే నోముల భగత్

**హాలియా, అగస్టు 16, ప్రభాతవార్త:**



సీఎం రిలీఫ్‌ఫండ్ నిరుపేదలకు వరమని నాగార్జునసాగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే నోముల భగత్ అన్నారు. బుధవారం అనుముల, పెద్దవూర, గుర్రంపోడు మండలంలోని పలు గ్రామాలకు చెందిన 52 మంది లబ్ధిదారులకు 5 లక్షల 22 వేల రూపాయల సీఎంఆర్ఎఫ్ చెక్కులను హాలియాలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ప్రవేశ పెట్టిన పలు సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ ఇరిగి పెద్దులు, మార్కెట్ చైర్మన్ జువాజీ వెంకటేశ్వర్లు, మండల పార్టీ అధ్యక్షులు కూరాకుల వెంకటేశ్వర్లు, జటావత్ రవినాయక్, వైస్ ఎంపీపీ వజ్జ ధనంజయ, మార్కెట్ వైస్ చైర్మన్ అడెపు రామలింగయ్య, ఎంపీటీసీ ఊర్లగొండ వెంకటయ్య, మార్కెట్ డైరెక్టర్లు పొదిల శ్రీను, రాజేష్‌నాయక్, సైదులు, శ్రీకర్‌నాయక్, వెంకన్న, గార్లపాటి యల్లయ్య, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ప్రజాప్రతినిధులు ఉన్నారు.

# అవిశ్వాస తీర్మానంపై స్టే

**చండూరు,16ఆగస్టు,ప్రభాతవార్త:**



చండూరు మండల పరిషత్ అధ్యక్షురాలు పల్లె కళ్యాణి రవికుమార్‌కు అవిశ్వాస తీర్మానంపై ఊరట లభించింది.తనపై అవిశ్వాసం జరపకుండా ఆమె హైకోర్టునుండి స్టే తెచ్చుకున్నారు. మండలంలో మొత్తం 11మంది ఎంపిటిసిలు ఉన్నారు. ఒక్క ఎంపిటిసి మరణించడంతో ఖాళీ ఏర్పడింది. కాగా 10మంది ఎంపిటిసిలలో ఆరుగురు బిఆర్ఎస్ పార్టీకి చెందినవారు , ముగ్గురు బిజెపికి చెందినవారు ఉన్నారు. వీరంతా ఎంపిపిపై అవిశ్వాస్వం ప్రకటిస్తూ నల్లగొండ ఆర్డీవోకు ఫిర్యాదు చేశారు.కాగా నేడు అవిశ్వాసంపై ఓటింగ్ నిర్వహించాల్సి ఉండగా ,ఎంపిపి కోర్టునుండి స్టే తెచ్చుకోవడంతో అవి శ్వాసం పెట్టడానికి అవకాశం లేకుండా పోయింది.బుధవారం ఆమె నల్లగొండ ఆర్డీవోకు స్టే పత్రాలను అందజేశారు.

## మునుగోడు వార్త

# తెలంగాణ కుమ్మర్ల సంఘం జిల్లా ఉపాధ్యాక్షుడుగా గోపి ఎన్నిక

**శాలీగౌరారం, ఆగస్టు 16, ప్రభాతవార్త :**



తెలంగాణ రాష్ట్ర కుమ్మర్ల సంఘం నల్లగొండ జిల్లా ఉపాధ్యాక్షుడుగా శాలీ గౌరారం మండలం వంగమర్తి గ్రామానికి చెందిన రాయారపు గోపి ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు చేతరాజు వెంకటేశ్వర్లు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా గోపి మాట్లాడుతూ సంఘం అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానన్నారు. తన నియా మకానికి సహకరించిన సంఘ ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు.

# పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

## ...ఎమ్మెల్యే భగత్

**త్రిపురారం,16ఆగస్టు,ప్రభాతవార్త:**

పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయంగా ముఖ్యమంత్రి కెసిఆర్ నాయకత్వంలోని బిఆర్ఎస్ ప్రభుత్వం పనిచేస్తుందని నాగార్జున సాగర్ ఎమ్మెల్యే నోముల భగత్ అన్నారు. మండలంలోని కంపాలపల్లి (112),జి.అన్నారం (78) గ్రామాలకు చెందిన 190మంది లబ్ధిదారులకు ఇంటిస్థలాల పట్టాలను బుధవారం ఎమ్మెల్యే అందజేశారు. అనంతరం నాయబ్ తహసీల్దార్ గాదె సైదులు అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పేదింటివారికి సొంతింటి కల నెరవేర్చేందుకుగాను ప్రభుత్వం ఉచితంగా ఇంటి స్థలాలు పంపిణి చేయడంతోపాటు అర్హులైన వారికి గృహలక్ష్మి పథకం వర్తింపజేస్తామన్నారు. పట్టాల పంపిణిలో పారదర్శకత పాటించారని, అపోహలను నమ్మొద్దని అన్నారు.తెలంగాణ పథకాలు దేశానికే ఆదర్శంఅని,పథకాల అమలులో కెసిఆర్ కెసిఆర్ బాస్అని అన్నారు.కాంగ్రెస్ పార్టీలో 20మంది ముఖ్యమంత్రి అభ్యర్థులు ఉన్నారని ,పేదల సంక్షేమంకొరకు ఏనాడు పనిచేయని నాయకులు పల్లె నిద్రఅంటూ కొత్తనాటకానికి తెర లేపారని అన్నారు. అనంతరం 19మందికి 11లక్షల86వేల రూపాయల విలువగల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ మర్ల చంద్రారెడ్డి, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్ష కార్యదర్శులు నరేందర్, పామోజు వెంకటాచారి, డిసిసిబి డైరెక్టర్ ధనావత్ జయరాంనాయక్, నాయకులు రామచంద్రయ్య,జానయ్య, సర్పంచులు చిలుక సుభాష్‌రెడ్డి, చిమట మట్టయ్య, అనుముల శ్రీనివాస్‌రెడ్డి, కలగాని శ్రవణ్,మద్దూరి శ్రీనివాస్, చెవుల రామయ్య, దాసరి అడవయ్య, ఎంపిటిసి అంబటి రాము, ఏఎంసి డైరెక్టర్లు తిక్కనబోయిన నాగరాజుయాదవ్, దైద రవి, ఆర్ఐలు సైదులు యాదవ్, వంగూరి ఝాన్సీ, తదితరులు పాల్గొన్నారు.

# బిసి కుల సంఘాల భవనాలకు శంకుస్థాపనలు

**నార్కట్‌పల్లి, ఆగస్టు 16 ప్రభాతవార్త**

నార్కట్‌పల్లి పట్టణ కేంద్రంలో రూ.75 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించ నున్న బిసి కుల సంఘాలకు చెందిన గౌడ సంఘం, నాయీ బ్రాహ్మణ సంఘం, రజక సంఘం, కుమ్మరి సంఘం భవనాలకు బుధవారం నకిరేకల్ శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్య , నల్లగొండ జిల్లా పరిషత్ చైర్మన్ బండ నరేందర్ రెడ్డితో కలిసి శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దూదిమెట్ల స్రవంతి వెంకన్న, ఎంపిటిసిలు పుల్లెంల ముత్తయ్య, కుమ్మరి సంఘం రాష్ట్ర కార్యదర్శి రాధారపు భిక్షపతి, పుల్లెంల అచ్చాలు, ప్రజ్ఞాపురం శివశంకర్, శ్రీను, రాములు, నిమ్మనగోటి వెంకన్న, గడ్డం వెంకటేశ్వర్లు, అమరవాది రాజు , ఆయా సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# ఓటు ప్రాముఖ్యతపై విస్తృత ప్రచార కార్యక్రమాలు నిర్వహించాలి

## రాష్ట్ర సంయుక్త ప్రధాన ఎన్నికల అధికారి సర్ఫరాజ్ అహ్మద్




**ప్రభాతవార్త ప్రతినిధి, నల్లగొండ:** ఓటు ప్రాముఖ్యతపై విస్తృత ప్రచార కార్యక్రమాలు నిర్వహించాలని రాష్ట్ర సంయుక్త ప్రధాన ఎన్నికల అధికారి సర్ఫరాజ్ అహ్మద్ అన్నారు. బుధవారం హైద్రాబాద్ నుండి రాష్ట్ర ఉన్నత అధికారులతో కలిసి రానున్న ఎన్నికల నిర్వహణపై జిల్లా కలెక్టర్లతో ఆయన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈసందర్భంగా సంయుక్త ప్రధాన ఎన్నికల అధికారి మాట్లాడుతూ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో నియోజకవర్గాల పరిధిలో ఓటరు నమోదు, పోలింగ్ శాతం పెంచే దిశగా అవగాహన కార్యక్రమాలను ప్రణాళికబద్ధంగా నిర్వహించాలన్నారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో ఓటరు టర్న్అవుట్ పెంచేందుకు అనుసరించి ప్రణాళిక చేపట్టే కార్యక్రమాలపై నివేదిక సమర్పించాలని అన్నారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ప్రచార మాధ్యమాల ద్వారా విస్తృత అవగాహన కార్యక్రమాలు చేపట్టాలన్నారు. విద్యా సంస్థలో ఎలక్టోరల్ క్లబ్‌ల ఏర్పాటు నూతన ఓటరు నమోదుతో పాటు వినియోగించేలా విస్తృ ప్రచార కల్పించాలన్నారు. పోలింగ్ కేంద్రాల వారిగా ఓటరు జాబితాలో లింగ నిష్పత్తి గమనించి తక్కువ ఉన్న ప్రాంతాలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని అన్నారు. జిల్లాలో నూతనంగా మంజూరు చేసిన ఓటర్లకు ఓటర్ గుర్తింపు కార్డులు ముద్రించి అందించాలని అన్నారు. జిల్లాలో ట్రాన్స్ జెండర్ ఓటరు నమోదుపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. ఈ వీడియో సమావేశంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ఆర్.వి.కర్ణన్ మాట్లాడుతూ జిల్లాలో ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు స్వీప్ కార్యక్రమాలను ప్రణాళికాబద్ధంగా అమలు చేస్తున్నామని వివరించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో స్థానిక సంస్థల అధనపు కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్, జెడ్పి సిఈఓ ప్రేమ్‌కరణ్‌రెడ్డి, ఎన్నికల విభాగం డిటి విజయ్ తదితరులు పాల్గొన్నారు.



# యాదాద్రీశుని హుండీ ఆదాయం

## రూ.1,89,04,607

### వివరాలు వెల్లడించిన దేవస్థాన ఈవో గీతారెడ్డి



**యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :** ప్రముఖ పుణ్యక్షేత్రం యాదాద్రి శ్రీలక్ష్మీనరసింహాస్వామి వారి దేవస్థానంలో హుండీ ద్వారా వచ్చిన ఆదాయాన్ని బుధవారం ఆలయ పరిధిలోని కొండ కింద గల సత్యనారాయణ స్వామి వ్రత మండపంలో బుధవారం స్వామి వారి హుండీ లెక్కింపు కార్యక్రమాన్ని దేవస్థాన కార్యనిర్వహణాధికారి (ఈవో) గీతారెడ్డి పర్యవేక్షణలో దేవస్థాన అధికారులు, సిబ్బంది నిర్వహించారు. ఈ సందర్భంగా ఈవో గీతారెడ్డి మాట్లాడుతూ .. శ్రీస్వామి హుండీలను గత 22 రోజుల క్రితం లెక్కించడం జరిగిందని, 22 రోజుల హుండీ ఆదాయం రూ. 1,89,04,607లు సమకూరిందని తెలియజేశారు. వీటిలో మిశ్రమ బంగారం 66 గ్రాములు, మిశ్రమ వెండి 1.5కేజీలు ఉన్నాయని, అదేవిధంగా విదేశీ రూపాయలైన అమెరికా డాలర్లు 2,158, యూఏఈ థిరామ్స్ 30, రియల్స్ 71, ఆస్ట్రేలియా డాలర్స్ 20, కెనడా డాలర్స్ 20, కతార్ 42, యూరోప్ 70, మలేసియా 2, ఇంగ్లాండ్ 25, సింగపూర్ 5, నేపాల్ 10, ఇండోనేషియా 14వేలు, ఒమన్ 100, చైనా 1000, రష్యా 100, బహరైన్ 1/2లు ఉన్నాయని వివరించారు.



# అభివృద్ధి పనులపై ప్రత్యేక దృష్టి సారించాలి: జిల్లా కలెక్టర్ ఆర్.వి. కర్ణన్



**ప్రభాతవార్త ప్రతినిధి, నల్లగొండ :** జిల్లాలోని అన్ని మున్సిపాలిటీలలో మౌలిక సౌకర్యాల కల్పనకు చేపట్టిన అభివృద్ధి పనులపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ ఆర్.వి. కర్ణన్ తెలిపారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో మున్సిపాలిటీలలో సమీకృత వెజ్, నాన్‌వెజ్ మార్కెట్‌ల నిర్మాణం, మొక్కల పెంపకం, సంపద వనాలు, ఎస్టిపి, వైకుంఠధామం, దోబిఘాట్, బస్తీ దావఖాన, సిటి బ్యూటిషన్, స్వచ్ఛ సర్వేక్షన్, లైబ్రరీ సెస్, టాయిలెట్లు, ఇతర అభివృద్ధి కార్యక్రమాలపై సుధీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మున్సిపాలిటీలలో జరుగుతున్న అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. మిగతా పెండింగ్ పనులను గ్రౌండ్ పూర్తి చేసి టెండర్లు పిలవాలన్నారు. ముఖ్యంగా వెజ్, నాన్‌వెజ్ మార్కెట్‌లు, వైకుంఠదామాలు ప్రారంభించడానికి పనులు త్వరగా పూర్తి చేసేందుకు తీసు కోవాలన్నారు. పార్కులలో లైటింగ్ అందంగా తీర్చిదిద్దాలన్నారు. అంతేగాక డాన్స్ ప్రోగ్రాం లు నిర్వహించాలన్నారు. సందర్శకులు ఎక్కువ మొత్తంలో వచ్చేలా వారం వారం ఈవెంట్స్ పెట్టాలన్నారు. పార్కు బయట లోపల స్ట్రీట్ ఫుడ్ కోర్టులను ఏర్పాటు చేయాలన్నారు. తెలంగాణ క్రీడా ప్రాంగణాలు ప్రభుత్వ స్కూల్స్ కాలేజీ గ్రౌండ్స్‌లో ఏర్పాటు చేయాలన్నారు. డెంగ్యూ వస్తున్నందున మున్సిపాలిటీలో వార్డుల వారీగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. మున్సిపాలిటీ వారు ఫాగింగ్ కచ్చితంగా చేయాలన్నారు. స్థానిక సంస్థల అధనపు కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ మాట్లాడుతూ ఏ మున్సిపాలిటిలో కూడా లైబ్రరీ సెస్ పెండింగ్‌లో ఉంచకూడదని, పెండింగ్ సెస్ వెంటనే చెల్లించాలన్నారు. ఇక నుండి ప్రతి నెల సెస్ చెల్లించాలని సూచించారు. సెస్ విషయంలో రాజకీయ జోక్యం ఉంచకూడదు అని తెలిపారు. అన్ని మున్సిపాలిటీలలో పారిశుద్ధ్యం చేపట్టి ఎప్పటికప్పుడు పరిసరాలు శుభ్రంగా ఉంచాలని తెలిపారు. సిబ్బంది కొరత ఉంటే తక్షణమే డైలీ వేజ్‌పై నియమించుకోవాలని సూచించారు. మళ్ళీ 15రోజుల తర్వాత ఏర్పాటు చేసే సమావేశానికి అన్ని అంశాలతో డాక్యుమెంటేషన్ చేసుకొని రావాలన్నారు. ఎన్విరాన్‌మెంట్ ఇంజనీర్లు తమ కేటాయించిన విధులు సక్రమంగా నిర్వహించాలన్నారు. అవెన్యూ ప్లాంటేషన్‌కు అందిన ప్రతిపాదనలు పంపాల న్నారు. మొక్కల విషయంలో ఫారెస్టు అధికారుల తో ఇప్పటికే చర్చించినందున వారి వద్ద నుండి మొక్కలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమీషనర్లు రమణాచారి, పూర్ణచందర్, బాలాజీ, వీరారెడ్డి, మోయిజ్, పాల్గొన్నారు.



# కలెక్టర్ రూట్ మ్యాప్ పరిశీలన



**సూర్యాపేట, ప్రభాతవార్త,** 20న రాష్ట్ర ముఖ్యమంత్రి కె.సి.ఆర్ రానున్న సందర్భంగా జిల్లా కలెక్టర్ వెంక్రటావ్, జిల్లా ఎస్పీ రాజేంద్ర ప్రసాద్‌లు బుధవారం పట్టణంలో రూట్ మ్యాప్ పరిశీలించారు. ముఖ్యమంత్రి జిల్లా పోలీస్ కార్యాలయం నూతన భవనం, నూతన కలెక్టరేట్, ఇతర నూతన భవనాలను ప్రారంభించనున్నారు. వీరి వెంట అదనపు ఎస్పీ నాగేశ్వర్‌రావు, డిఎస్పీలు, మున్సిపల్ అధికారులు, రెవెన్యూ అధికారులు, సిబ్బంది తదితరులు ఉన్నారు.

# నేర సమీక్షా సమావేశం

### సాధ్యమైనంత త్వరగా పెండింగ్ కేసులు క్లియర్ చేయాలని ఆదేశం

### జిల్లా ఎస్పి కె.అపూర్వరావు

### ఫోక్సో, గ్రేవ్ కేసుల్లో త్వరితగతిన ఇన్వెస్టిగేషన్ పూర్తి చేయాలి

### ఫంక్షనల్ వర్టికల్స్‌ను సమర్ధవంతంగా అమలు చేయాలి

### ప్రజలకు మెరుగైన పోలీస్ సేవలు అందించడానికి పోలీస్ అధికారులు, సిబ్బంది పని చేయాలి



**ప్రభాతవార్త ప్రతినిధి, నల్లగొండ :** జిల్లా పోలీస్ కార్యాలయంలో పోలీసు అధికారులతో నిర్వహించిన నెలవారి నేర సమీక్షా సమావేశంలో పెండింగ్‌లో కేసులు లేకుండా అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని పెండింగ్ కేసులను త్వరితంగా పరిష్కరిస్తూ పెండింగ్ కేసుల సంఖ్య తగ్గించడానికి ప్రణాళిక ప్రకారం చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న (అండర్ ఇన్వెస్టిగేషన్) కేసులలో గ్రేవ్, నాన్ గ్రేవ్ కేసుల గురించి అడిగి గ్రేవ్, నాన్ గ్రేవ్ కేసులలో ఇన్వెస్టిగేషన్ చేసేటప్పుడు ప్రతి కేసులో క్వాలిటీ ఇన్వెస్టిగేషన్‌తో పూర్తి పారదర్శకంగా చేయాలన్నారు. కేసు నమోదు నుండి చార్జిషీటు వరకు ప్రతి విషయాన్ని కూలంకుషంగా పరిశోధన చేసి ఫైనల్ చేయాలి అన్నారు. ఫోక్సో కేసుల్లో త్వరితగతిన ఇన్వెస్టిగేషన్ పూర్తి చేసి కోర్టులో చార్జిషీట్ దాఖలు చేయాలన్నారు. ప్రతి అధికారికి పూర్తి ఇన్వెస్టిగేషన్, స్టేషన్ మేనేజ్మెంట్ తెలిసి ఉండాలని సూచించారు. తెలంగాణ రాష్ట్ర పోలీసు శాఖ చేపట్టిన 16 ఫంక్షన్‌ల్ వర్టికల్స్ పటిష్ట అమలు పరుస్తూ సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకుంటూ ప్రజలకు అందుబాటులో ఉంటూ సంవర్ధవంతమైన సేవలు అందజైస్తూ సత్వర న్యాయం చేసేలా కృషి చేయాలని అన్నారు. కమ్యూనిటి పోలిసింగ్ ద్వారా గ్రామాలలో సిసిటివిలు ప్రాముఖ్యత అవగాహన కల్పిస్తూ ఏర్పాటుకు కృషి చేయాలని అన్నారు. అదే విధంగా మహిళలకు భద్రతకు మరింత భరోసా కల్పిస్తూ వారి రక్షణ ప్రధాన ధ్యేయంగా నాణ్యమైన సత్వర సేవలు అందించాలన్నారు. సైబర్ క్రైమ్, డయల్ 100 వాటి వినియోగంపై విద్యార్థులు, ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. ఫ్రెండ్లీ పోలీసింగ్ విధానాన్ని అనుసరించాలని, ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని, వారి ఫిర్యాదులను స్వీకరించి జవాబుదారీగా ఉండాలని తెలియజేశారు. రోడ్డు ప్రమాదాలు జరగకుండా ప్రతీ రోజు డ్రంక్ అండ్ డ్రైవ్‌లు నిర్వహించాలని, ఓవర్ స్పీడ్, ట్రిపుల్ డ్రైవింగ్, మైనర్లు వాహనాలు నడుపుట లాంటి వాటిపై ప్రత్యేక దృష్టి పెట్టి స్పెషల్ డ్రైవ్‌లు నిర్వహించాలని అన్నారు. అసాంఘీక కార్యకలాపాలు గంజాయి, జూదం, పిడియస్ రవాణా లాంటి వాటిపై ప్రత్యేక దృష్టి సారించి పటిష్టమైన చర్యలు తీసుకోవడం జరగుతున్నదని తెలిపారు. రిపీటెడ్ ఇలాంటి నేరాలకు పాల్పడే వారిపై పిడియాక్టును నమోదు చేస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో ప్రొబేషనరీ ఐపిఎస్ శేషాద్రిని రెడ్డి, అడీషనల్ ఎస్పీ కెఆర్‌కె ప్రసాద్‌రావు, డిసిఆర్‌బి, డిఎస్సి సైదా నాయక్, నల్లగొండ డిఎస్పి శ్రీధర్ రెడ్డి, మిర్యాలగూడ డిఎస్పి వెంకటగిరి, దేవరకొండ డిఎస్పి గిరిబాబు, సిఐలు మరియు యస్‌లు పాల్గొన్నారు.